ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

నిజామాబాద్

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

30-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 270, పేజీలు : 10+4 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM


## ఈ పాదయాత్రను ఎవరూ ఆపలేరు

### టిఆర్ఎస్, బిజెపి ప్రజల గొంతు నొక్కేస్తున్నాయి

### మోడీ, కెసిఆర్ ఒక్కటే.. వారి పాలన అంతానికే 'భారత్ జోడో': రాహుల్ గాంధీ



షాద్‌నగర్‌లో ఆదివారం జరిగిన భారత్ జోడోలో రన్ చేస్తోన్న రాహుల్ గాంధీ

**షాద్‌నగర్, అక్టోబర్ 30, (ప్రభాతవార్త):** దేశంలోని బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు హింస, విద్వేషాలను పెంపొందిస్తూ, దేశ ఐక్యతను దెబ్బ తిస్తున్నాయని, ప్రజల గొంతులను నొక్కేస్తున్నాయని ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర

≫2

# ఢిల్లీ బ్రోకర్లకు బుద్ధి చెప్పాం



చండూరులో ఆదివారం జరిగిన టిఆర్ఎస్ సభకు హాజరైన అశేష ప్రజానీకం. సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

## ప్రజాకంటక బిజెపిని పాతరేయాలి..

- వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- ఢిల్లీలో పీఠం కదలిపోయే విషయం నా దగ్గర ఉంది
- నూకలు తినమన్న వారికి ఎన్నికల్లో తోకలు కత్తిరించాలి
- నలుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ బావుటా ఎగరేశారు
- బిఆర్ఎస్‌కు పునాది రాయి మునుగోడులోనే పడాలి
- ఒళ్లు మరచి ఓటేస్తే ఇల్లు కాలిపోతుంది..
- ఆర్ఎస్ఎస్ నాయకులు చంచల్‌గూడ జైలులో ఉన్నారు

మునుగోడు సభలో ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్30:** కొందరు ఢిల్లీ బ్రోకర్లు తెలంగాణ ఆత్మగౌరవాన్ని కొందామని చూస్తే.. మన ఎమ్మెల్యేలు ఎడమ కాలి చెప్పుతో కొట్టినట్లు చేశారని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మేంతెలంగాణ బిడ్డలమని నలుగురు ఎమ్మెల్యేలు తేల్చి చెప్పారు. నలుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ బావుటా ఎగురు వేశారని పేర్కొన్నారు. ఆదివారం మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని బంగారిగడ్డలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ బ్రోకర్లు తెలంగాణకు వచ్చిన లుగురు ఎమ్మెల్యేలకు కోట్లాది రూపాయలు ఆఫర్ చేసి కొనుగోలు చేయాలని చూశారని, నిఖార్సైన తెలంగాణ బిడ్డలతు న్యాయం వైపు నిలబడ్డారన్నారు. వందల కోట్ల ఆశ చూపితే గడ్డి పోచలా విసిరేసి ఈ ఎమ్మెల్యేలు అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.ఇంకా మోడీకి ఏంకావాలని ఇంతదుర్మార్గం, అరాచకానికి పాల్పడుతున్నాడని ప్రశ్నించారు. దేశాన్ని పాలించే అవకావంఇచ్చినా.. రాష్ట్రాల్లో కుట్రలుఎందుకు? ప్రజలు మోడీని రెండుసార్లు ప్రధానిని చేసినా ప్రభుత్వాలను ఎందుకు కూల్చాలి? ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపికి వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? దీని వెనుక ఎవరు ఉన్నరో

≫2

f : fb.com/vaartha



## కుప్ప కూలిన కేబుల్ వంతెన

# 90 మందికి పైగా మృతి

### మృతులు పెరిగే అవకాశం

### గుజరాత్‌లోని మాచ్చునదిలో దుర్ఘటన

### రిపేర్లు జరిగిన ఐదు రోజులకే కూలిపోయిన బ్రిడ్జి

**మోర్బీ(గుజరాత్), అక్టోబరు 30:** గుజరాత్‌లోనిమోర్బీజిల్లాలోని మచ్చునదిలో ఆదివారం సాయంత్రం ఒక కేబుల్ వంతెన కూలిపోవడంతో సందర్శకులుగా వచ్చిన వారిలో సుమారు 100 మందికిపైగా గల్లంతయ్యారు. ఆదివారం శెలవు దినంకావడంతో వంతెనను సందర్శించేందుకు సందర్శకులు పోటెత్తారు. 500మందికిపైగా వంతెనపైకి రావడంతో బరువుకు వంతెన ఒరిగిపోయి కూలిపోయిందని చెపుతున్నారు. ఇప్పటివరకూ 91 మంది చనిపోయినట్లు అధికారులు

≫2

# సిబిఐకి 'నో ఎంట్రీ'

### రెండు నెలల క్రితమే జారీచేసిన జిఒను తాజాగా బయటపెట్టిన సర్కార్

### రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తేనే సోదాలు



**హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** కేంద్రంతో అనేక అంశాలలో ప్రత్యక్ష పోరుచేస్తున్న రాష్ట్ర సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర దర్యాప్తు సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కు రాష్ట్రంలో అనుమతి నిరాకరిస్తూ జిఓ జారీ చేసింది. వాస్తవానికి ఈ జిఓ (నంబర్ 51)ను గత ఆగస్టునెల 30వ తేదీనే జారీ అయినా ఇది ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏకేసు విచారణ అయినా సిబిఐ చేబట్టేందుకు అనుమతి వుండేది. దీంతో రాష్ట్ర సర్కారు తో సంబంధం లేకుండానే సిబిఐ నేరుగా అనేక కేసులను విచారించి నిందితులను అరెస్టు చేసేది. సర్కారు జారీ చేసిన జిఓ ప్రకారం ఇక ముందు సిబిఐ రాష్ట్రంలో ఏ కేసు విచారించాలన్నా తప్పనిసరిగా రాష్ట్ర సర్కారు అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. ఒకవేళ రాష్ట్ర సర్కారు అనుమతి ఇవ్వకుంటే సిబిఐ వెనుదిరగాల్సి వుంటుంది. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో కొందరిపై సిబిఐ అకారణంగా కేసులు నమోదు చేసి వేధించే వీలుందని ప్రచారం జరుగుతున్న తరుణం లో సర్కారు రెండు నెలల క్రితమే ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

## కెసిఆర్ కాన్వాయ్‌లో డబ్బు సంచులు



### లిక్కర్ స్కామ్ బయటికి రాగానే సిబిఐ రాకుండా జిఒ తెచ్చారు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్30:** లిక్కర్ స్కామ్ వెలుగులోకి రాగానే ఆ భయంతో సిబిఐ తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా సిఎం కెసిఆర్ జీవో 51ని విడుదల చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం నల్లగొండలోని మర్రిగూడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రెండు నెలల క్రితమే జీవో వచ్చినా ఇంతవరకు దానిని పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదన్నారు. కెసిఆర్ కుమార్తె కవితపై లిక్కర్ స్కామ్ బయటికి వచ్చి విచారణ జరుగుతున్న సమయంలో ఈ జీవో తీసుకొచ్చారని,సిబిఐ అంటే అంత భయమెందుకని ప్రశ్నించారు. చండూరులో సిఎం పాల్గొనే బహిరంగ సభ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో మునుగోడుకు డబ్బు సంచులు వచ్చాయని, ఒక్కో ఓటుకు రూ.40వేలు పంచేందుకు సిద్ధం చేసిన డబ్బును తీసుకొచ్చారని ఆరోపించారు. చండూరు బహిరంగ సభ వేదికగా సిఎం కెసిఆర్ మరో డ్రామాకు తెరలేపబోతున్నారని పేర్కొన్నారు. మునుగోడు ప్రజలను సెంటిమెంట్‌తో టిఆర్ఎస్ వైపు మళ్లించారని కెసిఆర్ ప్రయత్నించినప్పటికీ ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు.

ఎనిమిదేళ్ల పాలనలో మునుగోడు నియోజకవర్గాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేశారని, గ్రామాలు,మండలాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ తప్పు చేయకుంటే ఆయా ఎమ్మెల్యేలతో కలిసి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినందునే మరో ఏడాదిన్నర సమయం ఉన్నా ఎమ్మెల్యే పదవికి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేస్తున్నారన్నారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడు అభివృద్ధిపై విసిరిన సవాల్‌పై సిఎం స్పందించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గత ఎనిమిదేళ్లలో 34 మంది ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లో చేర్చుకున్న కెసిఆర్.. ఆ ఎమ్మెల్యేలకు ఎంత డబ్బు ఇచ్చారో సభా వేదికగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## రూ.5.24 కోట్లపై రాజగోపాల్‌కు ఇసి నోటీసులు

### నేటి సాయంత్రంలోగా వివరణ ఇవ్వాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్30:** మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘం నోటీసు జారీ చేసింది. రాజగోపాల్‌రెడ్డి దాదాపు రూ.5.24 కోట్లను స్థానిక వ్యాపారులు,వ్యక్తులకు చెందిన 22 బ్యాంకు ఖాతాలకు మళ్లించారని, ఆ డబ్బంతా మునుగోడు ఉప ఎన్నికల్లో పంపిణీ చేయడం కోసమేనని టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పలు పత్రాలను ఈసీకి సమర్పించారు. ఆ ఖాతాల నుంచి డబ్బులు తీసుకోకముందే 22 బ్యాంక్ ఖాతాలను స్తంభింప జేయాలని కోరారు.

ఎన్నికల నేపథ్యంలో ఈ తరహాలో భారీగా నగదు బదిలీ చేయడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల సంఘం రాజగోపాల్‌రెడ్డికి నోటీసు జారీచేసింది. సోమవారం సాయంత్రం 4 గంటల్లోగా సమాధానం చెప్పాలని వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ఈసీ నోటీసులో పేర్కొంది.




# కూలిన కేబుల్ వంతెన

ప్రకటించారు. మరికొంతమంది ఆచూకీ ఇప్పటికీ తెలియడంలేదు. మృతులసంఖ్య మరింతపెరుగుతుందని సిబ్బంది వెల్లడించారు. గతవారంలోనే ఈవంతెనకు మరమ్మతులుచేసినాలుగురోజులక్రితమే ప్రారంభించారు. బ్రిటిష్ కాలంనాటి వంతెనకావడంతో మోర్బినదిపై ఈ వంతెనను కొంతకాలంమూసివేసారు. మరమ్మతులనంతరం నాలుగురోజులక్రితమే ప్రారంబించారని అగ్నిమాపక అదికారులు తెలిపారు. ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తున్నట్లు అధికారికంగాప్రకటించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సులు ఎక్కువసంఖ్యలో ఘటనాస్థలికి చేరుకున్నాయి. వంతెన కూలిపోవడంతో నదిలోపడిన వారిని స్థానికులసహకారంతో అధికారులు కాపాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుజరాత్‌లోమూడురోజుల పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్రమోడీ ప్రమాదం గురించి తెలుసుకోగానే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఇతర అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అన్నివిధాలా సాయం అందాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌మాట్లాడుతూ తక్షణమే వైద్యసాయం అందించాలని ఆదేశించామని, బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించారు. ఇదిలా ఉంటే మరమ్మతుల అనంతరం ప్రారంభించిన ఈ వంతెనపైకి సందర్శకులు పోటెత్తారు. ఆదివారం కావడంతో సందర్శకులు వంతెనపైకి విహారయాత్రగా ఎక్కువసంఖ్యలో వచ్చారు. సుమారు 500 మందివరకూ ఈ వంతెనపైకి సందర్శకులు రావడంతో బరువుకు వంతెన కూలిపోయిందని అధికారులు భావిస్తున్నారు. ఈ హటాత్పరిమాణంతో వందమందికిపైగా గల్లంతయ్యారు. ఇప్పటికీ ఎస్‌డిఆర్ఎఫ్,పోలీస్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ గల్లంతయిన వారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. చనిపోయినవారిలో ఎక్కువమంది మహిళలు చిన్నారులే ఉనానరు. 70మందికిపైగా రక్షించామని వారందరినీ ఆసుపత్రులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. 150ఏళ్ల కాలంనాటి వంతెన కావడం, అందులోనూ పర్యాటకులను ఎక్కువ ఆకర్షించేదిగా ఉండటంతో ఈ వంతెనపైకి ఎక్కువమంది వస్తుంటారు. వంతెన ఆధునీకరణ, మరమ్మతులకోసం ఏడునెలలపాటు మూసివేసారు. ఈనెల 26వ తేదీనే వంతెనను ప్రారంభించారు. అదికూడా గుజరాతీ కొత్తసంవత్సరంరోజున ప్రారంభించినట్లు చెపుతున్నారు. వంతెన కూలిపోయిన ఘటనపై ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, గతవారంలోనే మరమ్మతులుచేసి ప్రారంభించారని, ఈ దుర్ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని కార్మికశాఖ సహాయ మంత్రి బ్రిజేస్ మేర్జా అన్నారు. ఈ ఘోరప్రమాదంలో మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలచొప్పున ప్రధానిమోడీ పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయిన బాధితులకు 50 వేల రూపాయల వంతున సాయం అందిస్తున్నట్లుప్రధానిప్రకటించారు. అలాగే రాష్ట్రప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం అందించారు. సహాయక చర్యలకోసం చుట్టుపక్కల జిల్లాలనుంచి కూడా అగ్నిమాపక బృందాలు మోర్బీకి చేరుకుంటున్నాయి. ఎన్‌డిఆర్ఎఫ్‌కి చెందిన మూడు బృందాలు ప్రస్తుతం సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. అధికార బిజెపి ప్రభుత్వానిదే ఈ ఘటనకు బాధ్యత అని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలు ఆరోపించాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఘోరప్రమాదంపై పూర్తిస్థాయి విచారణజరిపించాలని, వంతెనను తిరిగిప్రారంభించేందుకు అనుమతులు రాకుండానే ప్రారంభించారని నగర పాలకసంస్థ అనుమతులు లేకుండా ఎలా ప్రారంభించారని ప్రశ్నించింది.

**ఐదుగురు సభ్యులతో విచారణకమిటీ**

వంతెన కూలిన సంఘటనపై ఐదుగురుసభ్యులతో విచారణకమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వంప్రకటించింది. పూర్తి వివరాలతో నివేదిక అందచేయాలని ఆదేశించింది. 1979లో ఆనకట్ట విరిగిపోవడంతో మూడువేలమందికిపైగా ఇదే మోర్బీలో మరణించారు. తర్వాత ఇదే రెండో అతిపెద్ద విషాదంగా నమోదయింది. వంతెనను పూర్వపు రాచరికరాష్ట్రం మోర్బి నిర్మించింది. బ్రిటన్ ఇంజనీరింగ్‌లో అద్భుతంగాపరిగణించారు. స్థానికంగా ఈ వంతెనను జుల్టోపూల్ అని పిలుస్తారు. ఇది సిరామిక్‌టైల్స్, బాత్రూమ్ ఉత్పత్తులు, గోడ గడియారాలను తయారుచేసే వేలాదికర్మాగారాలతోకూడిన ప్రధాన పారిశ్రామిక పట్టణం మోర్బియొక్క పర్యాటకప్రాంతాల్లో ఒకటిగా నిలిచింది.



గుజరాత్‌లోని మాచ్చునదిలో ఆదివారం కూలిన తీగల వంతెన దృశ్యం



చండూరులో ఆదివారం జరిగిన టిఆర్ఎస్ సభలో వామపక్ష నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్



సభావేదికపై ఆ నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# బ్రోకర్లకు బుద్ధి చెప్పాం

వారు ఒక్క క్షణం కూడా పదవిలో ఉండటానికి వీల్లేదన్నారు. దేశంలో ఏ ప్రధాని చేయని దారుణాలు మోడీ చేశారని, చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ వేసిన తొలి ప్రధాని మోడీ, కేంద్రానికి బుద్ధి రావాలంటే చేనేత కుటుంబాలు బిజెపికి ఒక్క ఓటు కూడా వేయొద్దని చెప్పారు. చేనేతపై జీఎస్టీని రద్దు చేసేంత వరకు అలుపెరగని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. మునుగోడులో అవసరం లేని ఉప ఎన్నిక వచ్చింది. ఉప ఎన్నిక ఫలితాన్ని మునుగోడు ప్రజలు ఎప్పుడో తేల్చేశారు.నేను కొత్తగా చెప్పడానికి ఏమీ లేదు, ఈ సందర్భంగా నాలుగు విషయాలు చెప్పేందుకే మీ మధ్యకు వచ్చానని పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే లొల్లి మొదలవుతుంది. గాయి గాయి గత్తర్ గత్తర్ చేస్తారు. విచిత్ర వేషధారులందరూ ఎన్నికలప్పుడు వస్తారు. ఎవరు ఏమి చెప్పినా నిజా నిజాలపై ప్రజలు విస్తృతంగా చర్చించాలి. ఓటు అనేది మన తలరాత రాసుకునే గొప్ప ఆయుధం చాలా జాగ్రత్తగా ఆలోచించి వేయాలని పిలుపునిచ్చారు. ఓటు అనే ఆయుధాన్ని సమర్ధవంతంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రలో భాగంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వచ్చిన ఆర్ఎస్ఎస్ నాయకులు చంచల్‌గూడ జైలులో ఉన్నారన్నారు. దేశంలో ఏం జరుగుతోందో ప్రజలు బాగా ఆలోచించుకోవాలని, గాయి గాయి గత్తర్ గత్తర్ కావద్దని సూచించారు. కరిచే పాములను మెడలో వేసుకునేందుకు సిద్ధపడతారా? గ్రామంలో పెద్దలు ఆలోచించాలన్నారు. మునుగోడు నియోజకవర్గానికి కావాల్సిన మౌళిక వసతులు 15 రోజుల్లో ప్రారంభిస్తానని చెప్పారు.

గత ఎనిమిది సంవత్సరాల కాలంలో జరిగిన తెలంగాణ అభివృద్ధిని ప్రజలు మరవద్దని, ఒళ్లు మరచి ఓటేస్తే ఇల్లు కాలిపోతుందని పేర్కొన్నారు. తమాషాగా ఓటేయొద్దని, మర్యాద చేశారని, బావమరిది చెప్పారని ఓటు వేయొద్దని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట తనకు అండగా ఉందని, అదే రీతిలో బిఆర్ఎస్ ఏర్పాటులో మునుగోడు ప్రజలు కూడా అండగా ఉంటారని ఆశిస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటుకు పునాది రాయి మునుగోడు నుండే మొదలవ్వాలన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మునుగోడును గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని తెలిపారు.

మునుగోడు ఉప ఎన్నిక అవసరం లేకుండానే వచ్చిందని, ఈ ఉప ఎన్నిక ఫలితం ఎప్పుడో తేల్చేశారని తనకు తెలుసునని.. ఎన్నికలు రాగానే ఏదో మాయరోగం వస్తుందని, కొందరు గజం ఎత్తున గాల్లోనే నడుస్తున్నారని, విచిత్ర వేషధారణలు, అనేక పార్టీలు వస్తాయన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఏమి జరుగుతుందో మనసు విప్పి ఆలోచించాలని, కరిచే పామును మెడలో వేసుకుంటామా అని ప్రశ్నించారు. దేశంలో చైతన్యం రానంత వరకు దుర్మార్గ రాజకీయాలు కొనసాగుతాయని, దోపిడిదారులు మాయమాటలు చెప్పి మోసం చేస్తారన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. న్యాయం, ధర్మం ఏమిటో ప్రజలందరికీ తెలుసునని ప్రజలు మాత్రం గొప్పగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశంలో 4లక్షల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉందని, కానీ 24 గంటల కరెంట్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. విద్యుత్ సంస్కరణల ముసుగులో మీటర్లు పెట్టాలని కేంద్రం చూస్తోందని, బావి వద్ద మోటార్లతో పాటు ఇళ్లలోనూ మీటర్లు మార్చాలని మోడీ చూస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం అవలంభిస్తున్న నిరంకుశ విధానాలను ఎండగట్టాలన్నారు. డిస్కంలను కూడా ప్రైవేట్ చేసే ఆలోచనను మనం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. కెసిఆర్ గట్టిగా మాట్లాడుతున్నాడని బిజెపి భయపడి తెలంగాణ శాసన సభ్యులను కొని కెసిఆర్‌ను ఇబ్బందులు పెట్టాలని కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు.

కార్పోరేట్ గద్దలకు వ్యవసాయాన్ని అప్పజెప్పాలని బిజెపి పెద్ద కుట్ర చేస్తుందన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యకు ఎవరూ పరిష్కారం చూపెట్టలేదన్నారు. ఆనాడు నేను ఫ్లోరైడ్ ప్రాంతాల్లో తిరిగినా, కన్నీళ్లు పెట్టుకున్నానని, స్వయంగా ఫ్లోరైడ్‌పై పాట రాసి చైతన్యం తెచ్చానన్నారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరిమివేశామన్నారు. మునుగోడులో ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో మునుగోడు అభివృద్ధి మలుపు తిరుగుతుందన్నారు. ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని, రోడ్లు అభివృద్ధి అవుతాయన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి కేంద్రం సామాన్యుల జీవితాలు ఛిద్రం చేసిందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కూలదోస్తున్న మోదీకి గుణపాఠం చెప్పాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్రాన్ని బండకేసి కొట్టాలన్నారు. కత్తిని ఒకరి చేతిలో పెట్టి మరొకరిని యుద్ధం చేయమంటే ఎలా అని, ప్రజాకంటక బిజెపిని నరికి పాతరేయాలన్నారు. రైతు బంధు, రైతు భీమా పథకాలు వ్యవసాయాన్ని పండుగలా చేశాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉచితాలు ఆపాలంటూ బిజెపి కొత్త రాగం అందుకుందన్నారు. రూ.14 లక్షల కోట్లు కార్పోరేట్ గద్దలకు మోదీ మాఫీ చేశారన్నారు. మరి మేము రైతులకు ఇచ్చే రైతుబంధు ఎందుకు ఇవ్వవద్దో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో అడ్డంగా దొరికిన దొంగలు చంచల్‌గూడ జైలులో ఉన్నారన్నారు. ఒక బుద్ధి లేని వ్యక్తి తడి బట్టలతో ప్రమాణం అంటున్నాడని ఇంతకన్నా దుర్మార్గం ఉంటుందా అని ఇటువంటి వాళ్లను తన్ని తరిమివేయాలన్నారు. మతోన్మాద పార్టీలను తరిమికొట్టాలన్నారు. బలవంతంగా రుద్దిన మునుగోడు ఎన్నికల్లో బిజెపిని చెప్పుతో కొట్టేలా తీర్పు ఇవ్వాలన్నారు. గత 20 ఏళ్లలో మంత్రి జగదీష్‌రెడ్డి లేకుండా నేను ఏ సభలో మాట్లాడలేదని, ఏమి తప్పు చేశాడని జగదీష్‌రెడ్డి ఎందుకు ప్రచారంలో లేకుండా చేశారో అర్థం కావడం లేదన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, నెల్లికంటి సత్యం, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, తక్కెళ్లపల్లి రవీందర్, బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, రేగా కాంతారావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 489165
2nd Prize Rs.7000/- 30588
3rd Prize Rs.3500/-
10960 23230 46173 47266 61733
62438 64257 84456 85333 96306
4th Prize Rs.200/-
0996 1247 1771 2935 3945 4769 5036
6798 7562 8302
5th Prize Rs.100/-
0288 0305 1018 2241 2256 2978 3186
6045 6914 8132
6th Prize Rs.50/-
0203 1198 3102 4797 5946 7151 8576
0248 1328 3150 4869 6017 7167 8650
0342 1338 3188 4900 6247 7226 8742
0554 1439 3281 4908 6249 7392 8861
0787 1826 3518 5019 6257 7416 9112
0793 2175 3554 5063 6264 7468 9307
0810 2209 3565 5077 6446 7582 9422
0836 2272 3643 5106 6526 7821 9616
0860 2481 3749 5251 6558 7979 9726
0864 2502 3927 5262 6643 8017 9773
0919 2541 4184 5417 6909 8052
0930 2644 4235 5502 6932 8159
1040 2682 4372 5642 6933 8266
1130 2748 4666 5656 6939 8267
1180 2986 4678 5798 7046 8482

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 267872
2nd Prize Rs.7000/- 55474
3rd Prize Rs.3500/-
10192 17969 37755 41958 46830
56852 61020 64312 65661 99848
4th Prize Rs.200/-
0115 0244 0568 0976 2091 3081 7363
7977 8224 9894
5th Prize Rs.100/-
0740 0894 3514 4875 5579 7536 8026
8038 8534 9562
6th Prize Rs.50/-
0640 1908 2737 4199 5970 7603 9091
0748 2006 2772 4267 6147 7717 9141
0765 2055 2819 4495 6174 7794 9153
0818 2081 2893 4627 6235 7836 9358
0891 2113 3281 4705 6329 8036 9365
1035 2152 3318 5155 6542 8053 9652
1118 2282 3513 5242 6639 8162 9714
1122 2443 3770 5260 6866 8223 9750
1426 2545 3795 5276 6902 8292 9827
1453 2587 3857 5310 6956 8467 9959
1494 2637 3956 5341 7001 8468
1566 2639 3984 5439 7006 8505
1631 2647 4172 5686 7019 8751
1664 2654 4177 5785 7103 8861
1824 2707 4185 5804 7217 8979

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:30/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 621638
2nd Prize Rs.7000/- 94620
3rd Prize Rs.3500/-
29740 36784 49153 59000 61596
65854 82175 91108 97311 97327
4th Prize Rs.200/-
2301 2791 4204 4270 5226 6276 8007
8700 9403 9553
5th Prize Rs.100/-
0585 1059 1199 3649 5169 5531 6067
7161 9345 9624
6th Prize Rs.50/-
0003 1446 2567 3671 5922 7978 9566
0033 1618 2585 3701 6012 8023 9668
0080 1626 2675 4132 6122 8027 9699
0177 1771 2723 4201 6170 8062 9711
0213 1829 2928 4269 6231 8178 9718
0231 1850 3046 4300 6280 8207 9753
0270 1907 3060 4405 6368 8604 9805
0511 2082 3145 4662 6450 8720 9852
0616 2098 3284 4873 6848 8893 9904
0686 2152 3409 5158 6998 9038 9941
0776 2165 3413 5340 7156 9098
0833 2295 3437 5387 7211 9134
1055 2305 3446 5525 7507 9139
1120 2327 3527 5597 7579 9289
1144 2477 3546 5912 7924 9522

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 738926
2nd Prize Rs.7000/- 61650
3rd Prize Rs.3500/-
00816 04601 05158 16210 23335
25052 34284 59047 67530 68666
4th Prize Rs.200/-
2012 3363 3371 3857 4213 4410 5652
6535 6982 7411
5th Prize Rs.100/-
0987 1583 2121 3254 4294 4598 5890
6831 8744 9665
6th Prize Rs.50/-
0062 1692 3025 4729 6630 8527 9422
0232 1747 3340 4753 6665 8545 9566
0303 1749 3372 5114 6738 8689 9601
0327 1843 3583 5371 6971 8716 9660
0465 1866 3805 5484 7058 8718 9676
0467 1900 3822 5512 7466 8850 9738
0481 1986 3830 5519 7488 8856 9744
0504 1992 3872 5560 7695 9067 9787
0608 2427 3955 5763 8076 9133 9949
0756 2488 3960 5842 8079 9149 9958
1019 2566 4038 6192 8192 9292
1156 2661 4170 6196 8209 9296
1161 2700 4197 6282 8221 9334
1253 2758 4280 6408 8235 9340
1479 2888 4705 6538 8304 9379

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 554849
2nd Prize Rs.7000/- 24302
3rd Prize Rs.3500/-
21237 34196 50726 58797 63527
80184 81653 88774 93131 99087
4th Prize Rs.200/-
0173 2205 3198 3921 4614 5255 6770
7052 7468 8823
5th Prize Rs.100/-
0202 1348 2272 3721 4462 4563 6108
6601 7233 9154
6th Prize Rs.50/-
0239 1216 3271 4440 6116 7225 8723
0459 1390 3311 4458 6241 7411 8727
0486 1416 3336 4545 6333 7483 9067
0554 1560 3466 4685 6404 7523 9310
0566 1770 3496 4866 6518 7810 9368
0572 1791 3582 5167 6582 7855 9528
0746 1911 3995 5267 6592 7945 9577
0747 1948 4000 5310 6760 8098 9655
0751 2116 4004 5392 6809 8191 9815
0759 2355 4104 5470 6872 8265 9918
0787 2477 4181 5522 6882 8277
0791 2499 4182 5630 6927 8341
0793 2578 4220 5810 6952 8444
0935 2646 4309 5852 7113 8530
1171 2691 4418 6111 7164 8650

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 131653
2nd Prize Rs.7000/- 10140
3rd Prize Rs.3500/-
09855 18558 19946 43304 56210
65384 77183 80538 87815 88364
4th Prize Rs.200/-
0510 0919 1610 2860 7266 7520 7594
7613 7908 8861
5th Prize Rs.100/-
1903 2108 2128 2455 2660 3623 3973
7523 7997 9928
6th Prize Rs.50/-
0159 1008 2283 4593 6033 7568 9158
0338 1063 2297 4775 6187 7583 9237
0576 1259 2578 4846 6241 7672 9246
0629 1302 2717 4877 6322 7833 9300
0633 1418 2906 4889 6329 8057 9319
0653 1444 2987 4928 6350 8223 9347
0665 1477 2989 4964 6409 8355 9429
0746 1572 3185 5065 6424 8374 9538
0782 1584 3250 5110 6440 8475 9645
0848 1853 3724 5305 6519 8568 9723
0867 1870 3890 5453 6596 8611
0888 1882 3997 5663 6622 8812
0914 1927 4045 5849 7138 8828
0942 2032 4299 5905 7393 8848
0994 2102 4449 5940 7535 8973

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 399137
2nd Prize Rs.7000/- 62112
3rd Prize Rs.3500/-
02654 13470 28292 32011 40045
44069 47768 60339 76194 77181
4th Prize Rs.200/-
0349 0456 0489 1063 1226 1905 5933
6467 8631 8710
5th Prize Rs.100/-
0551 0692 4617 4968 5060 5309 5920
7099 8446 8964
6th Prize Rs.50/-
0034 0990 2606 4374 6366 8002 9143
0113 1031 2627 4385 7059 8014 9313
0193 1045 2687 4460 7210 8030 9357
0197 1196 2732 4722 7220 8119 9382
0363 1390 3213 4732 7261 8198 9388
0390 1487 3237 5075 7274 8214 9435
0469 1537 3384 5121 7342 8384 9469
0476 1656 3468 5202 7412 8548 9641
0498 1733 3485 5241 7428 8562 9653
0553 1759 3769 5360 7483 8739 9712
0562 1808 3836 5603 7667 8770
0612 1965 3992 5635 7693 8800
0707 1999 4131 5881 7780 9055
0734 2225 4165 6246 7782 9065
0813 2526 4237 6351 7838 9132

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 763869
2nd Prize Rs.7000/- 69668
3rd Prize Rs.3500/-
28516 34204 35012 36307 39693
39927 43252 75019 75597 86431
4th Prize Rs.200/-
0525 2246 5553 6185 6497 6505 7266
8023 8789 8911
5th Prize Rs.100/-
0100 1579 1739 1928 2034 3514 5257
6183 6577 7611
6th Prize Rs.50/-
0007 1516 2922 4573 5856 7410 8528
0053 1585 3064 4702 5994 7594 8557
0203 1661 3116 4759 6014 7709 8606
0225 1718 3121 4783 6077 7723 8618
0298 1836 3147 4807 6253 7878 8644
0390 2028 3212 4852 6276 7983 8672
0391 2257 3431 4952 6471 8058 9428
0444 2436 3490 4973 6553 8068 9511
0599 2517 3499 5221 6791 8136 9719
0600 2616 3757 5265 6836 8183 9833
0936 2670 3862 5271 7038 8208
1047 2704 4096 5461 7109 8221
1253 2735 4203 5555 7244 8300
1367 2752 4394 5608 7251 8391
1498 2803 4399 5686 7264 8507

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 925733
2nd Prize Rs.7000/- 42560
3rd Prize Rs.3500/-
08755 29337 31667 38665 49326
54300 61753 66530 95660 98224
4th Prize Rs.200/-
0215 1504 1725 2185 3077 3354 5514
7203 8668 9162
5th Prize Rs.100/-
0566 0941 4416 4685 5500 5856 8526
8676 8780 9754
6th Prize Rs.50/-
0039 1246 3390 4263 5828 7383 9091
0214 1387 3414 4343 5876 7410 9181
0452 1751 3430 4369 6082 7507 9245
0522 1825 3441 4432 6093 7551 9401
0725 1965 3511 4547 6222 8194 9490
0764 2117 3521 4796 6401 8230 9559
0780 2180 3681 4912 6420 8270 9716
0804 2600 3682 5042 6600 8474 9726
0860 2686 3735 5177 6617 8535 9782
0930 2771 3905 5204 6713 8551 9954
1027 2963 3923 5380 6821 8569
1055 3028 3939 5391 6880 8788
1091 3093 3991 5446 6885 8803
1102 3172 4106 5544 6995 8915
1221 3309 4252 5663 7034 9020

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 864332
2nd Prize Rs.7000/- 38243
3rd Prize Rs.3500/-
17532 21561 29221 52252 59271
64412 84369 89759 94375 97479
4th Prize Rs.200/-
0084 1105 1667 1800 1894 2191 2392
3856 7264 9752
5th Prize Rs.100/-
0300 0701 0841 1647 2315 3513 4663
6128 7468 9744
6th Prize Rs.50/-
0034 2117 3683 4777 5817 7777 9142
0055 2254 3706 4800 5998 7831 9294
0223 2374 3786 4894 6009 7869 9354
0315 2404 3801 4996 6041 7986 9433
0489 2428 3916 5045 6171 8055 9450
0504 2464 3961 5162 6449 8058 9683
0706 2530 4083 5192 6513 8135 9717
0777 2719 4133 5195 6650 8165 9767
0917 2742 4138 5289 6887 8234 9794
1087 3076 4143 5383 7033 8422 9891
1423 3161 4519 5405 7086 8453
1437 3202 4576 5506 7206 8590
1536 3234 4655 5591 7221 8674
1654 3308 4724 5647 7347 8993
2007 3501 4768 5653 7773 9088

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 351744
2nd Prize Rs.7000/- 62976
3rd Prize Rs.3500/-
16334 27539 27825 38414 49204
51148 62308 73620 84738 95944
4th Prize Rs.200/-
0110 0340 0654 0674 2244 4283 4672
6595 8086 9537
5th Prize Rs.100/-
0419 1320 1433 1537 2481 3627 7979
8516 8642 9173
6th Prize Rs.50/-
0098 1283 3334 4938 6381 7731 8577
0157 1328 3360 4966 6412 7758 8609
0273 1470 3446 4982 6758 7783 8651
0328 1757 3532 5077 6781 7809 8734
0358 2349 3552 5411 7014 7907 8885
0383 2492 3690 5722 7030 7926 8990
0608 2535 3699 5733 7096 7957 9111
0734 2669 3820 5737 7100 7960 9466
0758 2972 3822 5845 7169 7987 9953
0774 3015 4001 6026 7193 8112 9996
0797 3021 4146 6118 7220 8125
0989 3100 4695 6168 7296 8217
1079 3121 4755 6223 7320 8243
1108 3151 4784 6258 7411 8349
1257 3269 4892 6293 7689 8448

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 494938
2nd Prize Rs.7000/- 83141
3rd Prize Rs.3500/-
15919 26583 37441 48130 48906
59426 61724 72502 83864 94314
4th Prize Rs.200/-
3179 4990 5226 5660 5775 6339 7343
7962 8896 9150
5th Prize Rs.100/-
0737 0836 1302 2229 2411 4190 6248
7356 8724 8842
6th Prize Rs.50/-
0042 1629 3441 4926 6121 7352 8781
0179 1700 3531 5015 6437 7642 8843
0436 1820 3967 5016 6460 7721 8972
0458 2268 4069 5153 6474 7816 9203
0579 2281 4256 5244 6526 7830 9385
0608 2328 4475 5252 6591 7918 9445
0909 2464 4479 5270 6601 7988 9624
0967 2517 4549 5276 6631 8012 9717
1090 2544 4580 5330 6704 8107 9755
1118 2681 4591 5411 6731 8139 9819
1150 2813 4632 5553 6894 8273
1241 3174 4758 5700 6987 8357
1249 3200 4839 5920 7123 8528
1538 3313 4875 5991 7221 8591
1597 3339 4906 6016 7237 8689



షాద్‌నగర్‌లో కోలాటం ఆడుతున్న రాహుల్ గాంధీ, రేవంతర్‌రెడ్డి తదితరులు

# ఈ పాదయాత్రను ఎవరూ ఆపలేరు

స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ విచ్ఛిన్నానికి పాల్పడుతున్న బీజేపీ పాలనను అంతం చేసేందుకే ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ కొనసాగిస్తున్న భారత్ జోడో యాత్ర ఐదవ రోజు సాయంత్రం 5 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లాలో నుంచి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోకి చేరుకుంది. తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మల్లురవి, మాణిక్యం ఠాగూరు, షబ్బీర్ అలీ, సీతక్క తదితరుల సమక్షంలో షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి వీర్లపల్లి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోకి భారత్ జోడో యాత్ర ప్రవేశించగానే డప్పు వాయిద్యాలతో, ఆటపాటలతో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారి పొడవున ఆయన వెంట నడుస్తూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం షాద్‌నగర్ జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభకు చేరుకున్న రాహుల్ గాంధీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.... దేశంలోని బీజేపీ పాలన గత ఏనిమిది సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్‌తో కలిసి దేశ విచ్ఛిన్నానికి పాల్పడుతూ కుల, మతల మధ్య, అన్నదమ్ముల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను దెబ్బతిస్తుందని ఆయన మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ, కేసీఆర్‌లు ఇద్దరు ఒక్కటేనని, ఎలక్షన్ల సమయంలోనే వారు కొట్లాడుతారని, మిగితా సమయంలో ఇద్దరు కలిసిమెలిసి పనిచేస్తారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టర్ తీసుకొచ్చి బీద రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టర్‌ను రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వడం లేదు, నిత్యవసర ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ హాయంలో పెట్రోలు ధర 60 రూపాయలు ఉంటే నరేంద్రమోడీ దానిని విమర్శించారని, మరి ఇప్పుడు 100 రూపాయలు దాటేలా చేసిన నరేంద్రమోడీని ఏం చేయాలని ఆయన ప్రశ్నించారు. దేశంలోని హింస, విద్వేషాలను దూరం చేయడానికే తను ఈ భారత్ జోడో యాత్ర చేపట్టానని, ఈ పాదయాత్రలో ప్రజల సమస్యలు పూర్తిగా వింటున్నామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తుందని ఆయన తెలిపారు. కన్యాకుమారీ నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన ఈ పాదయాత్రను ఎవరూ ఆపలేరని, ఎండైనా, వానైనా చేరుకోవాల్సిన లక్ష్యానికి చేరుకుంటామని ఆయన ప్రజలకు వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాడిన వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. దేశంలో నరేంద్రమోడీ అవలంభిస్తున్న ప్రైవేటీకరణ పద్దతి పూర్తిగా రద్దుచేస్తామని అన్నారు. అంతకు ముందు రాహుల్ గాంధీ ప్రసంగాన్ని మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలుగులో అనువాధిస్తూ ప్రజలకు అర్థమయ్యే ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, ఫరూక్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు ఆశన్నగౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందెమోహన్, నందిగామ ఎంపీటీసీలు కుమారస్వామిగౌడ్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**31-10-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
సప్తమి తె.03-02; పూర్వాషాఢ ఉ.08-31
వర్జ్యం మ.03-57 ల 05-26
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృషభం:** ముఖ్యమైన పనులు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. సాహస నిర్ణయాలు అమలు.

**సింహం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులు శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**తుల:** అనాథాశ్రమాలకు శక్తిమేరకు సహాయం చేస్తారు. కుటుంబంలో స్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వల్ల స్వల్ప నష్టాలు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. హోల్ సేల్ వ్యాపారులకు లాభాలధికం.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యాకోర్సుల ఆసక్తి ఏర్పడుతుంది.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 66

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్30:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసు లు మెల్లగా తగ్గుతున్నాయి.ఆదివారం సా యంత్రం వరకు ఒక్క రోజులో 66 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,135పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6876మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,21,063మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,529మంది కోలుకోగా (99. 45శాతం) ఆదివారం 69 మంది కోలుకున్నా రు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 495కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ ఎంసి పరిధిలో 44 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## 'మయోసైటీస్'తో బాధపడుతున్న సమంత

### త్వరగా కోలుకోవాలని చిరంజీవి, అఖిల్, ఎన్టీఆర్ ట్వీట్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 30:** సినీనటి సమంత అనారోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. సామ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాలాను గుణంగా మన జీవితాల్లో సవాళ్లు ఎదురవుతుంటాయని, మనలోని అంతర్గతశక్తి ఏంటో తెలుసు కోవడానికి ఆ సవాళ్లు ఎదురవుతాయన్నారు. సమంత ఒక అద్భుతమైన అమ్మా యని, అంతర్గతంగా ఎంతో ధైర్యంగా ఉంటుం దన్నారు. సమంత అతిత్వరలోనే అనారోగ్య సమస్య గురించి బయట పడుతుందని అనుకుంటున్నానని, సమంత ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నానని మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సమంత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వార్తలపై సమంత స్పందిస్తూ తాను అనారోగ్యం బారిన పడినట్లు చెప్పిం ది. మయోసైటీస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అనేకమంది సెలబ్రిటీలు ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సామ్ అనారోగ్యంపై తాజాగా అఖిల్ అక్కినేని కూడా కామెంట్ చేశారు, డియర్ సామ్ అందరి ప్రేమాభిమా నాలతో నీకు మరింత ధైర్యం చేకూరాలని అఖిల్ తెలిపాడు. అఖిల్ పోస్ట్‌తో నెటిజెన్స్ సంతోషం వ్యక్తం చేశారు. లైకుల రూపంలో తమ ఆనందాన్ని తెలిపారు. అంతకుముందు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, కాజల్ అగర్వాల్, నందని రెడ్డి, శ్రియశరణ్, రాశీఖన్నా, దుల్కర్ సల్మాన్, సందీప్ కిషన్, అడవి శేష్ తదితరులంతా సామ్ త్వరగా కోలుకోవాలని పోస్టులు చేశారు.

## దారిమళ్లించిన సింగరేణి బొగ్గు లారీ

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన బొగ్గు లారీని మళ్లించే ప్రయత్నం చేస్తుండగా, అది గుర్తించిన సంస్థ అధికారులు దాన్ని అడ్డుకున్న సంఘటన జరిగింది. మణుగూరు నుండి లింగోజిగూడెం వెళ్లాల్సిన సింగరేణి బొగ్గు లారీని పర్మిట్ జంపింగ్ చేసి దాన్ని డ్రైవరు మళ్లించడతో అధికారులు అప్రమత్తమయ్యారు. సింగరేణి స్పెషల్ టీం అధికారులు వెంటనే దారి మళ్లిన లారీని ఆపే ప్రయత్నం చేసినా డ్రైవరు ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో సింగరేణి అధికారులు స్పెషల్ టీంతో దాన్ని వెంబడించారు. అది గమనించిన బొగ్గు లారీ డ్రైవర్ నామాలపాడు వద్ద లారీని నిలిపివేసి తాళం తీసుకుని పరారయ్యాడు. దీంతో అధికారులు ఆ బొగ్గు లారీని ఇల్లందు ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించి పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు.

## రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఏర్పాట్లలో అపశ్రుతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏర్పాట్లలో అపశ్రుతి చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కేంద్రం సమీపంలోని పేపరస్ పోర్టు రిసార్ట్స్ సమీపంలో జోడో యాత్ర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో 125 కేవీ,63 కేవీ జనరేటర్లు, రెండు డిసిఎం వ్యాన్లు అగ్నికి ఆహుతైనట్లు మహేశ్వరం అగ్నిమాపక శాఖ అధికారి రమేశ్ తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని వెల్లడించారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని స్పష్టం ఏశారు. తెలంగాణ రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర ఆదివారం ఐదో రోజు కొనసాగింది. ఉదయం జడ్చర్ల నుంచి ప్రారంభమైన యాత్ర సాయంత్రం షాద్‌నగర్ వద్ద ముగిసింది. షాద్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఉదయం 10-30 గంటలకు రాహుల్ పాదయాత్ర కొత్తూరు చేరుకోనుంది.

## అమ్రావతిలో కూలిన భవనం ఐదుగురు మృతి

**అమ్రావతి, అక్టోబరు 30:** మహారాష్ట్రలోని అమ్రావతి నగరంలో ఆదివారం శిథిలావస్థలో ఉన్న రెండంతస్తులభవనం కుప్పకూలడంతో ఐదుగురు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగింది. నగరంలోని ప్రభాత్‌చౌక్‌ప్రాంతంలో ఉన్న భవనం కుప్పకూలింది. ఐదుగురు మరణించగా మరో ఇద్దరు గాయపడినట్లు అమ్రావతి పోలీస్ కమిషనర్ డాక్టర్ ఆర్తిసింగ్ తెలిపారు. భవనం కూలిపోవడంతో శిథిలాకిందచిక్కుకున్నవారి మృతదేహా లను రెస్క్యూటీమ్ బయటకు తీసుకొచ్చింది. అయితే సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఘటనపై విచారణజరిపిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పవనీత్‌కౌర్ తెలిపారు. ఈభవనం పాతబడి శిథిలావస్థకు చేరుకోవడంతో అమరావతి మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఏడాదిజులైలో కూల్చివేతకు నోటీసులిచ్చినట్లు పౌరసరఫరాల అధికారి తెలిపారు. మహారాష్ట్ర డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తంచేస్తూ సిఎం సహాయనిధినుంచి మృతుల కుటుంబాలకు ఐదులక్షలచొప్పున ఆర్థికసాయం అందించాలని ఏక్‌నాథ్‌షిండే నిర్ణయించారని అన్నారు. గాయపడినవారి వైద్యఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఘటనపై విచారణజరపాలని డివిజనల్ కమిషనర్‌ను ఆదేశించినట్లు ఫడ్నవిస్ ట్వీట్‌చేసారు.

# సిబిఐని వద్దంటున్న పలు రాష్ట్రాలు

### రాష్ట్ర అనుమతి తప్పనిసరి చేస్తూ తెలంగాణ ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ సర్కారు ఝులక్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవహారాల్లో తరచూ తలదూరుస్తూ వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్రం ఒంటెత్తు పోకడలకు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో సిబిఐ చేబట్టే విచారణకు సర్కారు అనుమతి తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల క్రితం జారీ అయిన ఈ ఉత్తర్వులు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే పశ్చిమ బెంగాల్‌తోపాటు పంజాబ్ సహా పలు రాష్ట్రాలు ఇదే విధానాన్ని అవలబింస్తుండగా ఈ జాబితాలో ఇప్పుడు తెలంగాణ కూడా చేరింది. కాగా తెలంగాణ సర్కారు నిర్ణయాన్ని విశ్రాంత పోలీసు అధికారులు తప్పు పడుతున్నారు. సమాఖ్య విధానంలో రాష్ట్రాలు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం చెల్లుబాటు కావని వారంటున్నారు. అయితే రాష్ట్ర సర్వీసులో సీనియర్లుగా వున్న బ్యూరోక్రాట్లు మాత్రం సర్కారు నిర్ణయం సరైనదేనని చెబుతున్నారు. 2018లో ఎపిలో చంద్రబాబునాయుడు సర్కారు ఇలాంటి నిర్ణయం తీసుకున్న విషయాన్ని వారు ఉదహరించారు. కాగా తెలంగాణ సర్కారు తాజా నిర్ణయంతో కేంద్రం ఎలా వ్యవహరిస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

కేంద్రంలోని బిజెపి సర్కారుపై పోరాటం చేస్తున్న తెలంగాణ సర్కారు ఈ పోరులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో వరుసగా సిబిఐ, ఇడి, ఐటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణలో ఇకముందు రాష్ట్రం అనుమతి లేకుండా సిబిఐ అధికారులు ఎక్కడా దాడులు చేసేందుకు వీల్లేకుండా సంచలన నిర్ణయం తీసుకుంది. సిబిఐ దాడులపై ఇంతకు ముందు యుపి సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకించినా ఆంక్షల రూపంలో ఏకంగా ఆదేశాలు జారీ చేసినా కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గాల్సి వచ్చింది. అయితే 2018 నవంబర్‌లో ఎపిలో సిబిఐ అడుగుపెట్టేందుకు వీల్లేదని అప్పటి సిఎం చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకుని కొత్త ఒరవడికి నాంది పలికారు.

దక్షిణాది రాష్ట్రాల్లో సిబిఐ దాడులను అడ్డుకున్న మొదటి రాష్ట్రం ఎపి కావడం గమనార్హం. ఆ తరువాత కర్ణాటకలో అప్పటి కుమారస్వామి సర్కారు కూడా ఇదే నిర్ణయాన్ని అమలు చేసింది. అయితే 2019లో ఎపిలో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం సాధించి జగన్ సిఎం అయిన తరువాత ఈ ఆంక్షలను ఎత్తివేయడంతో ప్రస్తుతం ఎపిలో సిబిఐ దాడులు యధావిధిగా సాగుతున్నాయి. ఇక ప్రస్తుత విషయానికి వస్తే తెలంగాణ సర్కారు కొంతకాలంగా కేంద్రంతో ప్రత్యక్షపోరు చేస్తుండడం విదితమే. ధాన్యం కొనుగోలు మొదలుకుని, రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, కీలక ప్రాజెక్టుల కేటాయింపుల వరకు రాష్ట్ర సర్కారు కేంద్రంతో నిరంతరం పోరు చేస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రంలో వరుసగా సిబిఐ, ఇడి, ఐటి దాడులు జరుగుతుండగా ఈ దాడుల్లో బాధితుల్లో అనేక మంది అధికార పార్టీ నాయకులే కావడంతో రాష్ట్ర సర్కారుకు సంకటంగా మారింది. ముఖ్యంగా ఇటీవల ఢిల్లీ సర్కారును ఓ కుదుపు కుదిపిన లిక్కర్ స్కాంలో తెలంగాణకు చెందిన ప్రముఖుల పాత్ర ఉందని వార్తలు రావడం, ఇందులో భాగంగా సిబిఐ, ఇడి అధికారులు రాష్ట్ర సర్కారులో కీలక హోదాల్లో వున్న వారి సన్నిహితులను అరెస్టు చేయడం, మరికొందరిని రోజుల తరబడి విచారించడం సంచలనం రేపింది. ఒక దశలో రాష్ట్ర సర్కారులో కీలకంగా వున్న ఓ మహిళా నేతను ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ అరెస్టు చేయనుందని కూడా వార్తలు వచ్చాయి. దీనిపై ఢిల్లీలో బిజెపి నేతలు మీడియా సమావేశంలో బాహాటంగానే తెలంగాణ సర్కారుపై విమర్శలు గుప్పించడం మరింత సంచలనం రేపింది.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో తెలంగాణ మంత్రులతో పాటు కీలక హోదాలో వున్న వారు, వారి బంధువుల పాత్ర వుందని వారు అనేకమార్లు వెల్లడించడం రాష్ట్రంలో కలకలం రేపింది. వీటన్నింటి నేపథ్యంలో గత ఆగస్టు నెల 30వ తేదీన ఒక జిఓను జారీ చేస్తూ రాష్ట్రంలో సిబిఐ దాడులు చేయాలన్నా, ఎలాంటి కేసులను విచారించాలన్నా తప్పనిసరిగా రాష్ట్రం అనుమతి తీసుకోవాలని అందులో వుంది. ఈ జిఓను ఇప్పటి వరకు రహస్యంగా ఎందుకు వుంచారనేది తెలియడం లేదు.

సర్కారు తీసుకున్న నిర్ణయం ఇలావుంటే ఆగస్టు నెల తరువాత రాష్ట్రంలో సిబిఐ పలు కేసుల్లో విచారణ చేబట్టడం గమనార్హం. ఇందులో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణలో భాగంగా అనేకమార్లు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల దాడులు నిర్వహించి, పలువురిని విచారించింది. ఇదంతా రాష్ట్ర సర్కారు జిఒకు విరుద్ధంగా జరగడం విశేషం. ఈ విషయంలో రాష్ట్ర సర్కారు ఎందుకు మౌనంగా వుందనేది తెలియరావడం లేదు. రాష్ట్రంలో సిబిఐ దాడులకు అనుమతి తప్పనిసరి చేస్తూ జారీ అయిన జిఒ ఆ దివారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఇకముందయినా రాష్ట్రం ఈ విషయంలో కఠినంగా వుంటుందో? లేదో? చూడాల్సి వుంది.

**పలు రాష్ట్రాలు ఇదే విధానాన్ని అమలు చేస్తున్న వైనం**

ఇదిలావుండగా రాష్ట్రంలో సిబిఐ దాడులకు ముందస్తు అనుమతి తప్పనిసరి చేస్తూ రాష్ట్ర సర్కారు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. వాస్తవానికి ఇది కొత్తదేమీ కాదని చెప్పాలి. ఇంతకుముందు పలు రాష్ట్రాలు ఇలాంటి నిర్ణయాన్ని తీసుకుని కఠినంగా అమలు చేయగా ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలు ఇదే విధానా న్ని పాటిస్తున్నాయి. తెలంగాణ సర్కారు చేస్తున్న వాదనలు ఏమిటంటే సిబిఐ సహా పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఢిల్లీ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రకారం రూపొందినవి. ఈ సంస్థల చర్యలు ఏవైనా రాష్ట్రాలకు ఇబ్బంది కరంగా మారినపుడు, వాటి హక్కులను కాలరాస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అయితే దీనిపై నిషేధం విధించే హక్కు రాష్ట్రాలకు వుంది. సిబిఐ సహా పలు కేంద్ర సంస్థల కార్యకలాపాలు అనేక ప్రతిపక్ష రాష్ట్రాల్లో పనిగట్టుకుని ఇబ్బందులు కలగజేస్తున్నాయని తెలంగాణ సహా పలు కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాల తరపున పలువురు మేధావులు అంటున్నారు. ఇప్పుడు తెలంగాణ కూడా ఇదే విషయాన్ని చెప్పడం గమనార్హం.

సిబిఐ సహా పలు కేంద్ర సంస్థల చాలా కాలం క్రితమే మసకబారాయని, ఈ నేపథ్యంలోనే ఎపిలో సిబిఐ దాడులకు తమ అనుమతిని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశామని రాష్ట్రానికి చెందిన ఓ కీలక నేత తెలిపారు. ఇందులో ఎలాంటి మతలబు లేదని ఆయన తేల్చి చెప్పారు. కాగా తెలంగాణ సర్కారు నిర్ణయాన్ని పలు రాష్ట్రాలు మద్దతు తెలిపే అవకాశాలున్నాయి. కాగా ఈ విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తే సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు తెలంగాణ సర్కారు రెడీ అవుతోంది.

## రానున్న ఎన్నికల్లో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

- సిఎం కెసిఆర్‌లో ఓటమి భయం కనిపిస్తోంది
- టిఆర్‌ఎస్‌లో ఉన్న నేతలు ఏ పార్టీ నుంచి వచ్చారో?
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌లో ఓటమి భయం కనిపిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మునుగోడులో ఓడిపోతామని పరోక్షంగా కెసిఆర్ ఓటమిని అంగీకరించారన్నారు. ఆదివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమే అని అన్నారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తామని కెసిఆర్ మీటర్లు పెడితే వాటిని కూడా తొలగిస్తామన్నారు. కల్వకుంట్ల, అవినీతి పాలలను అంతమొందిం చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కెసిఆర్ మాటలను ప్రజలునమ్మరని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ చండూరు సభలో అమలు చేయలేని హామిలు ఇచ్చారని, కెసిఆర్ స్పీచ్ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని అన్నారు. సిఎం మాటలు అభద్రతా భావంలో మాట్లాడినట్లు ఉందని, గతంలో మాట్లాడిన మాటలే మళ్లీ మాట్లాడారని అన్నారు. ఆనాడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, మునుగోడులో కెసిఆర్ ముందే ఓటమని అంగీకరించారన్నారు.



సిఎం కెసిఆర్ పార్టీ ఫిరాయింపుల గురించి చెప్తూ నలుగురు ఎమ్మెల్యేలను చూపించారని, సిఎం చూపించిన నలుగురు ఎమ్మెల్యేలతో ముగ్గురు ఏ పార్టీ ఎమ్మెల్యేలో ఒకసారి ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు వేరే పార్టీ నుంచి వచ్చిన వారు కదా అని కెసిఆర్ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులు గురించి మాట్లాడే నైతిక అర్హత కెసిఆర్‌కు లేదని అన్నారు. వివిధ పార్టీల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలను మీరు ఏ విధంగా పార్టీల్లో చేర్చుకున్నారో చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కెసిఆర్ మళ్లీ ఇచ్చారన్నారు. ఈ సారి కూడా నెరవేర్చరని హామీలను చండూరులో కెసిఆర్ ఇచ్చారన్నారు. దేవరకొండ నుంచి గెలిచిన ఏకైన సిపిఐ ఎమ్మెల్యేను టిఆర్‌ఎస్‌లో చేర్చుకోలేదా అంటూప్రశ్నించారు. సిపిఐ, సిపిఎం నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. రాజీనామా చేయించకుండా టిఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారని, టిడిపి, బిఎస్‌పి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, టిడిపి ఎంపి మల్లారెడ్డిని చేర్చుకున్నారన్నారు. రాజీనామాలు చేయించకుండా టిఆర్‌ఎస్‌లో అన్ని పార్టీ నాయకులను చేర్చుకున్నప్పుడు అది పార్టీ ఫిరాయింపులకు రాదా అంటూప్రశ్నించారు.

ఫ్లోరైడ్ నిర్మూలన కోసం కెసిఆర్ చేసిన ఖర్చు కంటే కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసిందన్నారు. కెసిఆర్‌కు దమ్ముంటే ఇది అబద్దమని చెప్పాలన్నారు కెసిఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఫ్లోరైడ్ గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు. మేము రూ.800 కోట్లు ఇచ్చామన్నారు. డిండి ప్రాజెక్టును నేనే పూర్తిచేస్తా అని చెప్పి ఇప్పుడు కేంద్రంపై నెపం పెడుతున్నారన్నారన్నారు. కెసిఆర్ ఎంబి సమావేశానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు డుమ్మాకొట్టారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాకక ఎనిమిది సంవత్సరాలలో మునుగోడులో ప్రాజెక్టుల ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అని ప్రశ్నించారు. ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా వదిలేని వ్యక్తి అన్నారు. ఢిల్లీబ్రోకర్‌లు అంటున్నావు, నీవు కూడా బ్రోకరిజం చేసే చేర్చుకున్నావా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన మాకు లేదని, నీవే ముందు రద్దు చేసుకుని సానుభూతి పొందాలని భావిస్తున్నావన్నారు. నీవైప సానుభూతి, నమ్మకం పోయిందన్నారు. మీ ఎమ్మెల్యేలు మాకెందుకు? వందల కోట్లు పెట్టేంత నీతి మంతులా అన్నారు. అసలు ఎవరు కొనేందుకు వచ్చారు? ఎంత డబ్బు తెచ్చారో తేల్చేందుకు న్యాయస్థానానికి రావు, సిబిఐ రాష్ట్రానికి రాకుండా నిన్నటికి నిన్న జిఓలు తీసి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తి అన్నారు. సిబిఐ రాష్ట్రానికి ఎందుకు రాకూడదో సమాధానం చెప్పాలన్నారు. సిబిఐ, ఈడిలకు కెసిఆర్ ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక పన్నులు వేసి పెట్రోలు అమ్ముతున్న రాష్ట్రం అన్నారు. కెసిఆర్ రాజ్యాంలో బెల్టు షాపుల రాజ్యం నడుస్తుందని, ప్రధాని అయి దేశమంతా బెల్టు షాపులు పెడతావా ప్రశ్నించారు. తొమ్మిది సంవత్సరాలలో మునుగోడుకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కానీ, 15 రోజులలో అమలు చేస్తావా అంటూ ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ఓటమి ఖాయం అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల తరువాత కెసిఆర్ ఫాంహౌజ్‌కు పరిమితం కావడం ఖాయం అన్నారు.

### ప్రభుత్వ అప్రజాస్వామిక విధానంపై

## పోరాడుతూనే ఉంటాం

### పిఎసి సమావేశంలో పవన్

**పవన్‌పై రాజకీయ కుట్ర జరుగుతోందన్న నాదెండ్ల మనోహార్**

**జనసేన రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు**



**విజయవాడ, అక్టోబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అప్రజా స్వామిక విధానాలపై పోరాడుతునే ఉంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. సామాన్యుల హక్కులకు రక్షణ లభిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తాం దన్నారు. రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలు అందరికి సమానమన్నారు. వీటికి భంగం కలిగిస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరు కోదన్నారు. ప్రజలను ఇళ్ల స్థలాలు,కాలనీల పేరుతో వంచించి కనీస వాగ్దానాలను అమలు చేయని జగన్మోహనరెడ్డిని స్థిరంగా ఎదుర్కొంటామన్నారు. ప్రశ్నిస్తే తమ కార్య కర్తలను తప్పుడు కేసులతో పెట్టి భయపెట్టాలని ప్రయత్నిస్తే ప్రభుత్వానికి భంగపాటు తప్పదన్నారు. జనసేన రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆపార్టీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) సమావేశం అధివారం జరిగింది. పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలకు ఆమోదం తెలిపారు. పవన్ విశాఖ పర్యటన సందర్భంగా ఇటీవల చోటు చేసుకున్న పరిస్థితులు,పర్యటనను అడ్డుకునేందుకు అధికార వైకాంగ్రెస్‌పార్టీ చేసిన దాడులు.భయానక పరిస్థితిని ఈ సమావేశం ఖండించింది.

ఆ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. దుశ్చర్యను ఖండిస్తూ పార్టీలకు అతీతంగా సంఘీభావం తెలి పిన కేంద్రమంత్రి మురళీధరన్, టిడిపి అధినేత చంద్ర బాబు, సిపిఐ నేత డాక్టర్ నారాయణ,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి దేవి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు, లోక్‌సత్తా నాయకులు డాక్టర్ జయ ప్రకాష్ నారా యణ, బాజ్జీ, తెలంగాణకు చెందిన పలువురు నేతలు,పౌరసమాజం నుంచి వివిధ సంస్థల ప్రతి నిధులు, మేధావులు ఈ చర్యలు తప్పు పట్టారని సమావేశంలో వెల్లడించారు. వారందరికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానంలో ధన్యవాదాలు తెలిపారు.విశాఖలో 180 మందిపై వివిధ సెక్షన్లతో అక్రమ కేసులు పెట్టారని,వారిలో 28మందిపై హత్యాయత్నం కేసులు పెట్టారని ఈ సమావేశంలో కొందరు నేతలు వివరించారు.వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ధైర్యాన్ని ఇచ్చిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని సమావేశం ఏక గ్రీవంగా ఆమోదించింది.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నియంత పోకడలు చెల్లవ న్నారు. రౌడీలు రాజ్యాలు ఏలకూడదన్నారు.అక్రమ నిర్భంధాలకు జనసేన వెరవదన్నారు.ప్రభుత్వ వైఫల్యాలు తెలుస్తాయని జనవాణి అడ్డుకున్నామన్నారు. అధికారంలో ఉన్నవారు రౌడీలు మాదిరిగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు.తమ పార్టీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.వాటిలో అత్యధిక భాగం ప్రభుత్వం ప్రొసెసింగ్ చేస్తుందన్నారు.పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ జనసేన పార్టీకి జనాదరణ పెరుగుతుందన్నారు. జనసైనికలను ఇబ్బందులు పెట్టేలా ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.విశాఖపట్టణంలో జరిగిన ఘటన రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. కుట్ర పూరితంగా అధికారపార్టీ నాయకులు వ్యవహరించారన్నారు.ఐపిఎస్ అధికారి పవన్ కల్యాణ్ పట్ల వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విరుద్దమన్నారు.హోటల్‌లో చొరబడి మరీ జనసేన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఘటనా స్థలంలో లేనివారిపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.ప్రభుత్వ దాష్టీకాలను జనసేన నాయకులు ఎదర్కొన్న తీరు అభినందనీయమన్నారు.పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నాయకులకు అండగా నిలబడి భరోసా ఇచ్చారన్నారు. న్యాయస్థానంపై ఉన్న నమ్మకం వమ్ముకాలేదన్నారు. పోలీసుల తీరు తప్పుబడుతూ తొమ్మిది మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు.

### టిడిపి, వైఎస్సార్సీ ప్రభుత్వాల

# సిట్ నివేదికలు బహిర్గతం చేయండి

**బిజెపి, జనసేన కలిస్తేనే నిజమైన ప్రత్యామ్నాయం**

**రైల్వేజోన్ సాధనలో వైఎస్సార్సీ చేసిందేమీలేదు**

**కేంద్ర పథకాలకు స్టిక్కర్లు మార్చేస్తున్నారు: సోము వీర్రాజు**



**విశాఖపట్నం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** విశాఖ భూ కుంభకోణాల్లో తెలుగుదేశం, వైయస్సార్సీ పార్టీల నేతల ప్రమేయం ఉందని, ఈ కారణంగానే ఈరెండు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సిట్ నివేది కలను ఆయా ప్రభుత్వాలు బహిర్గతం చేయడం లేదని భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుతో కలిసి సంయుక్తంగా ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం విశాఖలో భూకుంభ కోణాలు తారాస్థాయికి చేరిందన్నారు. కబ్జాదారు లతో ప్రభుత్వంపెద్దలు చేతులు కలిపి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. అందుకు ఉదా హరణ దసపల్లా,రుషికొండ, హయగ్రీవ భూముల బాగోతమే అన్నారు. విశాఖ భూ కుంభకోణాలకు సంబంధించిన సిట్ నివేదికలు తక్షణమే బహిర్గతం చేయాలంటూ తాను ఈనెల 11న రాష్ట్ర గవర్నర్‌కు లేఖరాశామన్నారు. వైఎస్సార్సీ పెద్దల భూకుంభ కోణం సిట్ నివేదికలు ఉందని ఈ కారణంగానే వైఎస్సార్సీ ప్రభుత్వం రెండు ప్రభుత్వాల సిట్ నివేదికలు బహిర్గతం చేయకుండా నాన్చుతోందని ఆరోపించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య పర స్పర ఆరోపణలు తప్పితే ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సెక్షన్ 22ఏ పేరుతో సామాన్యులను నానా ఇబ్బందులు పెడుతున్నారని, ఫలితంగా సుమారు 30వేలకుటుంబాలు అధికారుల వేధింపు లకు గురవుతున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబరు 11న గవర్నర్‌కు లేఖ రాశానని, అక్టోబర్ 19న రాజపత్రాన్ని జారీ చేశారని వివరించారు. 22ఏ అంశాన్ని సమగ్రంగా చర్చించి పరిష్కారం చూప మని తాను రాసిన లేఖలో పేర్కొన్నానని వివరిం చారు. దీంతో ప్రత్యేక కమిటీకి సిఫార్సు చేశారని, రిటైర్డ్ జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ఏడుగురితో ఒక సలహా బృందాన్ని ఏర్పాటుచేస్తారన్నారు. కమిటీని అడ్డం పెట్టుకుని అధికారపక్షం అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపని పడతామని వారు హెచ్చరిం చారు. విశాఖను పరిపాలనా రాజధాని చేస్తామని డబ్బాలు కొడుతున్న వైఎస్సార్సీ ఇప్పటి వరకూ విశాఖకు ఏం చేశారని నిలదీశారు. కేంద్రం ఇచ్చే పథకాలకు వైఎస్సార్సీ స్టిక్కర్లు వేసుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖ రైల్వే జోన్ సాధనకు సంబంధించి వైఎస్సార్సీ చేసిందేమీ లేదని తేల్చిచెప్పారు. విశాఖ రైల్వేజోన్ సాధనకు తమ పార్టీ పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెప్పున్న వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క బిసి నేతకైనా నిజమైన హోదా, స్వాతంత్రం ఉందా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం పేరిట వైసీపీ దగా చేస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజెపి, జనసేన పార్టీలే నని సోమువీర్రాజు, జీవీఎల్ స్పష్టంచేశారు. దీనిపై ప్రధాని కార్యాలయం నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉందన్నారు. విశాఖలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పట్ల ప్రభుత్వ, పోలీసులు వ్యవహా రించిన తీరును ఖండిస్తున్నామన్నారు. విజయ వాడలో పవన్‌ను కలిసి సంఘీభావం ప్రకటించా మనిపేర్కొన్నారు. జరిగినఘటనపై కేంద్రం సీరి యస్‌గా ఉందన్నారు. సరైన సమయంలో చర్యలు ఉంటాయనిస్పష్టంచేశారు. రాష్ట్రంలోఎవరి బొమ్మా శాశ్వతం కాదన్నారు. ఋషికొండను చూస్తే తప్పేంటనిప్రశ్నించారు. నిబంధనలు సక్రమంగా ఉంటే అనుమతించడానికి అడ్డంకి ఏంటన్నారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


**ప్రకటన**

బీడీల తయారీ వ్యయము గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, మాయొక్క బీడీల ధరలను 31.10.2022 నుండి సవరించడం జరుగుచున్నది.

| | |
|---|---|
| 960 బీడీలకు హోల్‌సేల్ ధర -28,800 & 48,000ల ప్యాకింగ్ | రూ.652/- ప్లస్ GST |
| 960 బీడీలకు రీటైల్ ధర | రూ.864/- (GST తో సహా) |
| 24 బీడీల ప్రతీ ప్యాకెట్ | రూ.24/- |

**మంగళూరు గణేష్ బీడీ వర్క్స్**

ప్రధాన కార్యాలయం: వినోభా రోడ్డు, మైసూరు-570005

ఫోన్: 0821-2420241/2427172, ఫ్యాక్స్: 0821-2420788

ఇ-మెయిల్: mgbworks@gmail.com

వార్త


ప్రార్థన ఏ మాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.

-గాంధీజీ

# పుతిన్‌కు ఏకైక మార్గం మోడీ భజన!

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ ప్రతిష్ట ఇపుడు మరింతగా ఇనుమడిస్తోంది. ఒక అగ్రరాజ్యం అధ్యక్షుడు అందులోనూ గత ఏడెనిమిది నెలలుగా ఒక దేశంపై దండయాత్రచేస్తున్న దేశాధ్యక్షుడు భారత ప్రధానిని పొగుడుతూ ప్రసంగించడం అంటే మామూలు విషయం కాదు. మోడీకి పుతిన్ భజన వెనుక పెద్ద వ్యూహామే ఉందని చెప్పవచ్చు. అగ్రరాజ్యాలన్నీ ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. రష్యాపై ఆర్థిక, వాణిజ్య ఇతర అన్నిరకాల అవసరమైన ఆంక్షలన్నింటినీ ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా ఆంక్షలతో సతమతం అవుతున్న ఈ రష్యా దేశం ఇపుడు యూరోపియన్ ఇతర కూటమి దేశాలనుంచి కూడా ఆంక్షలు ఎదుర్కొంటున్నది. ప్రపంచదేశాలకు చమురు సరఫరా నిలిచిపోయింది. ఎగుమతులు నిలిచిపోవడంతో రష్యా ఆర్థికవ్యవస్థ భారీగా క్షీణించింది. రూబుల్ పతనం అంచుకు చేరింది. ఈ తరుణంలో రష్యా నుంచి భారత్ అతి తక్కువధరకే చమురును కొనుగోలుచేయడం, వ్యవసాయరంగానికి అవసరమైన ఎరువుల సరఫరాను మరింత పెంచుకుంది. భారత్‌తో రాయితీ ధరలకే చమురు సరఫరాకు కూడా రష్యా ఒప్పందం చేసుకుంది. అందువల్లనే ఇపుడు భారత్ ఇంధన సంక్షోభం రాకుండా నియంత్రించుకోగలిగింది. ఓపక్క ఆంక్షలున్న దేశాల నుంచి ఎలాంటి దిగుమతులు చేసుకోవద్దని, అలాచేస్తే ఉల్లంఘన కింద పరిగణించి ఆదేశాలపైన చర్యలకు ఉపక్రమించకతప్పదని పదేపదే అమెరికా హెచ్చరిస్తూవచ్చింది. వాస్తవానికి అమెరికా ఆంక్షలను ఇరాన్, రష్యా, ఉత్తరకొరియా వంటి ఆదేశాలు చిరకాలంగా వ్యతిరేకిస్తూనే వస్తున్నాయి. భారత్ మాత్రం ఎలాంటి జంకుబొంకు లేకుండా రష్యానుంచి రక్షణరంగ సామగ్రిని కొనుగోలు చేయడంతోపాటు ముడిచమురు దిగుమతి, వ్యవసాయ ఎరువుల దిగుమతులను నిరాఘాటంగా కొనసాగించింది. అదే అంశం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విపరీతంగా ఆకర్షించినట్లుంది. దీనికితోడు ఐక్యరాజ్యసమితిలోకానీ, భద్రతా మండలిలో కానీ, మానవహక్కుల కమిటీలోకానీ రష్యాకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అన్ని తీర్మానాల ఓటింగ్‌కు కూడా భారత్ గైర్హాజరయింది. వీటిపై తటస్థ వైఖరినే అవలంభించింది. సమితి కీలక తీర్మానాల్లో భారత్ దూరంగా ఉండటంపైనే రష్యాకు ఎంతో అనుకూలంగా మారింది. అందువల్లనే భారత్‌తో దౌత్య, వాణిజ్యసంబంధాలను పుతిన్ తన కాలంలో మరింతపెంచుకుంటూ వచ్చారు. అంతేకాకుండా ప్రపంచదేశాల్లో ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యాఅంటేనే కొంతమేర వ్యతిరేకత పెరిగింది. ప్రత్యేకించి యూరోపియన్, ఉత్తర దక్షిణ అమెరికా, కొన్ని ఆసియా దేశాల్లోను రష్యా అంటే తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నాయి. తమ దేశ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటంతోపాటు ఇతర దేశాలతో ఉన్న సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు కూడా పుతిన్ మోడీపై చేసిన ప్రశంసలు కొంత ఆయనకు ఊతం ఇస్తాయన్న వ్యూహం కావచ్చని పరిశీలకుల అభిప్రాయం. భారత వ్యసాయ రంగానికి అవసరమయ్యే ఎరువులను 7.6 రెట్లు పెంచినట్లు వెల్లడించారు. అయితే ఇతర ప్రపంచదేశాలకు భారత్ కంటగింపుగా మారకుండా యుద్ధాన్ని విరమించాలని, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, మధ్యవర్తిత్వానికి ముందుకు రావాలని కూడా పుతిన్‌కు స్పష్టంచేసింది. భారతప్రధాని మోడీ షాంఘై సదస్సు సందర్భంగా పుతిన్‌తో భేటీ అయి చేసిన విజ్ఞప్తికి కూడా రష్యా అధ్యక్షుడు ఎంతో సానుకూలంగా స్పందించారు. ఈ విషమ పరిస్థితికి సత్వరమే ముగింపు చెపుతామని పుతిన్ చెప్పిన యుద్ధకాండ ఎక్కడా ఆగలేదు. సరికదా ఇపుడు దర్టీబాంబు, అణుప్రమాదం ముప్పు వంటి హెచ్చరికలతో ఉక్రెయిన్‌పైనా పశ్చిమదేశాలపైన రష్యా మరింత విరుచుకుపడుతోంది. ఇవన్నీ పక్కనపెడితే భారతప్రధాని మోడీని పుతిన్‌ప్రత్యేకించి ప్రశంసించడం వెనుక పెద్ద వ్యూహామే ఉందని పరిశీలకుల అభిప్రాయం. మోడీ అనుసరించిన స్వతంత్ర విదేశాంగ విధానం ఎంతో మేలు అని కొనియాడారు. ఇదే విధానాన్ని అటు పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కూడా ప్రశంసించిన సంగతి తెలిసిందే. అదే దారిలో పుతిన్‌కూడా మోడీ నిజమైన దేశభక్తుడని, మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా నైతికంగా ఆదేశానికి వెన్నుదన్నుగా నిలిచిందని, భవిష్యత్తు అంతా ఇక భారత్‌దేనని, ప్రజాస్వామ్యదేశంగా భారత్ ఎంతో గర్వించాల్సిన తరుణమిది అంటూ పుతిన్ మోడీని ఆకాశానికి ఎత్తేసారు. ఉక్రెయిన్‌పై దండయాత్రతో ప్రపంచదేశాలకు శత్రువుగాను, ఆధునిక నియంతగాను పరిగణింపబడుతున్న పుతిన్ భారత్‌ను మచ్చిక చేసుకోవడం ద్వారా ఆ అపప్రదను తొలగించుకోవాలని చూస్తున్నట్లు ఈ ప్రశంసలు వెనుక అంతరార్థంగా చెప్పుకోవచ్చు. అందుకే తనకు అందివచ్చిన అవకాశాలన్నింటినీ భారత్‌తో సానుకూలం చేసుకునేందుకే ప్రయత్నిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే భారత్‌కూడా ఐక్యరాజ్యసమితి ఇతర అంతర్జాతీయ వేదికలపై రష్యాగురించి కానీ అటు పుతిన్ గురించి కానీ ఎక్కడా ప్రతికూల వ్యాఖ్యలు చేయకుండా తటస్థ వైఖరితో ముందుకుసాగుతోంది. ఇందుకు రెండు దేశాలమధ్య ఉన్న దౌత్యవాణిజ్య సంబంధాలేననిచెప్పాలి. మొత్తంగా చూస్తే భారతప్రధాని మోడీని ప్రశంసలతో ముంచెత్తడం వెనుక భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, ప్రపంచదేశాల్లో మోడీకి పెరుగుతున్న ప్రతిష్టతోపాటు మోడీ సాయంతో తనకు వస్తున్న వ్యతిరేకతను కొంత మేరకయినా తగ్గించుకోవచ్చన్న భావనతోనే పుతిన్ కొత్త విధానానికి తెరతీసారు. అందులోభాగమే మోడీని ప్రశంసలతో ముంచెత్తడమని నిస్సందేహంగా చెప్పవచ్చు.

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.



ఆదిశంకరాచార్యులు

## ప్రజావాక్కు



### మహిళా కమిషనా? వైసిపి కమిషనా?

వైసిపి అధికారంచేపట్టిన తర్వాతఅభం, శుభం తెలియని చిన్నారులు, విద్యార్థినులు, యువతులు, వివాహితులు, వృద్ధ మహిళలపై మానభంగాలు, అరాచకాలుఎన్నో జరిగాయి. అమాత్యులైన అవంతి, అంబటి ధర్మాన ఆడియోలు, లోక్‌సభ సభ్యుడు మాధవ్ నగ్నవీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రపంచాన్ని చుట్టుముట్టాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణిని శాసనసభలో కించపరిచిన సంఘటనలు జరిగినప్పుడు మహిళా కమిషన్ ఈ రాష్ట్రంలో ఎక్కడ ఉందో తెలియదు. ఇటీవల జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విడాకులు తీసుకుని పెళ్లిళ్లుచేసుకున్నందున మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని, మహిళల జీవితాలకు భద్రత లేదని నోటీసు జారీ చేయడం ఇదిమహిళా కమిషనా, వైసిపి కమిషనోఅర్థంకావడం లేదు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### మద్యనిషేధాన్ని అమలు చేయాలి

అందనిద్రాక్ష పుల్లన. ఈ నానుడి మద్యానికి కూడా మనం అన్వయించుకోవచ్చు. ఎందుకంటే మద్యం అందుబాటులో లేనినాడు మనిషి దానిని గురించిన ఆలోచనకే పోడు అని చెప్పవచ్చు. బీహారు ప్రభుత్వం గత ఆరుసంవత్సరాలుగా మద్యనిషేధాన్ని అమలు పరుస్తుందన్న విషయాన్ని ఇప్పుడు ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. అక్కడ మద్యనిషేధం అమలైన తొలినాళ్లలో అక్కడి ప్రజలు కొద్దిగా ఇబ్బందికిగురైన తర్వాత ప్రభుత్వనిర్ణయాన్ని స్వాగతించి, గౌరవించి, సహకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఫలితంగా అక్కడి సమాజంలో స్పష్టమైన మార్పు పొడచూపింది. సమాజంలో శాంతి చిగురించింది. నేరాలు తగ్గుముఖం పట్టాయి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలు స్పష్టీకరిస్తున్నాయి. అంటే అది ఆ ప్రభుత్వం సాధించిన ఘనవిజయమనే చెప్పక తప్పదు.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### కాగితాల్లోనే విద్యార్థుల భవిష్యత్ !

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సామర్థ్యాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాగితాలకే పరిమితమైపోయి ఎటువంటి సత్ఫలితాలనివ్వకపోవడం ఆందోళనకరం. కరోనా నేపథ్యంలో వరుసగా రెండేళ్లు స్కూళ్లుమూత, ఆన్‌లైన్ బోధనలతో విద్యార్థులకు శక్తి సామర్థ్యాలు బాగా తగ్గాయి. ప్రైమరీ విద్యార్థులు బేసిక్స్ కూడా మరిచిపోవడంతో వారిని గాడినపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశిక్షణా తరగతులు ప్రారంభించింది. టీచర్లకు శిక్షణ పూర్తి చేసినా ఎలాంటిమంచి ప్రభావం కనబడడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గ్రామపంచాయతీలకు అధికారాలు ఏవి?

రాష్ట్రంలోస్థానికసంస్థలకు ఎన్నికలుజరిగి20మాసాలు అయినా, రాష్ట్ర ప్రభుత్వం ఆయా సంస్థలకు నిధులు, అధికారాలు బదలాయించకపోగా కేంద్రంఇచ్చిన నిధులను కూడా వారి ప్రమేయం లేకుండా ఇతర అవసరాలకు మళ్లించడం కేంద్ర నిబంధనలు, పంచాయతీరాజ్ చట్టాన్ని ఉల్లంఘించడమే! కేంద్రం తానిస్తున్న నిధులకు ప్రత్యేక ఖాతాలు తెరిచి ఆయా సంస్థలకు నిధులు నేరుగా బదలాయించే ప్రక్రియ కూడా అటకెక్కించారు. కేంద్రమంత్రులుపూర్తిగా బ్యూరోక్రాట్ల మీదఆధారపడి, వ్యవస్థల సక్రమ నిర్వహణ అజమాయిషీపై పట్టు కోల్పోయారు. కేంద్రంలోపాలన నిర్వహణ అంతా ప్రధానమంత్రి కార్యాలయాలలో కేంద్రీకృతం అవ్వడం మరోజాడ్యం. కేంద్ర పాలన నుంచి గ్రామ పాలన వరకు ఏ వ్యవస్థ కూడా సమర్థవంతంగా పనిచేయని దుస్థితి నెలకొంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కష్టేఫలి

ప్రతి ఒక్కరు ఈ కష్టేఫలి అనే మాటను గుర్తుపెట్టుకోవాలి. ఆ తరువాత పని చేయడం మొదలు పెట్టాలి. మొదలు పెట్టిన పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకూడదు. తమ మాటలతో చేతలతో ఎవరైనా నిరుత్సాహపరుస్తున్నా పట్టించుకోకూడదు. పట్టిన పట్టు వీడకూడదు. దృఢ సంకల్పంతో తన పనిని చేసుకుంటూపోవాలి. అనుకున్నది సాధించాలి. అదృష్టంపై ఆధారపడకూడదు. దేవుడిపై భారం వేసి ఊరుకోకూడదు. ఎన్నో ఏళ్ల నాయకులు కష్టపడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఒకటి నుంచి డిగ్రీవరకు చదివితేనే విద్యార్థులు జీవితంలో స్థిరపడగలుగుతారు. వందలువేలసంవత్సరాలు ఘోరతపస్సు చేసిన తర్వాతే భక్తులకు దేవుడు ప్రత్యక్షమవుతాడు. కష్టపడితేనే ఎవరైనా, ఏదైనా సాధించగలుగుతారు. అంతేకానీ గాలిలో దీపం పెట్టి దేవుడా నీవే దిక్కు అంటే ఫలితం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### ఓటరు ఏం చేయనున్నాడో!

తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని తమ పార్టీ గురించి బిజెపినాయకులు గొప్పగాచెప్పుకుంటున్నారు. రేడియో అయితే తెలంగాణలోనూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయబడుతున్నాయి. బిజెపిపాలిత రాష్ట్రాలకు మిన్నగా కెసిఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. ఈ పథకాలే తమ పార్టీని మునుగోడు ఉప ఎన్నికలో గెలిపిస్తాయని టిఆర్ఎస్ నాయకులు నమ్ముతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమాచార గోప్యతకు భద్రత ఏది?

**తుపాకీలు, ఫిరంగులు వంటి మారణాయుధాలను కనుగొని వాటిసహాయంతో సాహసయాత్రలు మొదలుపెట్టి, పొరుగుదేశాలపై దండయాత్రలు చేస్తూ ప్రపంచంమొత్తంపై ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి నేటికీ కొనసాగుతూనేఉంది. కాకపోతే నేడు మారణాయుధాలు తమ భౌతికరూపం మార్చుకుని సామాజిక మాధ్యమాలుగా అవతారం దాల్చాయి. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని తమ కబంధహస్తాల్లో ఉంచుకుని నేడుప్రపంచంపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. దశాబ్దకాలంగా అంతర్జాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది.**

అలేఖ్య

నేటి అంతర్జాల యుగంలో ప్రతి ఒక్కరు విభిన్న పార్శ్వాలతో జీవించాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఒకప్పుడు మనిషి భౌతిక జీవనంతో పాటు ఆధ్యాత్మిక జీవితానికి కూడా విలువనిచ్చేవాడు. మనిషి బతకడానికి భౌతిక జీవనంఎంత అవసరమో, అదేవిధంగా ప్రశాంతమైన జీవనం కోసం ఆధ్యాత్మిక జీవితం కూడా అంతే అవసరం. కానీ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో భౌతిక జీవనం కన్నా, డిజిటల్ జీవనానికే మనిషి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. మన డిజిటల్ జీవితాల నుండి సమాచారాన్ని సేకరించి మనల్నే శాసించే స్థాయికి నేడు బహుళ జాతి సంస్థలు చేరుకున్నాయి. వాటి కనుసన్నల్లోనే మన జీవితాలు ప్రస్తుతం గడుస్తున్నాయనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఏ దేశమైనా ఆ దేశంలో నివసించే పౌరుల సమాచారాన్ని గోప్యంగా ఉంచటం ఆ దేశ ప్రభుత్వాలవిధి. కానీ నేటి అంతర్జాల యుగంలో అనేక సుదూర ప్రదేశాలకు చెందిన వ్యక్తులు అంతర్జాలం అల్లిన సాలెగూళ్లలో సహజీవనం చేస్తున్నప్పుడు వారి సమాచారం మొత్తాన్ని గోప్యంగా ఉంచడం సాధ్యమయ్యే పనికాదు. ప్రపంచంలో అంతర్జాలం ద్వారా ప్రతి ఒక్కరం ఒకరికొకరం అభౌతికంగా సంబంధాలు కలిగివున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఏ ఒక్కరి సమాచారం కూడా సురక్షితంగా ఉంటుందనుకోవటం మన అమాయకత్వమే. సమాచారం మొత్తం నేడు డిజిటల్ రూపాంతరం చెందడంతో, ఈ డిజిటల్ సమాచారంపై పెత్తనం కోసం నేడు ప్రపంచంలో తీవ్రమైన పోటీ వాతావరణం నెలకొన్నది. ఇటువంటి అనైతిక పోటీ వాతావరణంలో సమాచారంపై పట్టు సాధించాలనే ఆత్రుతలో ఎవరికి వాళ్లు అనైతిక ధోరణులు అవలంబిస్తూ గోప్యంగా ఉండాల్సిన వ్యక్తుల సమాచారాన్ని బహిరంగ మార్కెట్లలో అమ్మకానికి పెడుతున్నారు. వికీపీడియా ప్రకారం ఫేస్ బుక్కుల్లో సభ్యత్వంగల వాళ్లందర్నీ ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచంలోనే అతిపెద్ద జనాభాగల దేశంగా అది ముందు వరుసలో ఉంటుంది. వాస్తవానికి ఫేస్‌బుక్ ఒక భౌతిక ప్రపంచం కానప్పటికీ అమెరికాకు చెందిన ఈ కార్పొరేట్ సంస్థ మన దేశంలోని 240 మిలియన్లకు చెందిన ప్రజల వ్యక్తిగత సమాచారం కలిగి ఉంది. కేవలం వ్యక్తిగత సమాచారం మాత్రమే కాకుండా మన అలవాట్లు, మన ప్రవర్తన, మన దినచర్యలు మొదలయినవన్నీ ప్రయివేటు సమాచారాన్ని ఇది నిరంతరం నిక్షిప్తంచేస్తుంది. సామాజిక మాధ్యమాలు ఏ దేశ నిర్ణయాలనైనా తేలికగా ప్రభావితం చేయొచ్చు. మన దేశ ప్రజల గురించి ఇంతటి ప్రభావితమైన సమాచారం గల సామాజిక మాధ్యమలు నేడు మన ప్రజాస్వామ్య వ్యవస్థలపై వినియోగదారుల నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ఉంటుంది అనుకోవడం మన పొరపాటు. నేడు మనం ఏం తినాలి, ఏ బట్ట కట్టాలో, ఏ వస్తువు కొనుగోలు చేయాలో, ప్రతిఎంపికపై సామాజిక మాధ్యమాల ప్రభావంఉందంటే అందులో ఏమాత్రం అసత్యం లేదు. గతంలో బ్రిటిష్‌వారు, ఫ్రెంచ్‌వారు, పోర్చుగీసువారు అందరూ సుదూర దేశాలపై దండయాత్రలు చేసినవారే. సముద్రాలను అన్వేషించడానికి ఉత్సాహంతో బయలుదేరిన యాత్రలు పొరుగు దేశాలపై దండయాత్రలుగా మారిపోయాయి. తమ సాహస యాత్రలను మొదట వ్యాపారంగా మార్చుకుని తదనంతరం పొరుగు దేశాలను తమ వలస రాజ్యాలుగా చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు వీరు. వ్యాపారం పేరుతో అడుగు పెట్టిన వీళ్లు ఆ దేశాలపై పూర్తి ఆధిపత్యం సాధించి ఆదేశ ప్రజలను తమ బానిసలుగా మార్చుకున్నారు. తుపాకీలు, ఫిరంగులు వంటి మారణాయుధాలను కనుగొని వాటి సహాయంతో సాహసయాత్రలు మొదలు పెట్టి, పొరుగు దేశాలపై దండయాత్రలుచేస్తూ ప్రపంచం మొత్తంపై ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి నేటికీ కొనసాగుతూనే ఉంది. కాకపోతే నేడు మారణాయుధాలు తమ భౌతికరూపం మార్చుకుని సామాజిక మాధ్యమాలుగా అవతారం దాల్చాయి. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని తమ కబంధ హస్తాల్లో ఉంచుకుని నేడు ప్రపంచంపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. దశాబ్ద కాలంగా అంతర్జాల




వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. వెబ్ 2.0 నుండి వెబ్ 4.0 వరకు ప్రతి ఒక్కరికి అందుతున్న అనేక రకాలైన అంతర్జాల ఉపయోగాల వల్ల ప్రపంచంతో మమేకం కావ దానికి అవకాశం ఏర్పడింది. ఒక్క మీటనొక్కి మనం ప్రపంచంలో ఏ మూల ఉన్న వస్తువునైనా నిమిషాలలో కొనుగోలుచేయగల అవకాశం ఏర్పడింది. మార్గం తెలియని సుదూర గమ్యాలను సైతం గూగుల్ మ్యాప్ ద్వారా మనం చేరుకోగలుగుతున్నాం. మనకు ఇష్టమైన వస్తువులు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా నేడు మనచేతిలోకి తెచ్చుకోగలుగుతున్నాం. కానీ వీటిని సాధించడానికి మన వ్యక్తిగత సమాచారాన్ని పణంగాపెడుతున్నాం అనే విషయాన్ని మాత్రం మర్చిపోతున్నాం. అంతర్జాలం కేవలం ఒక సాలె గూడే కాదు అది ఒక విష వలయం అనే విషయాన్ని కూడా మనం గుర్తెరగాలి. నేడు మన సమాచారం మొత్తాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని నియంత్రిస్తూ అవసరమైతే ప్రపంచానికి దానిని అమ్మేయటానికి కూడా నేడు అనేక విదేశాలకు చెందిన కార్పొరేట్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయనటంలో ఏ సందేహం లేదు. ఈ సమాచారం మీద గుత్తాధిపత్యం సాధించడంతో ప్రపంచాన్ని శాసించాలని కార్పొరేట్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఒక రకంగా ఈ కార్పొరేట్ సంస్థలన్నీ సమాచార చోరులు అని మనం పరిగణించవచ్చు. చోరులకి ఎటువంటి నైతికత విలువలు, నియమ నిబంధనలు ఉంటాయనుకోవటం మన పొరపాటు అవుతుంది. నేడు దేశభద్రతను శాసించేది సరిహద్దులు కావు, సమాచారంపై నియంత్రణ నేడు ఏ దేశాన్ని అయినా శక్తిమంతంగా మారుస్తుంది. ఎవరైతే తమ వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని మరొకరికి అప్పగి స్తారో వాళ్లు వేరొకరికి బానిసలుగా మారుతారు అనటానికి సాక్ష్యంనేడు మనసమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలు. ఎంతో మంది ఆడపిల్లలు ఈ అంతర్జాల విష వలయంలో చిక్కుకుని అపరిచిత వ్యక్తులతో సావాసం చేస్తూ తమ వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని వారికి అప్పగించి చివరికి వారి చేతుల్లో లైంగిక దోపి డీలకు గురై ఆత్మహత్యలు చేసుకున్న దుంతాలు నేడు మనందరికీ విదితమే. దురాశతో డబ్బు సంపాదించాలని అంతర్జాలంలోని ఆన్‌లైన్ వ్యాపార సంస్థల(600) చేతుల్లో మోసపోయి తమ వ్యక్తిగత సమాచారం మొత్తం వారికి అప్పగించి నిలువుదోపిడీకి గురవుతున్నవాళ్లు ఎంతో మందిని చూస్తున్నాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 2562 మంది లోన్‌యాప్‌ల వల్ల మోసపోయి న్యాయం కోసం పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. నేడు మన దేశంలో ఎక్కువ శాతం మంది(1007 మిలియన్లు) వినియోగిస్తున్నది విదేశీ స్మార్ట్ ఫోన్లను మాత్రమే. వీటి ద్వారా తమ సమాచారం మొత్తం విదేశీ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతుందని గ్రహించడం లేదు ఎక్కువ మంది. విదేశాలకు చెందిన అంతర్జాలంలోని లోన్ యాప్ సంస్థలు మన దేశంలోనే ఎక్కువమంది జేబులకు చిల్లులు పెడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇదేగనుక కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం విదేశాల గుప్పెట్లోకి వెళ్లిపోయే ప్రమాదం లేకపోలేదు. మరొకసారి విదేశీ వస్తు బహిష్కరణ నినా దంతో ముందుకు వెళితేగానీ ఈ పెనుప్రమాదం నుండి మనం బయట పడలేం. ఇప్పటికే మన ప్రభుత్వం ఆహారం, వస్తువులు, వ్యాక్సిన్లు, రక్షణ యంత్రాలు వంటి వాటిపై స్వావలంబన సాధిం చాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుంది. మరోసారి మన దేశం వలస రాజ్యాంగా మారకుండా ఉండాలి అంటే డిజిటల్‌రంగంలో కూడా స్వావలంబన సాధించాల్సిన అవసరంఉంది. మన సమగ్రత మన సార్వభౌమత్వం నేడు మన సమాచారాన్ని కాపాడుకోవడంలోనే నెలకొని ఉన్నదని అందరం గ్రహించాలి. డిజిటల్ స్వావలంబన కోసం అందరం నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా అందరం వీటి మత్తులో, ఇవిఅల్లిన సాలెగూళ్లలో చిక్కు బడిపోయి ఉన్నాం. ఇప్పుడు వీటినుండి మనం బయట పడగల మా, ఇవి లేకుండా మనంజీవించగలమా అనిప్రతిఒక్కరికీ సందేహంరావచ్చు. స్వాతంత్ర్యం కోసం గాంధీ మహాత్ముడు ఏ విధంగా అయితే స్థిత ప్రజ్ఞతతో నిబ్బతతో పరాయి పాలకులను పారదోలాడు.. అదే నిబద్ధతతో నిగ్రహంతో మనం ఈ విదేశీ డిజిటల్ విషవలయంలో నుండి బయట పడాల్సిన అవసరంఉంది. ప్రపంచవ్యాప్తంగా మన భారతీయుల కన్నా మేధావులైన వాళ్లు ఎవరూ లేరు. ఏ దేశంలో చూసినా మన భారతీయుల ఆవిష్కరణలే ఎక్కువగా కనబడుతుంటాయి. కానీ దురదృష్టవశాత్తు ఆవిష్కరణలు మనదేశంలో కాకుండా విదేశీ గడ్డలపై కాలు మోపిన తర్వాతే జరుగుతున్నాయి. ●

# ఐక్యభారత్‌కు ఊపిరులూదిన 'ఉక్కు మనిషి'

మునిగంటి శతృఘ్నచారి

పటేల్ గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్‌లో 1875 అక్టోబరు 31న లాడ్‌లాపటేల్ వేరీబాయిలకు నాలుగోవ సంతానంగా జన్మించారు. మెట్రిక్యులేషన్ తరువాత, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణుడై, 1910లో లండన్ వెళ్లి మిడిలేటన్‌లో బారిస్టర్ చదువుకొని, 1913 తిరిగి మనదేశానికి వచ్చి అహ్మదాబాద్‌లో న్యాయవృత్తిచేస్తూ అనతికాలంలోనే పేరు, డబ్బు సంపాదించారు. గాంధీజీ స్వాతంత్ర్యపోరాటం, దాని అవశ్యకత గురించి తెలుసుకొని వృత్తిని, సంపాదనను వదులుకొని స్వాతంత్ర్య పోరాటంలో దూకారు. 1930లో ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా నాలుగుసార్లు పటేల్ కారాగార జీవితాన్నిగడిపారు. 1947 ఆగస్టు 15నాడు మనకు స్వాతంత్ర్యం లభించింది. గాంధీజీ ఆదేశానుసారం 15 ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు నాయకున్ని (ప్రధానిని)ఎన్నుకోవడానికి సమావేశమైనారు. 12 పి.సి.సి.లు పటేల్‌ను ఎన్నుకోగా, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ వాళ్లు వాళ్ల ప్రాంతీయ నాయకుల్ని సూచించారు. ఒక్క పి.సి.సి కూడా నెహ్రూను ఎన్నుకోలేదు. ఈ తీర్మాణాన్ని నెహ్రూ తీవ్రంగా వ్యతిరేకించారు. గాంధీజీ ఆదేశానుసారం నెహ్రూ ప్రధానిగా, పటేల్ ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ప్రమాణం చేశారు. పటేల్ తన పదవిని త్యాగం చేశారని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం లభించే నాటికి 554 సంస్థానాలుండేవి. పటేల్ చొరవతో, పట్టుదలతో శక్తియుక్తులతో భారతదేశంలో కలిసిపోయాయి. ఓ మూడు తప్ప. ఒకటి జమ్మూకాశ్మీర్, రెండు ఇప్పుడు తెలంగాణ అని పిలువబడుతున్న నైజాం, మూడు గుజరాత్ రాష్ట్రంలోని జునాఘడ్. జమ్మూకాశ్మీరులోని ముస్లిం ఛాందసవాదులు జిన్నా ప్రోద్బలంతో 'మేం భారత్‌లో కలవాలంటే మాకు స్వయం ప్రతిపత్తి ఉండాలి, కేంద్రం పెత్తనం, అదుపు మాపై ఉండకూడదు' అని ప్రకటించారు. ఇక నిజాం 'మేము పాకిస్థాన్‌లోనైనా కలుస్తాంకానీ భారత్‌లో ఎట్టి పరిస్థితులలో కలువమని' ప్రకటించారు. నిజాం అండదండలతో జునాఘడ్ నవాబు కూడా పాకిస్థాన్‌లో కలుస్తాం కానీ భారత్‌లో కలువమని ప్రకటించాడు. ఇటువంటి పరిస్థితిలో ఏం చేయాలో అర్థంకాలేదు. స్వాతంత్ర్యం లభించిన సంతోషం లేకుండా పోయింది. జయప్రకాశ్ నారాయణ లాంటి పెద్దలు, మేధావులు ఈమూడింటిని కూడా కలిపేబాధ్యత పటేల్‌కు అప్పచెప్పండి, అవసరం అనుకుంటే సాయుధదళాల సహాయంతో కలిపే శక్తిసామర్థ్యాలు ఆయనకే ఉన్నాయని కేంద్రానికి సూచించారు. కాని నెహ్రూ ఒప్పుకోలేదు. జమ్మూకాశ్మీర్ తన తాతలతండ్రుల రాష్ట్రం కనుక తను విలీనం చేసే బాధ్యత తీసుకుంటానని, గుజరాత్ పటేల్ రాష్ట్రం కనుక జునాఘడ్‌ను ఆయన తీసుకుంటాడు, ఇక మిగిలిన నైజాం విషయం మనం పట్టించుకోకూడదు అని నెహ్రూ తేల్చిచెప్పారు. గాంధీజీ కూడా సరే అనడంతో ఇక ఎవ్వరికి ఇష్టంలేకపోయినా ఏమీ అనలేకపోయారు. జునాఘడ్‌లో 80శాతం ముస్లింలు, 20 శాతం మాత్రమే హిందువులు ఉన్నాకూడా ఎటువంటి షరతులు లేకుండా పటేల్ వారం రోజులలో విలీనం చేశారు. ఇక జమ్మూకాశ్మీర్ ముస్లిం ఛాందస వాదుల కోరిక మేరకే నెహ్రూ 370 ఆర్టికల్‌తో విలీనం చేశారు. మోడీ ప్రభుత్వం ధైర్యసహసాలతో 370 ఆర్టికల్‌ను 2019లో రద్దు చేసింది. ఇక మిగిలింది నైజాం ఏరియా. నిజాంకు సైన్యాధికారి కాశీంరజ్వికి, సైనికులు రజాకార్లకు పట్టపగ్గాలు లేకుండాపోయాయి. నాలుగు విధాలుగా తెలంగాణ నష్టపోతూ వచ్చింది. వయసులో ఉన్న హిందూ మహిళలను చెరిచారు. జరుగుతున్న అత్యాచారాల గురించి హైదరాబాదులో ఉన్న వందేమాతరం రామచంద్రరావు, వెంకటరామిరెడ్డి లాంటి పెద్దలకు తెలియచేయడం, వాళ్లు ఢిల్లీలో ఉన్న పటేల్‌కు చెప్పడం, పటేల్‌వెళ్లి ప్రధాని నెహ్రూకు చెప్పడం, నెహ్రూ మనకు అనవసరం అని అనడం పరిపాటి అయిపోయింది. ఆరోజు 15 సెప్టెంబరు సూర్యాపేట సమీపంలోని సోమారం అనే గ్రామంలో ఓ 25 మంది హిందూ మహిళలను కాశీంరజ్వి, వారి అనుచరులు రజాకార్లు వివస్త్రలు చేసి, చేసి బతుకమ్మ ఆడించారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లోని పెద్ద మనుషులు 16 ఉదయం పటేల్‌కు తెలియచేశారు. పటేల్ రష్యాకు బయలుదేరుటకు సిద్ధమవుతున్నాడు. అప్పుడు పటేల్ ఓ గొప్ప సమయస్ఫూరిని ప్రదర్శించారు. పటేల్ నెహ్రూ దగ్గరకువెళ్లి నాకు గుండెలో నొప్పిఉంది. రష్యా వెళ్లలేనని చెప్పి నెహ్రూనురష్యావిమానం ఎక్కించి భారత సైన్యాన్ని నాలుగువైపుల నుంచి హైదరాబాద్ చుట్టుముట్టు మని ఆజ్ఞాపించి తాను హైదరాబాద్‌కు బయలుదేరి 17 ఉదయం నైజాంను అరెస్టు చేసి తెలంగాణను భారత్‌లో విలీనం చేశారుపటేల్. ఇంతటి ప్రతిభాపాటవాలు దృఢసంకల్పం, సమయస్ఫూర్తి ప్రదర్శించి వల్లనే నైజాం విరియా భారత్‌లో కలిసింది. ఏదిఏమైనా ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో హిందువుల ఉనికికి ప్రమాదం లేకుండా ఉన్నదంటే అది పటేల్ పుణ్యమే. ●



సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి.సంఘం, తెలంగాణ)

# పార్టీ పేరు షర్మిలకు లాభిస్తుందా?

రమాప్రసాద్ ఆదిభట్ల

పార్టీపేరు ఏ రాజకీయ పార్టీకైనా ఆ పార్టీ ఎదుగుదలలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. పార్టీ ప్రజల ఆమోదాన్ని పొందడానికి, ఆ పార్టీ పేరు ఎంతో కొంత సహాయపడవచ్చు. పార్టీ పేరు బలమైన సెంటిమెంట్‌తో ఉన్నదైతే, ఆ అంశం ఆ పార్టీకి ఎంతో కొంత మంచి చేయవచ్చు. ప్రజల మనోభావాలకు, భావావేశాలకు అనుగుణంగా, ఏ రాజకీయ పార్టీకైనా పేరు ఉండాలి. అప్పుడా అంశం పార్టీకి కలిసొచ్చే అంశం అవుతుంది. అప్పుడా పార్టీ ప్రజల అభిమానాన్ని చూరగొని, రాజకీయ యవనిక మీద ఆ పార్టీ కలకాలం నిలబడేందుకు ఊతమిస్తుంది. 1982లో శ్రీ.శే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఇదేం పేరు అని పెదవి విరిచిన వారులేకపోలేదు. ప్రజల్లోకి పోయేలా పార్టీ పేరు లేదనే భాష్యాలు కూడా కొందరు చేసేరు. తర్వాత కాలంలో ఎన్టీఆర్ తీసుకున్న తెలుగు 'ఆత్మగౌరవ' నినాదం కారణంగా, తెలుగుదేశం పార్టీ ఎవరి అంచనాలకూ అందనంత, బ్లాక్ బాస్టర్ బంపర్ హిట్టయింది. కనీవిని ఎరుగని రీతిన తొమ్మిది నెలల కాలంలో ఎన్టీఆర్ అధికారాన్ని చేపట్టడానికి పార్టీపేరు కొంత మేర తోడ్పడింది. చరిత్ర సృష్టిచేందుకు సహాయపడింది. కాబట్టి సిద్ధాంతాలు, ప్రణాళికలు, లక్ష్యాలు గమ్యాలు ఏర్పరచుకునేటందుకు పార్టీ పేరు కూడా ఎంతో కొంత అవకాశం ఇచ్చేదిగా ఉండాలి. జెండా, ఎజెండా ఎత్తుగడలు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విధానాలకు అనుగుణంగా పార్టీపేరు ఉంటే, పార్టీపేరు పార్టీకి ఎసెట్ అవుతుంది. పార్టీ విజయానికి పార్టీ పేరు పరోక్షంగా దోహదపడుతుంది. అందుకు భిన్నంగా విరుద్ధంగా ఉంటే ప్రతికూల ప్రభావం కూడా పార్టీ మనుగడ మీద భారీగానే ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ షర్మిల, తెలంగాణాలో స్థాపించిన పార్టీ పేరు వైఎస్సార్ తెలంగాణ పార్టీ. పొట్టిగా వైఎస్సార్‌టిపి. పార్టీ ఎదగడానికి ఈ పేరు అనుకూలంగా ఉంటుందా? వైఎస్సార్‌టిపి అనే పేరు షర్మిల రాజకీయ జీవితానికి లాభం చేకూర్చే అంశం అవుతుందా? అన్ని ప్రశ్నించుకుంటే, సమాధానాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. వైఎస్సార్ సమైఖ్యవాది. వైఎస్సార్ బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగేది కాదనేది అందరూ ఔననే నిజం. రెండు తెలుగురాష్ట్రాలలోను మెజార్టీప్రజల భావన సుమారుగా ఇదే. తేడా ఏంటంటే ఓ రాష్ట్రంలో ఈ అభిప్రాయం పాజిటివ్‌గా ఉంటే, రెండోరాష్ట్రంలో ఈ భావం నెగెటివ్‌గా ప్రజలలో పాతుకుపోయింది. రాష్ట్ర విభజనను వైఎస్సార్ గట్టిగా వ్యతిరేకించేరు. ప్రత్యేక తెలంగాణను ఏ సందర్భంలోనూ, ఏవిధంగానూ సమర్థించలేదు వైఎస్సార్ అలాంటి వైఎస్సార్‌ను తెలంగాణకు కలిపి వైఎస్సార్ తెలంగాణ అనడం ఏమాత్రం ఔచిత్యం? పైగా వైఎస్సార్ తెలంగాణ అనగానే వైఎస్సార్ ఆంధ్రా అనేది స్ఫురించదా? ఫలితంగా ఆంధ్రా భావజాల పార్టీగా తెలంగాణ సమాజం వైఎస్సార్‌టిపిని చూసే అవకాశం ఉండదా? వైఎస్సార్‌ను వైఎస్సార్‌గా చూడాలి. చూడగలగాలి. ప్రజలు చూసేలా షర్మిల అన్ని కోణాల్లో అన్ని రకాలైన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు వైఎస్సార్‌ను వైఎస్సార్‌గా చూసేలా పార్టీకి సంబంధించిన అన్ని అంశాలు ఉండాలి. అప్పుడే వైఎస్సార్ ఓ మహాశిఖర సమానంగా ప్రజలకు కనిపిస్తారు. ఓ మహోన్నత మూర్తిత్వంలా ఎంతో ఎత్తున వైఎస్సార్ అగుపిస్తారు. కాబట్టి మహానేతను మహోన్నత స్థాయిలో చూడమనేలా, షర్మిల పార్టీపేరు ఉంటే బాగుండేదేమో! అప్పుడు పార్టీ పేరు షర్మిలకు ఖచ్చితంగా ఏడెడ్ అనుకూలాంశం అయ్యేదేమో! వైఎస్సార్ ఆశయాలను, విధానాలను ఓన్ చేసుకొన్న పార్టీగా షర్మిల పార్టీ ప్రజలకు అనిపించేది. కనిపించేది. ప్రజల మెప్పుపొందగలిగేందుకు అవకాశం షర్మిలకు ఉండేది. అందుకు భిన్నంగా ఆంధ్రా, తెలంగాణ అనే బేధం పార్టీ పేరులోనే ఉంటూ, ఆ బేధానికి వైయస్సార్‌ను కలపడం, వైఎస్సార్‌ను తెలంగాణకు ముడిపెట్టడంవలన అనవసర చర్చలకు దారితీయవచ్చు. ప్రాంతాల వారీ భావనలకు వైఎస్సార్‌ను ముడిపెట్టి వైఎస్సార్ కీర్తి మసక పరిచేందుకు కారణం కావచ్చు. వైఎస్సార్‌ను సంకుచిత భావాలకు పరిమితం చేసినట్లు అవ్వొచ్చు. ఆదిలోనే అనవసర వాదాలకు, వివాదాలకు, అనుమానాలకు, అవాంఛనీయ ధోరణులకు అవకాశం, పార్టీపేరు ద్వారా షర్మిల తనే ఇచ్చినట్లు అవ్వొచ్చు. సున్నితమైన ఆంధ్రా, తెలంగాణ అనే ఇరుకిరుకు అంశాలను జోడించివైఎస్సార్ ఇమేజ్‌ను కుదించే ప్రయత్నానికి, షర్మిలే అంకురార్పణ చేసినట్టు అనిపించవచ్చు. ఈస్థితిలో ఈ రకమైన భావనలు క్రమంగా పెరిగి పెద్దవైతే, షర్మిలకు రాజకీయంగా ప్రజామోదం లభిస్తుందా? ఫలాన రకమైన మైండ్‌సెట్ ఉన్న పార్టీ వైఎస్సార్‌టిపి పార్టీ అనే అనవసర అంశం తెరపైకి వచ్చే ఆస్కారం ఉండవచ్చు. సహజసిద్ధమైన తెలంగాణ మనోభావాలకు విరుద్ధమైన భావనల మైండ్‌సెట్ గల పార్టీ వైఎస్సార్‌టిపి అని తెలంగాణ సమాజం భావిస్తే ఆ ప్రభావం పార్టీ భవిష్యత్తు మీద పడుతుంది. ఫలితంగా పార్టీపేరు షర్మిలకు రాజకీయంగా అవరోధంగా మారే అవకాశమూ లేకపోలేదు. నిజానికి షర్మిల తరుపు కార్డనుకుంటున్న 'వైఎస్సార్' కార్డు నిజంగా బలమైన ట్రంప్ కార్డే. అయితే వైఎస్సార్ అనే బలమైన అస్త్రం తాలూకా వాడివేడీ పార్టీపేరు తెచ్చేవ్యతిరేకత వలన సన్నగిల్లే అవకాశమూ లేకపోలేదు. షర్మిల పార్టీ బలాలు, బలహీనతలు, విధానాలు తీసుకుంటున్న నిర్ణయాలు ఇత్యాది విషయాలు కూడా పార్టీ నిలబడే విషయంలో ప్రముఖపాత్ర పోషిస్తాయనేది కాదనలేనిసత్యం. ఏదేమైనా పార్టీపేరు విషయంలో లోతైన అధ్యయనం చేసుంటే బాగుండేది. తెలంగాణ సమాజం ఈ విషయాన్ని ఎలా తీసుకుంటుంది? ఎలా తీసుకుంటోంది? ఈ ప్రశ్నలకు సమాధానం మనం ఇప్పుడే చెప్పలేం. కాలమే సమాధానం చెప్పాలి. ●



# నిరుపేద బీహార్ ఎమ్మెల్యేకు నితీశ్ సర్కారు సొంత ఇల్లు గిఫ్ట్

## ఉద్వేగంతో కన్నీరు మున్నీరయిన ఎమ్మెల్యే ఛిక్స్

**పాట్నా, అక్టోబరు 30:** రాజకీయాలు రాజకీయ నాయకుల అవినీతి అక్రమాస్తులగురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఎమ్మెల్యేలు అంటేనే పెద్ద బంగ్లాలు, ఖరీదైన కార్లు సహజంగా ఉంటాయి. ఈ కాలంలో ఓ ఎమ్మెల్యేకు కనీసం ఓ ఇల్లుకూడా లేదు. ఈరోజుల్లో విలువలకు కట్టుబడి ఉండేప్రజాప్రతినిధులు ఉన్నారనేందుకు ఆయనే నిదర్శనం. బీహార్ ఎమ్మెల్యే రామ్‌వ్రిక్స్ సదా. రాష్ట్రంలో అతిపేద ఎమ్మెల్యే. ఇటీవలే ఆయనకు రాష్ట్రప్రభుత్వం ఓ ఇంటిని బహుమతిగా అందచేసింది. దాంతో ఎమ్మెల్యే రామ్‌వ్రిక్స్ భావోద్వేగానికి గురయ్యారు. కన్నీరు పెట్టుకున్నారు. తనకు సొంత ఇల్లు వస్తుందని అసలు అనుకోలేదని వ్రిక్స్ అన్నారు. తాను బీహార్‌లో అత్యంత నిరుపేద ఎమ్మెల్యేనని ఏది లభించినా అది నాకు పండుగేనని నా ఇంటి తాళాలు, నేను చూస్తున్న ఇల్లు నాజీవితంలో ఎప్పుడూ కలలోకూడా ఊహించలేదని అందుకే ఉద్వేగానికి లోనయ్యానని నేను ముసాహర్ కులంనుంచి వచ్చానని, లాలూప్రసాద్ యాదవ్ నన్ను నాయకుడిని ఎమ్మెల్యేనిచేసారని చెపుతూ సదా భోరున విలపించారు. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సదా తన ఆస్తుల విలువ 70వేలుగా ప్రకటించారు. 25వేల నగదు,ఇదువేల నగదు ఆతని భార్యకు చెందినవి. అలాగే సొంత ఊరయిన రౌన్‌గ్రామంలో 30 వేల విలువచేసే తాను ఉంటున్న రెండు గదుల ఇల్లు. పదివేల విలువచేసే కొద్దిపాటి వ్యవసాయ భూమి అన్నీ కలిపి 70వేలే ఆ ఎమ్మెల్యే ఆస్తి. ఎమ్మెల్యేల గృహనిర్మాణ ప్రాజెక్టులో భాగంగాఇక్కడ స్వాధీనంచేసుకున్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో సదా కూడా ఉన్నారు. ఆయనకు బీహార్ సర్కార్ మూడంతస్తులభవనం ఇంటి తాళాలు అందించింది. ఈ ఇల్లు పాట్నాలోని బీహార్ అసెంబ్లీకి కూతవేటు దూరంలో ఉన్న బీర్‌చంద్‌పటేల్‌పథ్‌ప్రాంతంలో నిర్మించారు. ఎన్నికల్లో అలౌలి నియోజకవర్గంనుంచి పశుపతికుమార్‌పై ఆర్జెడి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2005లో కూడా పోటీచేసి ఓడారు. అయినా పట్టువదలని విక్రమార్కుడిగా పోరాడి 2020లో పోటీచేసి ఎమ్మెల్యే అయ్యారు.

# మొగదిషులో కారుబాంబు పేలుడు

## 100మందికి పైగా మృతి, 300 మందికి గాయాలు



**మొగదిషు, అక్టోబరు 30:** సోమాలియా రాజధాని మొగదిషులో విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం బయట పేలిన రెండు కారు బాంబుల కారణంగా 100 మంది చనిపోగా మరో 300 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని దేశ అధ్యక్షుడు హసన్ షేక్ మహ్మద్ ప్రకటించారు. మా ప్రజలపై అరాచకం సాగించారని, నరమేధం సృష్టించారని, చనిపోయినవారిలో తల్లులు వారి చిన్న పిల్లలు కూడా ఉన్నారని తెలిపారు. చదువుకోసం వెళ్లిన విద్యార్థులు, వ్యాపారులు ఇపుడు వారి జీవితాలకోసం కుటుంబాలకోసం పనిచేస్తున్నారని అధ్యక్షుడు తెలిపారు. ఇస్లామిస్ట్‌గ్రూప్ అల్‌షబాబ్ పనే ఇదని దేశ అధ్యక్షుడు ప్రకటించారు. అయితే భారీ ఎత్తున జరిగిన ఈ మారణహోమానికి తమది బాధ్యత కాదని చెపుతోంది. ఇప్పటివరకూ ఎలాంటిప్రకటన కూడా విడుదలచేయలేదు. మొగదిషులోని రద్దీకూడలిలో ఉన్న విద్యామంత్రిత్వశాఖ కార్యాలయం వద్ద జరిగింది. రెండో కారుబాంబు బాధితులను రక్షించేందుకు అంబులెన్సులు ఆప్రాంతానికి చేరుకోగానే మళ్లీపేలిందని అధ్యక్షుడు ప్రకటించారు. ఇదేవిధంగా ఇదే ప్రాంతంలో 2017లో అక్టోబరులోనే జరిగిన బాంబు పేలుడులో సుమారు 500 మంది చనిపోయారు. ట్రక్ బాంబు ఒకటి పేలింది.హోటల్ కె5 వద్ద జరిగిన ఈపేలుడులో అనేకమందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులసంఖ్య మరింతపెరిగే ప్రమాదం ఉందని మహ్మద్ తెలిపారు. తీవ్రగాయాల పాలయినవారికి తక్షణ వైద్యసాయం అందించేందుకు ఆదేశాలు జారీచేసామని, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# హాలోవీన్ వేడుకల్లో విషాదం 151 మంది మృతి

**సియోల్, అక్టోబరు 30:** దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాలోవీన్ వేడుకల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 151 మంది చనిపోయారు. ఉత్సాహంగా సాగిన సంబరాల్లో ఒక్కసారిగా విషాదం నెలకొంది. ఇటావోన్ ప్రాంతంలో ఇరుకైన వీధిగుండా వేలాదిమంది ముందుకువెళుతుండగా ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఇటావోన్ లీజర్‌లోని హామిల్టన్ హోటల్ సమీపంలోని ఒక్కసారిగా వేదికల్లో పోలీసుల దగ్గరున్న ఓ బార్‌కు తమ అభిమాన సెలబ్రిటీ వచ్చాడని తెలుసుకుని అంతా అటువైపు పరుగెత్తారు. ఇరుకైన వీధిలో వందలమంది వెళ్లడంతో తొక్కిసలాటజరిగి 151 మంది మృతిచెందగా మరో 150 మందికి గాయాలయ్యాయి. చనిపోయినవారిలో 19 మంది విదేశీయులు కూడా ఉన్నారు. సమాచారం అందిన వెంటనే 400 మంది ఎమర్జెన్సీ సిబ్బంది 140 అంబులెన్సులతో రంగంలోకి దిగారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో సుమారు 50 మందికి గుండెపోటు వచ్చిందని వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అగ్నిమాపక విభాగంచీఫ్ చోయ్‌సియోంగ్‌బియోమ్ మీడియాకు తెలిపారు. కరోనా నిబంధనలను సడలించడం వల్ల ప్రజలు ఒక్కసారిగాపెద్దసంఖ్యలో హాలోవీన్ ఉత్సవానికి హాజరయ్యారు. మృతులసంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు బయటకి వచ్చాయి. ఓ వీడియోలో ఓ ఇరుకైన రోడ్డుమీద కొందరు వ్యక్తులకు సిపిఆర్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. మరో వీడియోలో కుప్పలుగా పడి ఉన్న మనుషులను కొందరు ఎమర్జెన్సీ సిబ్బంది బయటకు లాగుతున్న దృశ్యాలున్నాయి. ఈ ఘటనపై దేశాధ్యక్షుడు యూన్ సుక్ యెయోల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. గాయపడినవారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్, బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్‌లు ఈ సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. 2014లో ఒక పెద్దపడవ ప్రమాదంలో మునిగి పోవడంతో 304 మంది చనిపోయారు. వీరంతా హైస్కూలు విద్యార్థులే.



# రోదసీ రంగంలో అంతర్జాతీయంగా పోటీ ఇస్తున్న భారత్

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** రోదసీలోకి ఉపగ్రహాలను విజయవంతంగా పంపించడంతో అంతర్జాతీయ వాణిజ్యవిపణి మార్కెట్‌లో భారత్ బలమైన పోటీదారుగా నిలిచిందని, గతంలో క్రయోజెనిక్ రాకెట్ టెక్నాలజీని అందించేందుకు ఇతర దేశాలు నిరాకరించాయని, భారతశాస్త్రవేత్తలు ఈ టెక్నాలజీని దేశంలోనే అభివృద్ధి చేయడంతో ఇపుడు విదేశీ ఉపగ్రహాలు కూడా ఇస్రో సాయంతో అంతరిక్షంలోకి వెళుతున్నాయని ప్రధానిమోడీ అన్నారు. నెలనెలా నిర్వహించే మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన పరిజ్ఞానంలో భారత్ విదేశాలకు గట్టిపోటీగా నిలుస్తోందని, మన శాస్త్రవేత్తల ప్రతిభకు ఇదొక నిదర్శనం అన్నారు. దశాబ్దాలపాటు మనదేశంపై అమెరికా మిస్సైల్ టెక్నాలజీ కంట్రోల్‌రెజిమ్ ఆంక్షలు ఉండేవని, దీపావళికి ముందు 36 సమాచార ఉపగ్రహాలను విజయవంతంగా ఇస్రో కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని, మరో 36 బ్రాడ్‌బాండ్ ఉపగ్రహాలను త్వరలోనే ప్రయోగిస్తోందని ఇస్రో కృషి ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు ఖ్యాతి నార్జించి పెట్టిందన్నారు. ఉప్రగహాలన కక్ష్యలోకి పంపించడం ద్వారా దేశవ్యాప్తంగా డిజిటల్ కనెక్టివిటీని మరింతపెంచుతుందని అన్నారు. మారుమూలప్రాంతాలుకూడా ఇపుడు దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సులువుగా అనుసంధానించ గలుగుతామన్నారు. దేశంలో యువతకోసం అంతరిక్షరంగం వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పు లు వచ్చాయన్నారు. దేశీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు కొత్త ఆవిష్కరణలు, కొత్త సాంకేతికతలను తీసుకురాగలిగాయన్నారు. ఈనెల 14,15 తేదీల్లో మొత్తం 23ఐఐటిలు తమ ఆవిష్కరణలు, పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు మొదటిసారి ఒకే వేదికపైకి వచ్చాయన్నారు. హెల్త్‌కేర్,



వ్యవసాయం, రోబోటిక్స్, సెమికండక్టర్లనుంచి 5జి కమ్యూనికేషన్లవరకూ 75కి పైగా అత్యుత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఛాత్ పూజ ప్రాశస్త్యాని వివరించిన మోడీ సంస్కృతి విశ్వాసం, ప్రకృతితో ఎంత మమేకం అయి ఉన్నామో ఈ సూర్యారాధన సంప్రదాయం రుజువు చేస్తుందన్నారు. ఆ రవి అనుగ్రహం వల్లనే నేడు సౌరశక్తినుంచి విద్యుత్ ఉత్పత్తిచేసే అతిపెద్ద దేశాల్లో ఒకటిగా మారామన్నారు. తమిళనాడులోని కాంచీపురంలో ప్రధానమంత్రి కుసుమ్ యోజన పథకంతో లబ్ధిపొంది తన పొలంలో సోలార్‌పంప్‌సెట్ ఏర్పాటు చేసుకున్న రైతును ప్రస్తావించారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో ఒకరైతు సోలార్‌పంపును కూడా ఏర్పాటు చేసుకున్నాడని నేడు సోలార్ విద్యుత్ పరిశ్రమలతోరైతులు అనుసంధానం కాగలుగుతున్నారన్నారు. గుజరాత్‌లోని మోధేరా దేశంలోనే మొట్టమొదటి సోలార్‌గ్రామం అని అన్నారు. బెంగళూరు వాసి సురేష్ 20 ఏళ్లక్రితం నాటికి మొక్కలు ఇపుడు 40 అడుగుల పొడవుగా చెట్లు అయ్యాయన్నారు. సహకర్‌నగర్‌లో బస్‌షెల్టర్ కూడా నిర్మించాడని భాష సంస్కృతిని ప్రోత్సహించేందుకు ప్రజలకు కన్నడంలో రాసిన ఇత్తడి పలకలను అందించాడన్నారు. కోయంబత్తూరులోని అనైకట్టిలో గిరిజన మహిళలు 10వేల పర్యావరణ అనుకూలమైన టెర్రకోట టీకప్పులను ఎగుమతిచేయడానికిరూపొందించామన్నారు. త్రిపురలోని కొన్ని గ్రామాలు బయో విలేజ్2 స్థాయికి చేరాయన్నారు.సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి సందర్భంగా ఈనెల 31వ తేదీ జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే వచ్చే 15వ తేదీన బిర్సా ముండా జయంతి సందర్భంగా మోడీ ఆయనకు నివాళులు అర్పించారు. ఇదేనెలలో బ్రిటిష్ పాలకులు గిరిజనులను ఊచకోతకోసిన గుజరాత్; రాజస్థాన్ సరిహద్దుల్లోని మాన్‌గర్‌లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. 1913లో జరిగిన గిరిజన ఉద్యమానికి గోవింద్ గురుజీ నాయకత్వం వహించారని, అమరవీరులందరికీ గోవింద్ గురుజీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అలాగే నవంబరు 8వ తేదీ జరిగే గురు పూరబ్ సందర్భంగా గురునానక్‌దేవ్‌కు నివాళు లర్పించారు. తన జీవితం మొత్తం మానవాళి కోసం వెలుగులు నింపారని ప్రధాని అన్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాతనే కర్తార్‌పూర్‌సాహిబ్ కారిడార్ అభివృద్ధినిచూసామని అంటూ కార్తీక పూర్ణిమ పండుగల సందర్భంగా దేశప్రజలందరికీ మన్‌కీ బాత్‌లో మోడీ తన శుభాకాంక్షలను తెలియజేసారు.

# 15 ప్రపంచదేశాల్లో కీలకపదవుల్లో భారతసంతతి నేతలే

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రపంచదేశాల్లో భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు, ప్రముఖులు పలువురు కీలకపదవుల్లో ఉన్నారు. మొత్తం 15 దేశాల్లో భారతీయ మూలాలున్నవారే ప్రధానమంత్రులు ఇతర కీలకపదవుల్లో ఉన్నారు. అమెరికాలో ప్రవాసభారతీయుల కోసం పనిచేస్తున్న ఒక సంస్థ ఆసక్తికరమైన సర్వేచేసింది. భారత సంతతినేతల జాబితాను వెల్లడించింది. 15 దేశాల్లో 200 మందివరకూ భారత సంతతినేతలున్నత స్థాయి పదవుల్లో ఉన్నారని పేర్కొంది. వీరిలో ఆరుగురు దేశాధినేతలు అని తెలిపింది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునక్, గయానా అధ్యక్షుడుగా వమ్మద్ ఇర్ఫాన్ ఆలీ, పోర్చుగల్‌ప్రధానిగా ఆంటోనియో కోస్టా, మారిషస్ ప్రధానిగా ప్రవింద జగన్నాథ్, మారిషస్ అధ్యక్షుడుగా పృథ్వీరాజ్ సింగ్ రూపన్, సురినామ్ అధ్యక్షుడుగా చంద్రికా ప్రసాద్ శాంటోకి వంటివారు భారతీయ మూలాలున్న నాయకులేనని వెల్లడి అయింది. ఇక



డిప్యూటీ నేతలుగా అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, గయానా ఉపాధ్యక్షుడు భరత్ జగ్‌దేవ్, ఐర్లాండ్ ఉపాధ్యక్షుడుగా లియో వరాద్కర్‌లను వెల్లడించింది. వీరేకాకుండా 55 మంది భారత సంతతినేతలు కేబినెట్ మంత్రులుగాను 63 మంది ఎంపిలుగాను సేవలందిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ రాయబారులుగా పది మంది, ఇద్దరు కాన్సులేట్ జనరళ్లుగా వ్యవహరిస్తున్నారని వెల్లడించింది. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లోను భారత సంతతి నేతలు ప్రముఖులుగా ఉన్నారు. రాజకీయాల సంగతి అటుంచితే ప్రపంచ వ్యాప్తంగా ఒక్క అమెరికాలోనే 112 మంది భారతీయ మూలాలున్నవారు వివిధ రంగాల్లో పదవులు చేపట్టారు. ఇక మారిషస్, ఫిజి, సింగపూర్, సురినామ్‌దేశాల్లో చీఫ్‌జస్టిస్‌లు భారత సంతతివారే. అమెరికాలోని పలు సర్క్యూట్ కోర్టుల్లోను భారత సంతతి వ్యక్తులు జడ్జిలుగా నియమితులయ్యారు. అంతేకాదు ఫిజి, గయానా, సింగపూర్, మారిషస్ దేశాలు కేంద్రీయ బ్యాంకుల అధిపతులుగా భారత సంతతివారే సేవలందిస్తున్నారు.

# ప్రపంచదేశాల్లో 63.57 కోట్లకు చేరిన కరోనా కేసులు

## 65.93 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నాయి.ఆదివారం నాటికి మొత్తం అన్ని దేశాల్లోను కలిపి 63.57 కోట్ల మందికి కరోనాసోకినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. వారిలో 65.93 లక్షలమంది



చనిపోయారు. మరో 36,235 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.44 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.43 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.42 లక్షల మంది చనిపోయారు. మరో 7713 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.69 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 54.06 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7828 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.32 కోట్లకుపైగా నమో దుకాగా మరో 29.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.36 కోట్లకుపైగా నమోదుకాగా మో 14.87 లక్షలమంది చనిపోయారు. 9543 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.71కోట్ల కుపైగా నమోదుకాగా మరో 49.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.32 లక్షలమంది ఇప్పటివరకూ చనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో3,32,729 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా మరో 2,57,850 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్ల కుపైగా ఉన్నాయి.మరో 4.10 లక్షల మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనా సోకి వారిలో 21,563 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,46,574 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1601, ఐదుగురు మృతి

**దేశంలో మొత్తం బాధితులు 4,46,52,266**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1601 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,52,266కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,04,933మంది కోలుకోగా 18,317మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,29,016కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,31,458కి చేరగా,79,81,541 మంది వరకు కోలుకున్నారు.1,48,385మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,21,525కి చేరింది.అందులో 67,46,763మంది కోలుకున్నారు. 71,378 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,726కి చేరింది. అందులో 40,26,446మంది కోలు కున్నారు. 40,298మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,91,733కి చేరింది. అందులో 35,51,787 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## ఒకే ఇంటిపేరుతో 178 మంది..


# టోక్యోలో ఒక్కటయిన మొత్తం సభ్యులు

**టోక్యో,అక్టోబరు 30:** ఇంటిపేరు, వ్యక్తులకు ఒకేపేరు ఉన్న వ్యక్తులు ప్రపంచంలో చాలామంది ఉన్నా వీరంతా ఒకేసారి కలుసుకుంటే ఆ థ్రిల్ వేరుగా ఉంటుంది.ఊహించడానికి కూడా కష్టమే. అయితేఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసారు కొందరు. జపాన్‌రాజధాని టోక్యోలో ఈ సంఘటన జరగింది. ఇంటిపేరు ఉన్నవారు ఒకేచోట సమావేశమై ప్రపంచరికార్డును సొంతంచేసుకోవడం మరో చెప్పుకోదగ్గ విశేషం. వ్యక్తిగత పేరు ఇంటిపేరు ఒకటే ఉండే వ్యక్తులు అనేకమంది ఉంటారు. మొత్తం 178 మంది పేర్లన్నీ హిరోకాజు తనకా కావడం విశేషం.షిబుయా వార్డులో తనకా హిరోకాజు అసోసియేషన్ చేపట్టిన ప్రయత్నం విజయవంతం కావడంతో 2005లో మార్తా స్టీవర్ట్ అనే పేరున్న 164 మంది వ్యక్తులు సృష్టించిన రికార్డు కనుమరుగయ్యింది. అదేపేరుతో ప్రసిద్ధ అమెరికన్ వ్యాపారవేత్త వీరందరినీ ఒకే చోటుకు అప్పట్లో తెచ్చారు. టోక్యోలో సమావేశం అయిన హీరోకాజు తనకాలో మూడునుంచి 80 మధ్యవయసు కలవారు అనేక నేపథ్యాలు, వృత్తుల నుంచి వచ్చారు. వియత్నాంనుంచి కూడా రావడం మరోవిశేషం. ధృవీకరణ నిబంధనల ప్రకారం ఒకేచోట చేరిన వీరంతా ఐదుని మిషాలు అదేప్రదేశంలో ఉండాలి. కాగా అసోసియేషన్‌ప్రతినిధి 53యేళ్ల హీరోకాజు తనకా మాట్లాడుతూ తాము మూడో ప్రయత్నంలో విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమాన్ని 2011లో 71 మంది 2017లో 87 మంది వచ్చా రన్నారు. అసోసియేషన్ ప్రతినిధి తనకా 1994లో అదపేరు ఉన్న వ్యక్తుల కోసం సంస్థను స్థాపించారు. జపాన్‌ప్రొబేస్ బాల్‌జట్టు ఒసాకా కింటెట్సూ బఫేలోస్‌గా పిలిచే జపాన్‌ప్రొబేస్ బాల్‌జట్టుకు ఎంపికైన మదటి తనకా ఇతడు. ప్రస్తుతం ఈ మాజీ ఆటగాడు ఫీచర్ అనే మారుపేరుతో ఉన్న సమూహంలో సభ్యుడిగా ఉన్నాడు. సభ్యు లందరికీ ఒకేపేరు ఉండటం అత్యంత విచిత్రమైన అనుభూతి అని ఈ సంఘటన తనను లోతుగా కదిలించిందని అన్నాడు.





# మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ ఫోన్ హ్యాక్ చేయించిన పుతిన్



**లండన్, అక్టోబరు 30:** బ్రిటన్‌మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ వ్యక్తిగత ఫోన్‌ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ హ్యాక్‌చేయించాడన్న వార్తలు కలకలం సృష్టించాయి. ట్రస్ బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్న సమయంలో ఆమెదగ్గర పనిచేసిన పుతిన్ ఏజెంట్లు ఫోన్ హాక్‌చేశారని డైలీమెయిల్ వార్తాపత్రిక సంచలన కథనం వెలుగులోకి తెచ్చింది. ఈ ఏజెంట్లు ట్రస్ సన్నిహిత మిత్రుడు క్వాసీ క్వార్టెంగ్‌తో చేసిన ప్రైవేటు సందేశాలతోపాటు అంతర్జాతీయ మిత్రదేశాలతో చర్చల్లో అత్యంత రహస్య వివరాలను తెలుసుకున్నారని పేర్కొంది. ఈ సందేశాలలో ఉక్రెయిన్‌లో యుద్ధం గురించి ఆయుధాల రవాణాకు సంబంధించిన వివరాలతో సహా వివిధ దేశాల విదేశాంగమంత్రులతో చర్చలు ఉన్నాయని తెలిపింది. దాదాపు ఒక సంవత్సరం పాటు ట్రస్ ఫోన్‌నుంచి ఈ సందేశాలను హ్యాక్‌చేసారని డైలీమెయిల్ తెలిపింది. కాగా విదేశీ చేతుల్లోకివెళ్లిన సందేశాల్లో జాన్సన్‌పై ట్రస్, క్వార్టెంగ్ చేసిన విమర్శలున్నాయి. ఇవి బ్లాక్‌మెయిల్ ప్రమాదానికి దారితీసిందని డైలీమెయిల్‌పేర్కొంది. ప్రధానమంత్రి పదవిచేపట్టే క్రమంలో కన్సర్వేటివ్‌పార్టీ నాయకత్వ ప్రచార సమయంలో ఈ హ్యాకింగ్ అంశం గుర్తించారని నివేదించింది. కాగాబ్రిటన్‌ప్రధాని అయిన 45 రోజుల్లో లిజ్‌ట్రస్ ఆ పదవినుంచి తప్పుకున్నారు. బ్రిటన్ నూతన ప్రధానిగా గతవారం రిషిసునక్ ఎన్నికయిన సంగతి తెలిసిందే.

# మరుగుజ్జు పెళ్లికి రావాలని ప్రధాని మోడీకి ఆహ్వానం



**షామ్లీ(యుపి), అక్టోబరు 30:** ఉత్తరప్రదేశ్‌లోని షామ్లీ జిల్లాకు చెందిన అజీమ్ మన్సూరి అనే వ్యక్తి తన వివాహానికి ప్రధాని నరేంద్ర మోడీ, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను ఆహ్వానించాలనుకుంటున్నారు. ఇందులో విశేషం ఏముందంటే అజీమ్‌కు ఒక స్పెషాలిటీ ఉంది. ఆతని ఎత్తు 2.3 అడుగులు మాత్రమే. ఈ ఏడాది నవంబరులో తను పెళ్లిచేసుకుంటున్నాడు. తన పెళ్లిచేసుకోబోయే వధువు ఎత్తు మూడు అడుగులు కావడం విశేషం. తమ పెళ్లికి ప్రధానితోపాటు యుపి సిఎం హాజరుకావాలని అజీమ్‌కోరు కుంటున్నాడు. ఇందులో భాగంగా ఢిల్లీ వెళ్లి మోడీతోపాటు యోగి ఆదిత్య నాథ్‌ను కలిసి వివాహ ఆహ్వానపత్రిక అందిస్తానని అజీమ్ చెపుతున్నాడు. మరుగుజ్జు కావడంతో పెళ్లికూతురు కోసం తాను చాలా ఏళ్లుగా వెతికాడు. ఈ విషయంలో తనకు సాయం చేయాలని పలువురు రాజకీయ నాయకులను ప్రభుత్వ అధికారులను కూడా కలిసి విజ్ఞప్తి చేసాడు. తనకు పిల్లను చూసి పెట్టాలంటూ 2019లో యుపి మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ కలిసాడు. ఐదో తరగతిలో చదువు ఆపేసిన మన్సూరికి చాలా ఏళ్ల పోరాటం తర్వాత హాపూర్ గ్రామంలో ఆతనికి వధువు దొరికింది. గత ఏడాది మార్చిలో మూడు అడుగుల పొడవున్న బుషారాను కలిసాడు. అదే ఏడాది ఏప్రిల్‌లో వీళ్ల నిశ్చితార్థం జరిగింది. అయితే బుషారా గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాతనే పెళ్లిచేసుకోవాలని జంట నిర్ణయించుకుంది. నవంబరు ఏడున వీరి పెళ్లి జరగనుంది. పెళ్లికి మన్సూరి ప్రత్యేకమైన షేర్వాని, త్రీపీస్ సూట్‌ను కుట్టించుకున్నాడు. చిన్నప్పుడు పాఠశాలలో తోటి విద్యార్థులనుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న మన్సూరి ధైర్యంగా నిలిచాడు. షామ్లీ జిల్లాలో ఒక సౌందర్యసాధనాల దుకాణాన్ని నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మొత్తానికి సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు ఒక ఇంటివాడు కాబోతున్నాడు. పెళ్లికి ప్రధాని, యుపిసిఎం వస్తారోలేదో వేచిచూడాల్సిందే.

# భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న 'ఎక్స్‌బిబి' కొవిడ్ వేరియంట్




**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** కొవిడ్‌కేసులు సింగపూర్‌లో భారీ స్థాయిలో పెరుగుదలకు మార్గం వేసిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ ఎక్స్‌బిబి ఇతర అనుబంధ జాతుల వైరస్‌లో భారత్‌లోకూడా వేగంగా వృద్ధిచెందుతున్నట్లు పరిశీలనలో తేలింది. ఎక్స్‌బిబి, ఎక్స్‌బిబి3 వేరియంట్లు భారత్‌లోని తొమ్మిది రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్నట్లు సర్వేలు తేల్చాయి. వీటిలో తమిళనాడు అగ్రస్థానంలో ఉంది. వైరస్‌మార్పులను ట్రాకింగ్‌చేసే జిఐఎస్‌ఎయిడ్ డేటా ప్రనకారం ఈనెల 23వతరకూ భారత్‌లో 380 ఎక్స్‌బిబి కేసులు వెలుగులోకి వచ్చాయి తమిళనాడులో అత్యధికంగా ఎక్స్‌బిబి ఉప వేరియంట్‌ను గుర్తించారు. ఇక్కడ 175 కేసులు నమోదయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో 103 కేసులను గుర్తించారు. మొదటి రాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో ఆగస్టులో ఈ ప్రమాదకరమైన ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌ను గుర్తించారు. ఇతర రాష్ట్రాలు ఒడిశాలో 35, మహారాష్ట్రలో 21, ఢిల్లీలో 18, పుదుచ్చేరిలో 16, కర్ణాటకలో తొమ్మిది, గుజరాత్‌లో రెండు, రాజస్థాన్‌లో ఒకటి చొప్పున ఈ ఉప వేరియంట్‌లు వెలుగులోకి వచ్చాయి. ఈ 380 కేసుల్లో ఎక్స్‌బిబి.3 వేరియంట్ 68.42శాతం వేగంగా విస్తరిస్తోంది. ఎక్స్‌బిబి అన్ని వైరస్‌లకంటే అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలుచెపుతున్నాయి. ఎక్స్‌బిబి.2 వేరియంట్ 15శాతం, ఎక్స్‌బిబి1 వేరియంట్ 2.63శాతం తీవ్రస్థాయిలో వ్యాపించినట్లు జిఐఎస్‌ఎయిడ్ సంస్థ గుర్తించింది. భారత్‌లో ఈ వేరియంట్ అంటే ఎక్స్‌బిబి వేరియంట్ ఆధిపత్యస్థాయిలో వ్యాపిస్తోందని మహారాష్ట్ర సార్స్ కోవ్2 జన్యుశ్రేణిని పరిశీలిస్తున్న డాక్టర్ రాజేష్ కార్యకార్తే తెలిపారు. ఒమిక్రాన్ వేరియంట్‌లలో ప్రపంచ వ్యాప్తంగా భారత్‌లో ఇప్పటివరకూ ఎక్స్‌బిబి, బిఎ2.10.1, బిఎ2.75 వంటి ఉప వేరియంట్లు ఉన్నాయి. భారత్‌లో ఇపుడు ఎక్స్‌బిబి3 మరింత వేగంగా విస్తరిస్తుందని ఆయన అంచనావేసారు. రోగనిరోధక కణాలనుసైతం తప్పించుకుని ముందుకు పోతుందని కూడా చెపుతున్నారు. ఇప్పటివరకూ ఎక్స్‌బిబి వేరియంట్‌ప్రధానంగా సింగపూర్, బంగ్లాదేశ్, భారత్ వంటి ఆసియాదేశాల్లోనే కనిపించింది. ఈ తీవ్రత మరో కొవిడ్‌వేవ్‌కు దారితీస్తుందన్న భయాందోళనలు కూడా ఉన్నాయి. ఎక్స్‌బిబి ఆస్ట్రేలియా, దక్షిణకొరియానుంచి కూడా విస్తరిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలింది. ఎక్స్‌బిబికారణంగా ఆసియాలో అంటువ్యాధులుప్రభలే అవకాశం ఉందని కూడా గుర్తించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ వివరాలప్రకారం ఎక్స్‌బిబి వేరియంట్ ప్రపంచంలో 1.3శాతంప్రాబల్యంతో ఉన్నట్లుతేలింది. 35 దేశాల్లో ఈ వేరియంట్‌ను గుర్తించినట్లు కూడా అంతర్జాతీయ సంస్థ ప్రకటించింది.

## ప్రాణం తీసిన డేంజర్ గేమ్

### సరదా కోసం వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నాడు

**వికారాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** సరదా కోసం వచ్చి ఓ యువకుడు ప్రాణాలు పోగుట్టుకున్నాడు. డేంజర్ గేమ్ ఆటలో భాగంగా ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయం్ర తం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్ నగరానికి చెందిన సాయికుమార్(35) ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని గోదం గూడ సమీపంలో ఉన్న హైదరాబాద్ అడ్వంచర్ క్లబ్ మూన్‌లైట్ రిసార్టులో క్యాం పింగ్ నిర్వహించారు. ఈ క్యాంపింగ్‌కు సాయికుమార్, అతని స్నేహితులతో కలిసి శనివారం వచ్చారు. ఈ క్యాంపింగ్‌లో భాగంగా రిసార్ట్ నిర్వాహకులు డేంజర్ గేమ్ నిర్వహించారు. ఈ గేమ్‌లో సాయికుమార్ అతని స్నేహితులతో కలిసి గేమ్ ఆడుతూ పక్కనే ఉన్న బావిలో ప్రమాదవశాత్తూ పడి నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన రిసార్టు నిర్వాహకులు పోలీసులు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అం దించారు. దీంతో ధారూరు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సాయికుమార్‌ను రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే సాయికుమార్ మృతి చెందాడు. మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచి నట్లు సీఐ తిరుపతిరాజు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అప్పుల సేకరణపైనే దృష్టి

### రూ.8,578 కోట్లకు ఇండెంట్

### రూ.5 లక్షల కోట్లకు చేరనున్న రుణాలు

### మరింత భారం కానున్న ఎక్కువ వడ్డీ రేటు

### వేతనాలు, పాత అప్పుల కిస్తీలకే సరి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అప్పులు ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరాంతానికి 5 లక్షల కోట్ల రూపాయలకు చేరనున్నాయని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే బడ్జెట్‌లో చూపే అప్పులు రూ.3.36 లక్షల కోట్లు ఉండగా, వీటికి సంబంధం లేకుండా చేసిన అప్పులు మరో రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో గత నెలాఖరు నాటికి రూ.20 వేల కోట్లు అప్పు చేయగా, డిసెంబరు నెలాఖరుకు అవి రూ.28,578 కోట్లకు చేరుకోనున్నాయి. అక్టోబరు నుండి డిసెంబరు వరకూ మూడో క్వార్టర్‌కు సంబంధించి రూ.8,578 కోట్ల అప్పు సేకరించనుంది. ఆ మేరకు రిజర్వ్ బ్యాంక్‌కు ఇండిండెట్ కూడా పెట్టింది. ఈ రూ.8,578 కోట్ల అప్పు కోసం పెట్టిన ఇండెంట్ ప్రకారం ఈ నెలలో ఇప్పటికే రెండు విడతలుగా రూ.3,000 కోట్లను బాండ్ల వేలం ద్వారా రుణాన్ని సమకూర్చుకుంది. వీటితో పాటు, ఈ నెల 25న రూ.500 కోట్లు, నవంబర్ 1న రూ.1,500 కోట్లు, ఇదే నెల 15న రూ.1,000 కోట్లు, 29న రూ.500 కోట్ల అప్పులు చేయనుంది. అలాగే డిసెంబర్ 6న రూ.1,500 కోట్లు, 13న రూ.578 కోట్లు ఇలా అక్టోబరు నుండి డిసెంబరు వరకూ ఈ మూడో త్రైమాసికంలో రూ.8,758 కోట్ల రుణాలను చేయనుంది. అందులోనూ ఎక్కువ వడ్డీకి రుణాలు చేయాల్సి వస్తోంది. ఈ విధంగా ఈ నెల మొదట్లో ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వడ్డీలకు రాష్ట్రప్రభుత్వం బాండ్ల వేలం ద్వారా అప్పులు తీసుకొచ్చింది. 13 ఏళ్ల కాలానికి 7.82 శాతం వడ్డీతో ఆంధ్రప్రదేశ్ రూ.1,000 కోట్లు, 20 ఏళ్లకు మరో రూ.1,000 కోట్లు 7.74 శాతానికి, 7.79 శాతంతో తమిళనాడు రూ.2 వేల కోట్లు, మహారాష్ట్ర 8 ఏళ్లకు 7.76 శాతానికి రూ.4 వేల కోట్లు, గుజరాత్ 10 ఏళ్లకు 7.75 శాతానికి రూ.1,000 కోట్లు అప్పులు తీసుకొచ్చాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం 12 ఏళ్ల కాలపరిమితికి 7.84 శాతం వడ్డీకి రూ.1,000 కోట్లు, 13 ఏళ్లకు 7.83 శాతంతో మరో రూ.1,000 కోట్లు, 14 ఏళ్లకు 7.83 శాతంతో రూ.500 కోట్లు అప్పు తీసుకొచ్చింది. కాగా 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో రూ.53 వేల కోట్ల అప్పులు చేయనున్నట్లు రాష్ట్రం పేర్కొంది. ఆర్థిక నియంత్రణలో భాగంగా రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న రూ.53 వేల కోట్ల అప్పుల్లో కేంద్రం రూ.8,814 కోట్లు కోత పెట్టింది. దీంతో రూ.44,186 కోట్లు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉంది. మరోపక్క పాత అప్పుల కిస్తీలు, వాటి వడ్డీలకు నెల నెలా చెల్లింపులు పెరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఈ విధంగా ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నెలాఖరుకు రూ.9,500 కోట్లు కట్టింది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేయాల్సి వస్తోందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.



విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌ల రేట్లను పెంచాలి

### 10న కలెక్టరేట్లు, ఎంఆర్‌ఓ ఆఫీస్‌ల ముట్టడి

### విద్యార్థి లోకానికి ఆర్.కృష్ణయ్య పిలుపు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 30, ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లరేట్లు పెంచాలని, బిసి, ఇబిసిలకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబరు 10న రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు బహిష్కరించి కలెక్ట రేట్లు, ఎంఆర్‌ఓ కార్యాలయాలు ముట్టడించాలని, ధర్నాలు చేపట్టాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కళాశాల కోరు ్సలు చదివే బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌ల రేట్లు 5500 నుంచి 20 వేలకు పెంచాలని, గత రెండు సంవత్సరాల నుంచి చెల్లించాల్సిన ఫీజుల బకాయిలు 3300 కోట్లు చెల్లించాలని, ఇంటర్, ఇంజనీరింగ్, పిజి, డిగ్రీ తదితర కోర్సులు చదివే బిసి, ఇబిసి విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడిక్కడ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బిసి, ఎస్టీ, ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు 1500 నుంచి 3 వేలకు పెంచాలని, బిసిల జనాభ ప్రకారం అదనంగా మరో 120 బిసి గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కాలేజీలు మంజూరు చేయాలని, అలాగే కొత్తగా 300 కాలేజీ హాస్టళ్లను ప్రారంభించాలని, ఐఐటి, ఐఐఎం కోర్సులు చదివే విద్యా ర్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి స్టడి సర్కిల్స్ బడ్జెట్‌ను 200 కోట్లకు పెంచాలని, 20 వేల కోట్లతో బిసిల సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫెండ్‌ను 1000 నుంచి 10 వేలకు పెంచాలని ఆర్.కృష్ణయ్య కోరారు. పై డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు నీల వెంకటేష్, సి.రాజేందర్, జి.అనంతయ్య, చంటిముదిరాజ్, శంకు, మల్లేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేలకు ప్రలోభం కుట్ర కేసు

# హైకోర్టు స్టే తొలగించాలంటూ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో విచారణపై హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయించేందుకు పిటిషన్ దాఖలు చేయాలని సైబరాబాద్ పోలీసులు నిర్ణయించారు. మునుగోడు ఎన్నికల వరకు ఈ కేసు విచారణను నిలిపి వేయా లని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికలు ముగిసిన తరువాత స్టేను తొలగించేందుకు న్యాయ నిపుణుల సలహాలతో పిటిషన్ వేసేందుకు సైబరాబాద్ పోలీసులు సన్నద్ధమవుతున్నారు. ఈ విషయంలో మునుగోడు ఎన్నికల ఫలితాలు ఆరవతేదీన వెలువడనుండడంతో ఆ తరువాతే దీనిపై ముందడుగు వేయాలని అధికారులు భావిస్తున్నారు.

మునుగోడు ఎన్నికల వేళ టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టేందుకు కుట్ర జరిగిన కేసు సంచలనం రేపడం తెలిసిందే. శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూ రు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ కేంద్రంగా జరిగిన ఈ కుట్ర కేసులో హైదరాబాద్‌కు చెందిన నందకుమార్, ఎపిలోని చిత్తూరుకు చెందిన సింహయాజి, ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ పట్టుబడడం విదితమే. రోహిత్ రెడ్డిని టిఆర్‌ఎస్ నుంచి బయటకు రప్పించేందుకు వంద కోట్ల రూపాయ లు, ఆయనతో పాటు వచ్చేందుకు రెడీ అయిన మరో ముగ్గురు ఎంఎల్‌ఎలకు తలా 50 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు తాము సిద్దంగా వున్నామని రామచంద్ర భారతి చెప్పడం తెలిసిందే. ఢిల్లీ సర్కారును కూడా ఇదే విధంగా కూలుస్తామని, ఇంతకు ముందు కర్నాటకలోనూ ఇలాగే కూల్చామని అతగాడు వెల్లడించడం సంచలనం రేపిం ది. రోహిత్ రెడ్డితో పాటు పోలీసులు సంయుక్తంగా పక్కాగా జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజిలు దొరికిపోయారు. వీరిని గత బుధవారం రాత్రి అరెస్టు చేసి మరుసటి రోజు ఎసిబి కోర్టులో హాజరుపరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి డబ్బులు లేకపోవడంతో నిందితులకు వెంటనే బె యిలు మంజూరు చేశారు. ఈ కేసులో నిందితులకు సిఆర్‌పిసి 41ఎ కింద నోటీసులు

### మునుగోడు ఎన్నికల తరువాత ముందడుగు

ఇవ్వాలని ఆయన ఆదేశించారు. కాగా ఎసిబి కోర్టు ఆదేశాలను సైబరాబాద్ పోలీ సులు హైకోర్టులో సవాల్ చేసి కొట్టివేయించి ముగ్గురు నిందితులను రిమాండుకు తరలించడంలో సఫలమయ్యారు. అయితే ఇదే సమయంలో ఈ కేసు అంతా డ్రామా గా చెబుతూ బిజెపి నాయకులు హైకోర్టులో అత్యవసరంగా పిటిషన్ దాఖలు చేయడంతో దీనిపై విచారించిన న్యాయస్థానం ఎంఎల్‌ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసు పై పోలీసుల విచారణను తాత్కాలికంగా నిలిపివేస్తూ శనివారం నాడు స్టే ఇచ్చింది. మునుగోడు ఎన్నికలను ఈ కేసు ప్రభావం చూపే వీలుందని బిజెపి నాయకులు త మ పిటిషన్‌లో కోరడంతో దీనిపై పోలీసుల విచారణను తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే ఈ స్టే మునుగోడు ఎన్నికలు ముగిసే వరకు మాత్రమే అంటే నవంబర్ ఆరవ తేదీ వరకే వుంటుంది. ఆ తరువాత ఈ కేసు విచారణ పోలీసులు యధావిధిగా కొనసాగించే వీలుండే అవకాశాలున్నాయి. అయితే ఈ స్టేను బిజెపి నాయకులు పొడిగించుకునే అవకాశాలుండడంతో సైబరాబాద్ పోలీసులు దీనిని తొలగించేందుకోసం ముందస్తుగా పిటిషన్ వేసేందుకు రెడీ అవుతున్నారు. బిజెపి నాయకులు కోరుతు న్నట్లుగా ఎంఎల్‌ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసుపై హైకోర్టు విధించిన స్టే మరికొన్ని రోజుల పాటు కొనసాగితే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా సైబరా బాద్ పోలీసులు న్యాయ నిపుణులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణను రాష్ట్ర ,పోలీసులు కాకుండా హైకోర్టు స్వీయ పర్యవేక్షణ లో విచారించాలని బిజెపి నాయకులు పట్టుబడితే దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపైనా పోలీసులు సమాలోచనలు జరుపుతున్నారు. ఈ కేసును సిబిఐ చేత విచారించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తుండడం తెలిసిందే. అయితే రాష్ట్రంలో సిబిఐ విచారణకు అనుమతిని నిరాకరిస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడంతో ఈ విష యంలో హైకోర్టు ఎలా వ్యవహరిస్తుందనేది చూడాల్సి వుంది.

ఒకవేళ బిజెపి నాయకులు కోరుతున్నట్లుగా ఎంఎల్‌ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసు విచారణను సిబిఐ చేబట్టాలని నిర్ణయిస్తే అప్పుడు సిబిఐ అధికారులు రాష్ట్ర సర్కారు నుంచి అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. దీనికి సర్కారు అనుమతి ఇచ్చే అవకాశాలు తక్కువగా వు న్నాయి. ఒకవేళ హైకోర్టు పర్యవేక్షణలో రాష్ట్ర పోలీసులు విచారించే వీలుంటే దానికి సర్కారు ఆమోదించే వీలుంది. మొత్తం మీద ఎంఎల్‌ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసుపై విచారణ ఎలా సాగుతుందనేది మునుగోడు ఎన్నికల తరువాతే తేలనుంది.

## ప్రభుత్వ స్కూళ్లు, కళాశాలల్లో నియామకాలు చేపట్టాలి

- టిఎల్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి,రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ లెక్చరర్స్ ఫోరం(టిఎల్‌ఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల మూసివేత ఆపి, ప్రభుత్వం వెంటనే నియామకాలు చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు సముచిత, 12 నెలల జీతాలు చెల్లించేలా, ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో జారీచేయాలని సమావేశం డిమాండ్ చేసింది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌జీటీలు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఓటు హక్కు కల్పించాలని, ఎన్నికల కోసం జరుగుతున్న ఓటరు నమోదు తేదీని నవంబరు 7 నుంచి డిసెంబరు 7 వరకు పొడగించాలని, కార్పొరేట్ శ్రమ దోపిడీని, అధిక ఫీజులను అరికట్టాలని సమావేశం డిమాండ్ చేసింది.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిఎల్‌ఎఫ్ అభ్యర్థిగా రామకృష్ణయ్య**

త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఎల్‌ఎఫ్ బలపర్చిన అభ్యర్థిగా ఎం.రామకృష్ణయ్య పేరును చైర్మన్ కత్తి వెంకటస్వామి ప్రకటించారు.

### ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో

## టిఆర్‌ఎస్ నేతలు అభాసుపాలు

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల దృష్ట్యా టిఆర్‌ఎస్ తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఎమ్మెల్యే కొనుగోలు అంశం మీద టిఆర్‌ఎస్ నేతలు అభాసుపాలు అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఫిరాయింపులకు పెట్టింది పేరు టిఆర్‌ఎస్, కెసిఆర్ అంటూ విమర్శలు గుప్పించారన్నారు. ఆదివారం ఆయన మీడియాకు వీడియో విడుదల చేశారు. 2018 ఎన్నికల అనంతరం టిఆర్‌ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫిరాయింపుల చరిత్ర ఉన్న టిఆర్‌ఎస్ బిజెపిపై నిందలు వేస్తే రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరు అన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని రాజీనామాచేయించి తమ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఎన్నుకునే సంప్రదాయం బిజెపి ఉందన్నారు. మును గోడులో ఓటమి భయంతోనే సిఎం కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు.

## ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురుచూపు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోసి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. వరి చేలు కోసిన రైతులు పొలాలు, రోడ్ల పక్కన, వ్యవసాయ మార్కెట్లలో ధాన్యాన్ని ఆరబోసి అమ్ముకునేందుకు తాపత్రయపడుతున్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క జిల్లాల్లో కూడా ఇంత వరకూ ధన్యాం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లో ధాన్యం చేతికి వచ్చి 10 రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక రైతులు తక్కువ ధరలకు దళారులు, వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారు. జిల్లాల్లో వడ్ల నాణ్యత పరీక్షించేందుకు వాడే మాయిశ్చర్ యంత్రాలు, ధన్యాన్ని శుభ్రం చేసేందుకు వాడే ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, గన్నీ బ్యాగులతో పాటు, కొనుగోలు చేసిన వడ్లను తరలించేందుకు అవసరమైన లారీలను ఇంత వరకూ సమకూర్చుకోకపోవడం విశేషం. ఈ వానాకాలం సీజనులో వరి సాధారణ విస్తీర్ణం 42.04 లక్షల ఎకరాలకు గాను 64.55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. తద్వారా 1.51 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7,000కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించినా ఇంత వరకూ ఒక్క కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదని రైతులు వాపోతున్నారు.

## మహారాష్ట్రకు తెలంగాణ పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో పండించిన పత్తిని రైతులు మహారాష్ట్ర తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. రాష్ట్రంలో వ్యాపారుల పత్తిని తగ్గించి కొనుగోలు చేస్తుండడంతో మహారాష్ట్ర వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, నిజామాబాద్ తదితర జిల్లాలకు చెందిన రైతులు కొందరు పత్తిని మహారాష్ట్రకు తీసుకెళుతున్నారు. ముఖ్యంగా బోరి, పాంఢ్రకవడలో తెలంగాణలో కంటే 1,500 నుండి 2,500 రూపాయల వరకూ ఎక్కువ ధరకు అక్కడి వ్యాపారులు కొనుగోలు చేస్తుండడంతో రైతులు అక్కడ అమ్ముకునేందుకే ఆసక్తి చూపుతున్నట్లు పలువురు చెబుతున్నారు.

ఇక్కడ మద్దతు ధర క్వింటాలుకు 6,380 రూపాయలు ఉండగా, తొలుత వ్యాపారులు 8,300 రూపాయల వరకూ కొనుగోలు చేశారు. అయితే రోజు రోజుకూ పత్తి ధరలు తగ్గిస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఈ విధంగా వారం రోజుల్లో 1,500 రూపాయలు తగ్గించినట్లు రైతులు వాపోతున్నారు. మరోపక్క మహారాష్ట్రకు చెందిన దళారులు తెలంగాణకు వచ్చి ఇక్కడి రైతులతో ఒప్పందాలు కుదుర్చు కుంటున్నారు. ఈ విధంగానే గత ఏడాది దాదాపు 35 శాతం మంది రైతులు మహారాష్ట్రకు తరలించి అమ్ముకున్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు

- ఐదు రూపాయల భోజనం అందించే చిన్న క్యాబిన్ కేంద్రంగా పేకాట

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నగరంలో జూదగాళ్ల హంగామా ఆగడం లేదు. ఎక్కడ వీలయితే అక్కడ చిన్నపాటి అడ్డాలను ఏర్పాటు చేసుకుని వాటిలోనే పేకాట స్థావరాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం ఒక ముఠా పట్టుబడగా తాజాగా లిబర్టీ చౌరస్తాలో మరో గ్యాంగ్ దొరికిపోయింది. ఈ సందర్భంగా రోడ్డుపక్కన ఐదు రూపాయల భోజనం కోసం ఏర్పాటు చేసిన చిన్న పాటి క్యాబిన్‌ను పేకాటరాయుళ్లు అడ్డాగా మార్చుకోవడం విశేషం. దీనికి సంబం ధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు ఆదివారం మీడియాకు వెల్ల డించారు. లిబర్టీ చౌరస్తాలో ఐదు రూపాయల భోజనం కోసం ఏర్పాటు చేసిన చిన్న పాటి క్యాబిన్‌ను సాయంత్రం వేళలో ఎవరూలేని సమయంలో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని పేకాట ఆడుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమా చారం అందింది. దీనిపై సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వం లోని పోలీసు బృందం శనివారం రాత్రి దాడి చేసింది. ఈ సందర్భంగా ధూల్‌పేట్‌కు చెందిన అమిత్‌సింగ్ (20), మిరాలంమండికి చెందిన మహమ్మద్ ముస్తఫా (42), కార్వాన్‌కు చెందిన అర్జున్ (28), శాలిబండకు చెందిన అంబాదాస్ (29), హసన్ నగర్‌కు చెందిన మహమ్మద్ షానవాజ్ (26), వట్టేపల్లి ఫాతిమానగర్‌కు చెందిన అమీర్ (29), సంతోష్‌నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (29) మూడు ముక్కలాట (పేకాట) ఆడుతూ దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరివద్ద నుంచి రూ. 30,840 నగదుతోపాటు పేక ముక్కలను జప్తు చేశారు. దీనిపై విచారించగా ఈ ముఠా నెల రోజులుగా ఈ క్యాబిన్‌ను అక్రమంగా పేకాట డెన్‌గా వాడుతున్నట్లు తేలింది. కాగా పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు

## నవంబరు 2, 3 తేదీల్లో నీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** నగరానికి మంచినీటిని సరఫరాచేస్తున్న సింగూర్ మూడవ దశకు సంబంధించి ఇక్రిసాట్ వద్ద 1200 ఎంఎం దయా పిఎస్‌పి గ్రావిటీ మెయిన్‌కు సంబంధించి మరమత్తుల నేపథ్యంలో నీటి లీకేజీలు అరికట్టేందుకు మరమత్తులు చేపడుతున్నారు. నవంబరు 2వ తేది బుధవారం ఉదయం 6గంటల నుంచి నవంబరు 3వ తేది గురువారం ఉదయం 6గంటల వరకు మొత్తం 24గంటల పాటు మరమత్తు పనులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు.

జలమండలి డివిజన్ 9, 15, 24 డివిజన్‌ల పరిధిలోని బిహెచ్‌ఈఎస్, ఎంఐజీ, ఎల్‌ఐజి, చందానగర్, పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, నల్లగండ్ల, హుడా కాలనీ, గోపల్‌పల్లి, లింగపల్లి, గుల్‌మహర్ పార్కు, నెహ్రూనగర్, గోపినగర్, దూబే కాలనీలలో 24గంటల పాటు నీటి సరఫరా ఉండదన్నారు. గోషామహల్, మయూరి నగర్, మాదాపూర్, ఎస్‌ఎంఆర్, గోకుల్ ప్లాట్స్, మలేషియా టౌన్‌షిప్, బోరబండ రిజర్వాయర్ల పరిధిలో లో ప్రెజర్‌తో నీటి సరఫరా ఉంటుందని అధికారులు తెలిపారు.

## తొమ్మిది రాష్ట్రాల్లో అత్యంత పేలవంగా రుణ మాఫీ

- కష్టాల్లో ఉన్న రైతులకు మాఫీ అమలుపై అనుమానం
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ చేసే విషయంలో తెలంగాణలో అత్యంత పేలవంగా అమలవుతోందని బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అధ్యయనంలో తేలింది. తెలంగాణతో పాటు, మధ్యప్రదేశ్, పంజాబ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రుణాల మాఫీ అమలు రేటు దారుణంగా ఉందని నివేదికలో వెల్లడించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధకుల అధ్యయనం ప్రకారం 2014 సంవత్సరం నుండి తొమ్మిది రాష్ట్రాలు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించాయని పేర్కొంది. అయితే ఈ తొమ్మిది రాష్ట్రాల్లో ఇటీవల కాలం వరకూ వ్యవసాయ రుణాల మాఫీ యొక్క ఉద్దేశించిన లబ్దిదారుల్లో సగం మంది మాత్రమే వాస్తవానికి రుణ మాఫీని అందుకున్నారని తెలిపింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం, మధ్యప్రదేశ్‌లో 12 శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, పంజాబ్ రాష్ట్రంలో 13 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ అమలు అత్యంత పేలవంగా నమోదైందని వివరించింది. వ్యవసాయ రుణాల మాఫీని ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన రైతులకు వాటిని అమలు చేసే సందర్భంలో వెనుకబడిపోయాయయని వ్యాఖ్యానించింది. అయితే కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రం రుణ మాఫీ అమలుకు సంబంధించి రైతులకు ఒకింత మెరుగ్గా ఉందని తెలియచేసింది. ఇందులో భాంగా కర్నాటకలో 38 శాతం, ఉత్తర్రప్రదేశ్‌లో 52 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ జరిగడం ఒకింత రైతులకు ఊరట కలిగించే అంశమని పేర్కొంది.

కాగా 2018 సంవత్సరంలో చత్తీస్‌గఢ్, 2020లో మహారాష్ట్ర అమలు చేసిన వ్యవసాయ రుణాల మాఫీ వరుసగా 100 శాతం, 91 శాతం మేర అర్హులైన రైతులకు అమలు చేశాయి. 2017 సంవత్సరంలో మహారాష్ట్ర ప్రకటించిన 67 లక్షల మంది రైతులకు 34 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ 68 శాతం మంది లబ్దిదారులైన రైతులకు అమలు చేయబడిందని ఎస్‌బిఐ పరిశోధకులు ఆ నివేదికలో తెలిపారు. అలాగే 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో ప్రారంభించి తొమ్మిది రాష్ట్రాలు ప్రకటించిన సుమారు 2.53 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రుణాల మాఫీ ఫలితాలపై ఆధారపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని 42 లక్షల మంది రైతులలో 92 శాతం మంది రుణాల మాఫీకి అర్హులైన రైతులు ప్రయోజనం పొందారు. తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 5 శాతం మాత్రమే అని పేర్కొంది. 2014 సంవత్సరం నుండి 3.7 కోట్ల మంది అర్హులైన రైతుల్లో కేవలం 50 శాతం మంది రైతులు మాత్రమే ఈ ఏడాది మార్చి నెల నాటికి రుణ మాఫీ మొత్తాన్ని అందుకున్నారు.

రుణ మాఫీ ప్రచారం పెద్ద ఎత్తున ప్రకటించినప్పటికీ ఆయా రాష్ట్రాలు వ్యవసాయ రుణాల మాఫీలు ఉద్దేశించిన అంశాలకు ఉపశమనం కలిగించడంలో విఫమైనట్లు వెల్లడించింది. రైతుల క్లైములను తిరస్కరించడం, వాగ్దానాలను నెరవేర్చడానికి పరిమితి విధించడం లేదా తక్కువ ఆర్థిక మొత్తాన్ని పరిగణలోకి తీసుకోవడం వంటి వాటి వల్ల రుణ మాఫీ అమలు రేటు తక్కువగా ఉండటానికి కారణమయ్యాయని ఎస్‌బిఐ పేర్కొంది. అంతేకాకుండా లక్ష్యాల మేరకు రైతులకు మాఫీ ప్రయోజనాలు చేకపోవడమే కాకుండా, వాస్తవంగా అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు ఇది ఎంత వరకూ సహాయం చేశాయనేది సందేహాస్పదమేనని ఎస్‌బిఐ తన అధ్యయన నివేదికలో వ్యాఖ్యానించింది.

### 21వేల కోట్లతో ఎయిర్‌బస్ రవాణా విమానం తయారీ ప్రాజెక్టు
### వడోదరలో శంకుస్థాపన చేసిన మోడీ

# ఆత్మనిర్భర్ భారత్‌కు రక్షణ, ఏరోస్పేస్ రంగాలు




**వడోదర,అక్టోబరు 30:** భారత్‌ను ఆత్మనిర్భర్ భారత్‌గా తీర్చిదిద్దడంలో రక్షణ రంగం, ఏరోస్పేస్ రంగాలు ముఖ్యమైన రంగాలుగా నిలిచాయని, 2025 నాటికి దేశ రక్షణరంగ తయారీ 25 బిలియన్ డాలర్లకు చేరుతుందని ప్రధానిమోడీ అన్నారు. గుజరాత్‌లో మూడురోజుల పర్యటనకు వచ్చిన మోడీ వడోదరలో సి295 రవాణా విమానాల తయారీ కేంద్రానికి శంకుస్థాపనచేసారు. 22 వేల కోట్ల వ్యయంతో టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ ఈప్రాజెక్టును చేపడుతోంది. విమానయానరంగంలో ఆత్మనిర్భరత సాధించేందుకు దేశంలోనే ఇది అతిపెద్ద ప్రాజెక్టు అని మోడీ అన్నారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడులో ఏర్పాటుచేసిన రక్షణరంగ కారిడార్లు కూడా ఇందుకు దోహదంచేస్తాయని, భారత రక్షణ ఏరోస్పేస్‌రంగంలో భారీ మొత్తంలో పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కీలక ఆర్థిక సంస్కరణలుచేపట్టామని దానివల్లే తయారీ రంగంలోపెద్దమొత్తంలో పెట్టుబడులు వస్తున్నట్లు మోడీ అన్నారు. విమానయానరంగంలో అత్యంతవేగంగా అభివృద్ధిచెందతున్న దేశంగా భారత్ గుర్తింపు పొందింది.

ప్రపంచ వ్యాప్తంగా ఎయిర్‌ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న మూడు దేశాల్లో త్వరలోనే భారత్ చోటుసంపాదిస్తుందని మోడీ తెలిపారు. ఐరోపాకు చెందిన ఎయిర్‌బస్ సంస్థ ఇతర దేశాల్లో సి295 విమానాలను తయారుచేయడం ఇదే తొలిసారి. భారత వాయుసేనలో సేవలందిస్తున్న ఆవ్రో 748 రవాణా విమానాలస్థానంలో ఎయిర్‌బస్‌కు చెందిన సి295 రవాణా విమానాలనుప్రవేశపెట్టాలని గత ఏడాది సెప్టెంబరులోనే కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం 56 విమానాలు అందిం చేందుకు ఎయిర్బస్‌తో 21,935కోట్లతో ఒప్పందంకుదిరింది. 2023 సెప్టెంబరు నుంచి 2025 ఆగస్టుమధ్య 16 విమానాలను అప్పటికప్పుడు ఎగిరే నిబం ధనతో ఎయిర్‌బస్ భారత్‌కు అందచేస్తుంది. మిగిలిన 40 విమానాల తయారీ, అసెంబ్లింగ్ టాటాగ్రూప్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ దేశీయంగా చేపడుతుంది. తొలి దేశీయ తయారీ రవాణా విమానం 2026 సెప్టెంబరులో అందుబాటులోకి రాగలదని మోడీ వెల్లడించారు.సభలోమోడీ మాట్లాడుతూ భారత్ నేడు యుద్ధవిమానాలు, ట్యాంకులు జలాంతర్గాములను తయారుచేస్తోందని, భారతీయ మందులు వ్యాక్సిన్లుప్రపంచ వ్యాప్తంగా మిలియన్లజనాభాప్రాణాలను కాపాడుతున్నాయని ఇపుడు రవాణా విమానాల తయారీలోకూడా భారత్ అతిపెద్ద అంతర్జాతీయ విపణి కేంద్రంగా మారుతున్నదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు తెచ్చామని, సంస్కరణలు ఉత్పాదక రంగానికి ఎంతోప్రయోజనంచేకూర్చాయని ఇందుకు ఎంతోప్రోత్సాహం కూడా ఇచ్చాయన్నారు. పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్‌ప్లాన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీద్వారా దేశంలోని లాజిస్టిక్ వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నట్లు మోడీ వెల్లడించారు. రక్షణరంగ ఎగుమతులు ఇపుడు ఐదు బిలియన్ డాలర్లకంటే ఎక్కువ ఉన్నాయని, 2025 నాటికి రక్షణరంగ తయారీలో 25 బిలియన్ డాలర్లకు చేరుకోవాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. సి295 విమానం ఐదునుంచి పదిటన్నుల సామర్థ్యంతో ఉంటుంది. గరిష్టంగా 71 మంది ప్రయాణీకులు లేదా 50 మంది పారాట్రూపర్లు వ్యూహాత్మకరవాణాకు అనుకూలంగా ఉంటుంది. రవాణాకోసమే ఎక్కువ వినియోగిస్తారు.టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఒప్పందంజరిగిన 56 విమానాల్లో సెప్టెంబరు 2023 నాటికి 16, ఆగస్టు 2025 మధ్య వస్తాయి. ఇక మొదటిది మేడిన్ ఇండియా 2026 సెప్టెంబరునాటికి బయటకు వస్తుందని, 2031 నాటికి ఎనిమిది విమానాలుచొప్పున మొత్తం 56 విమానాలను అందచేస్తారని వెల్లడించారు.



## రేపు దేవదేవునికి పుష్పయాగం
### నేడు అంకురార్పణ

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారికి రేపు (మంగళవారం) నవంబర్ 1వ తేదీ మధ్యాహ్నం ఆగమోక్తంగా టిటిడి అధికారులు పుష్పయాగం నిర్వహించనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి. ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం మంగళవారం వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. రేపు ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె,చందనం,పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.

ఈ కారణంగా ఆలయంలో స్వామివారికి జరిగే అష్టదళపాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలు రద్దయ్యాయి.



### తిరుమలలో కొనసాగుతున్న
## భక్తుల రద్దీ!

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతపుసెలవులు ఆదివారం ఉదయం కూడా తిరుమలలో భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు కొండకు చేరుకోవడంతో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి భక్తుల లైన్లువెలుపల నాలుగు కిలో మీటర్ల వరకు చేరాయి. వెలుపల క్యూలైన్లలో గోవిందుని దర్శనానికి భక్తులు అవస్థలు పడుతున్నారు. ఆదివారం సాయంత్రానికి సర్వదర్శనంలో 24గంటలు సమయం నిరీక్షిస్తున్నారు. ఈ రద్దీ మంగళవారం వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆదివారం సాయంత్రం వరకు భక్తుల రద్దీ వెలుపల క్యూలైన్లలోనే కొనసాగుతోంది. సాయంత్రం వరకు 57వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

### బ్లాక్‌లో దొరికిన సుపథం
## ప్రవేశ టిక్కెట్లు

**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని చెంత భక్తితో,సేవాభావంతో సేవలందించాల్సిన ఓఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం చూపించి తిరుమల వెంకన్న సుపథం ప్రవేశదర్శనటిక్కెట్లను బ్లాక్‌లో అధికధరకు విక్రయించాడు. పోలీసుల విచారణతో ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చిన ఉదంతం ఇది.. 300 రూపాయలు దర్శన టిక్కెట్లను వందరెట్లు అధికధరకు భక్తులకు అందించి టిటిడి విజిలెన్స్‌కు పట్టుబడ్డాడు.

ఈ అక్రమాల్లో చిత్తూరుజిల్లాలోని కాణిపాకం వినాయక ఆల యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగాగా పనిచేసే కరుణాకర్ కీలకపాత్ర పోషించాడనేది ఫిర్యాదు. కాణిపాకం ఆలయంలో కరుణాకర్ ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగిగా సేవలందిస్తున్నాడు. తరచూ అతను తిరుమలకు వచ్చి తమకు తెలిసిన వారికి సుపథం దర్శనం చేయించేవాడని విజిలెన్స్ సమాచారం.

ఈ నేపథ్యంలో ఐదురోజుల క్రిందట కర్నాటకకు చెందిన 12మందిభక్తులకు 300 రూపాయలు సుపథం దర్శనం కోసం 32వేల రూపాయలు తీసుకుని దర్శన టిక్కెట్లు విక్రయించాడు. దీనిపై బాధిత భక్తుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కరుణాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కరుణాకర్‌పై తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## మన్నవరానికి త్వరలో పెద్ద కేంద్ర సంస్థ
### బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ వెల్లడి



**శ్రీకాళహస్తి,అక్టోబరు 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మన్నవరంలో త్వరలోనే ఓ పెద్ద కేంద్ర ప్రభుత్వ సంస్థ రాబోతుందని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ తెలిపారు. ఆదివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన 'మీట్‌ద ప్రెస్‌కు' కోలా ఆనంద్ ముఖ్యఅతిధిగా వచ్చారు.ఈ సందర్భంగా ఆయన దేశంలోనూ, రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వ విజయకేతాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2009లో కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిపిసి సారధ్యంలో భారీ పరిశ్రమను ఏర్పాటు చేసారు.అయితే తరువాత కాలంలో ఈ ప్రాజెక్టు రాజకీయ గ్రహణంలో కనుమరుగైంది.ఈ నేపథ్యంలో ఇక్కడ మరో కేంద్ర భారీ పరిశ్రమ రానున్నట్లు కోలా ఆనంద్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రజలు ఏకం కావాలి!**

నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. దానిని పరిరక్షించుటకు రాజకీయ పార్టీలే కాదు.ప్రజలు కూడా ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో నేడు రౌడీయిజం, దౌర్జన్యం, దోపిడి ఎక్కువైందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధికార పార్టీ 'పోలీసు రాజ్యాన్ని' నడిపిస్తున్నారని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే హక్కుల పరిరక్షణకు ప్రజలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆది నుంచి రాష్ట్రంలో బిజెపి ఆందోళనలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ ఎపెట్టిన ఇసుక విధానం దారుణమని విజయవాడలో బైఠాయించామన్నారు. ఇక కోవిడ్ వేళల్లో కూడా ఇళ్ల నుంచే ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేసిన ఏకైక పార్టీ బిజెపి అని వివరించారు.బిజెపి ఎప్పుడూ ప్రజల పక్షమే అని కోలా ఆనంద్ వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రస్తుతం నెలకొన్నవాతావరణం గత 40సంవత్సరాల్లో ఎప్పుడూ లేదన్నారు.అధికారం శాశ్వతం కాదని వైఎస్సార్సీ అధికారింలోకి వచ్చాక తిరుమలేశుని సన్నిధిలో రాజకీయ జోక్యం పెరిగిందని 'పలుకుబడి కల్గిన వారికి మాత్రమే శ్రీవారి దర్శనం'అన్నట్లు మారిందన్నారు.

**అమరావతి రాజధానికే బిజెపి కట్టుబాటు:**

భారత ప్రధాని నరేంద్రమోది శంకు స్థాపన చేసిన అమరావతి రాజధానికే కట్టుబడి ఉందన్నారు.ఈ మేరకు తిరుపతి లో అమిత్‌షా అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని రైతుల ఉద్యమానికి మద్దతు పలకాలని పిలుపు నిచ్చారని కోలా ఆనంద్‌కుమార్ వివరించారు. తమ పార్టీ మూడు రాజధానులకు వ్యతిరేకమని స్పష్టం చేసారు.ఒక రాజధాని నిర్మాణానికే దిక్కులేదు. ఉన్న ఆస్తుల్ని తాకట్టు ఎపెట్టి పరిపాలన సాగిస్తుందని,మూడు రాజధానులకు నిధులు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు.కేంద్రం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ స్టిక్కర్లను తగిలించుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

కేంద్రం అందిస్తున్న ఉచితబియ్యం, గృహాలు నిరుపేద లకు అందటం లేదని ఈ అంశాలను తాము ప్రణాళికా బద్ధంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు వివరించారు.శ్రీకాళహస్తిలో స్కిట్ మూత పడటానికి రెండు పార్టీలూ కారణమే అన్నారు. రాబోవు ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరగాలన్నదే తన ఆకాంక్ష అని వివరించారు. కాగా బిజెపి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ ఎక్కడ ఎన్నికలు జరిగినా విజయం సాధిస్తున్నామంటే నరేంద్రమోది పరిపాలనకు నిదర్శనం అన్నారు.




## సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లకు వేళాయె!
### రేపటి నుంచి టోకెన్ పొందితే అదేరోజు శ్రీవారి దర్శనం

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సాఫీగా...మరింత త్వరగా దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులకు అవకాశం కల్పిస్తూ తిరుపతిలో (రేపటినుంచి) నవంబర్ 1వతేదీ మంగళవారం నుంచి ఉచిత సర్వ దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. తిరుపతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు2లోని కౌంటర్లలో టోకెన్లు మంజూరుచేస్తారు. ఏరోజుకారోజు టైమ్ స్లాట్ టోకెన్లు పొందిన భక్తులు అదే రోజు ఆ సమయానికి కొండకు వస్తే నేరుగా క్యూలైన్లలో ఆలయంలోనికి చేరుకుని రెండుగంటల్లోపు స్వామి వారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చూడనున్నారు. శని,ఆదివారాలతోబాటు సోమ, బుధవారాల్లో రోజుకు 20వేలనుంచి 25వేల వరకు టోకెన్లు, మంగళ, గురు, శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవం దర్శనం చేయించేలా టైమ్‌స్లాట్ టోకెన్లు మంజూరుచేస్తారు. భక్తులు తమ ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు అందుకుంటారు. ఇదేగాక సాధారణ సర్వదర్శనంలో కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌ద్వారా స్వామివారిని దర్శించుకునే వెసలుబాటు కొనసాగుతుంది.

## రాజధాని రైతులపై అక్కసుతోనే పాదయాత్రను నిలువరిస్తున్న ప్రభుత్వం
### టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు



**సచివాలయం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాజధాని రైతులపై అక్కసుతోనే అమరావతి రైతుల మహాపాదయాత్రను అడ్డుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై టిడపిపి కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆదివారం రాజధాని అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని ఆగిపోయిన నిర్మాణాలను పూర్తి చేయాలని రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా రాజధానిలో ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోగా రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు తమఆవేదనను తెలియజేసేందుకు పాదయాత్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులన అడ్డుపెట్టుకుని ఆటంకాలు కలిగిస్తూ రైతులపై కేసులు పెడుతూ పాదయాత్రను అడ్డుకుంటున్నారన్నారు.

మూడు రాజధానుల పేరుతో చేసే ధర్నాకు మాత్రం ఎక్కడా ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం పోలీసులు ప్రోత్సహిస్తున్నారని దానికి సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేకపోయినా రెచ్చగొట్టే ధోరణిలో మహాపాదయాత్ర జరిగే ప్రాంతంలో ప్రత్యేకంగా మూడు రాజధానులు కావాలంటూ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ వివాదాలకు ప్రోత్సహిస్తున్నారన్నారు. రైతులు తలపెట్టిన పాదయాత్ర ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయస్థానం సహకారంతో నిలిచిపోయిన దగ్గరనుంచి అరసవల్లి వరకు కొనసాగిస్తామన్నారు. రైతులపై అర్థరహితమైన విమర్శలు చేస్తూ అధికార పార్టీ నేతలు మూడు రాజధానులు అవసరం అంటూ అన్ని ప్రాంతాలనురెచ్చగొట్టి విద్వేషాలను ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. మూడు ప్రాంతాలకు మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై ఏ ప్రాంత ప్రజలు కూడా సంతృప్తిగా లేరని ఈ విషయంపై అవసరం అయితే అఖిలపక్ష పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి తప్ప గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజధానిని మార్చడం సరికాదని దీనిపై న్యాయస్థానం సైతం పలుమార్లు రైతులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయని గుర్తు చేశారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు
### ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు



**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 30, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్టవంతమైన చర్యలు చేపట్టినట్టు ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప జిల్లా చాపాడు మండలంలోని చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ముగ్గురు వ్యక్తులు విద్యుత్ షాక్‌కుగురై మరణించిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రైతులు మృతి చెందారని పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు. విద్యుత్ స్టార్టర్‌లను దొంగల బారి నుంచి రక్షించుకునేందుకు రైతులు మోటారుకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సర్వీసు వైర్ నుంచి జిఐ వైరుతో స్టార్టర్ బాక్స్‌కు అనుసంధానం చేసినట్టు తెలిసిందన్నారు. ఆ జిఐ వైరు తగిలి రైతులు మృతి చెందినట్టు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కొందరు రైతులు అనధికారికంగా విద్యుత్‌ను వాడుతూ ప్రమాదాలకు గురవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా నియంత్రికల ఫ్యూజులు కాలిపోయిన సందర్భాల్లో రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి ఎటువంటి సమాచారం అందించకుండా తామే స్వయంగా ఫ్యూజులు వేసేందుకు సిద్ధపడడం చాలా ప్రమాదకరమని తెలిపారు. ఇక భవన నిర్మాణాల సమయంలో కూడా నిర్మాణదారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకుండా అజాగ్రత్తగా ఉండడం కూడా ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతోందన్నారు. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు వీలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఎక్కడైనా తెగిపడి నట్లయితే వ్యక్తులు వాటిని నేరుగా తాకకూడదని వెంటనే తమ సమీపంలోని విద్యుత్ శాఖ సిబ్బందికి గానీ లేదా అధికారులకు గానీ, లేదా టోల్ ఫ్రీ నెంబరు 1912 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వినియోగదారులు తమ భవనాల ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు నాణ్యత (ఐఎస్‌ఐ)కలిగి వున్న విద్యుత్ వైర్లు స్విచ్‌లు, పరికరాలను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గృహాల్లోని స్విచ్ బోర్డులను పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చుకోవాలని, ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్‌కు ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్ పైప్ ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల్ని అరికట్టవచ్చన్నారు. గృహాల డాబాలపైన దుస్తులు ఆరవేసేటప్పుడు, గృహ నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన, సమీపాన విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణచర్యల పట్ల వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేశామని, భద్రతా అంశాలపై నిరంతర ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో తరచూ సమావేశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వినియోగదారులు విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సంస్థకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన ఎస్సీ,ఎస్టీ వినియోగ దారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల కచ్చితంగా కొనసాగుతుందని తెలిపారు. దీనిపై ఎటువంటి అసహలను నమ్మవద్దని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కొండెక్కిన రూ.300 దర్శన టిక్కెట్ల కరెంట్ బుకింగ్ !




### కౌంటర్లకు చరమగీతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సామాన్య భక్తులు సైతం త్వరగా దర్శనం చేసుకునేలా తిరు మల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని శ్రీనివాసం వసతిసముదాయంలో ఉన్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కరెంట్‌బుకింగ్ కౌంటర్‌కు చరమగీతం పాడింది. ఈ కౌంటర్ ద్వారా రెండు సంవత్సరాల క్రిందట రోజుకు రెండువేల టిక్కెట్లు వరకు ఏరోజు దర్శనం ఆ రోజుకు సంబంధించి జారీచేసేవారు. ఈ కౌంటర్‌ద్వారా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన సామాన్యభక్తులేగాక తెలుగురాష్ట్రాల భక్తులు తిరుపతికి చేరుకుని క్యూలైన్లలో నిలబడి పొందేవారు. టిక్కెట్లు అందుకున్న భక్తులు శ్రీనివాసం వసతిసముదాయం వద్ద నుంచే ఆర్టీసి బస్సుల్లో కొండకు చేరుకుని ప్రశాంతంగా ఇష్టదైవాన్ని దర్శించుకునే సదుపాయం ఉండేది. అయితే 2020లో కరోనా కారణంగా ఈ ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల జారీ కరెంట్‌బుకింగ్ కౌంటర్‌ను కూడా మూసివేశారు. ఆ తరువాత 2022 మార్చినెల నుంచి సాధారణ దర్శనాలు అమలుచేస్తున్నా ఈ కరెంట్‌బుకింగ్ కౌంటర్‌ను తిరిగి పునరుద్ధరణ చేయలేదు. ఇదే సమయంలో ఆఫ్‌లైన్‌లో ఉచిత సర్వదర్శన టైమ్ స్లాట్ టోకెన్లు జారీచేసే కౌంటర్లను పునరుద్ధరించ నున్న టిటిడి అధికారులు కరెంట్ బుకింగ్ 300 రూపాయలు టిక్కెట్ కౌంటర్‌ను పున:ప్రారంభిస్తే టిటిడికి ఆదాయంతోబాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు మరింతమంది సులభంగా వెంకన్నను దర్శించుకునే వీలుకలుగుతుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు చెందిన సామాన్యభక్తులు, ఎటువంటి సిఫార్సులేఖలు లేకుండా నేరుగా స్వామివారి దర్శనం చేసుకునే భక్తులకు సాధారణ సర్వదర్శనం శరణ్యమైంది.

ప్రస్తుతం టిటిడి యాజమాన్యం అవసరాలకనుగుణంగా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లతోబాటు ఆర్జితసేవలు చివరకు అంగప్రదక్షణ, వృద్ధులు, దివ్యాంగుల దర్శనాలను ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్ చేసేసింది. అన్ని దర్శనాలు ఆన్‌లైన్‌లోనే భక్తులు ముందుగా బుక్‌చేసుకుని ఆయా తేదీల్లో తిరుమలకు రావలసి ఉంది. రోజువారీగా అంగ ప్రదక్షణ (శుక్రవారం మినహాయించి) 750 ఉచిత టోకెన్లు,వెయ్యిమందికి ప్రత్యేక దర్శనాల ఉచిత టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్నారు. దీనివల్ల చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యభక్తులు ఈ టోకెన్లను పొందలేకపోతు న్నారనేది అత్యధికశాతంమంది భక్తుల ఆవేదన. ఈ కారణాలతో తిరుపతిలో కరెంట్‌బుకింగ్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు జారీచేసేలా పునరుద్ధరణచేస్తే మరికొంతమంది సామాన్యభక్తులకు వెంకన్న దర్శనం అందు బాటులోకి వస్తుందనేది కూడా భక్తులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే శ్రీవాణి విఐపి బ్రేక్‌దర్శనాల టిక్కెట్లు తిరుపతి మాధవంలో ప్రత్యేక కౌంటర్లలో జారీచేయను న్నారు. వీరికి వసతి కూడా ఇందులోనే అందుబాటు లోకి తీసుకురానున్నారు. మరి టిటిడి అధికారుల, పాలకమండలి ఆ దిశగా స్పందిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు.



# దీని నుంచి కూడ నేను పాస్ అవుతా

## షాకింగ్ న్యూస్ చెప్పిన స్టార్‌బ్యూటీ సమంత...

సౌత్‌తోపాటు పాన్‌ఇండియా మార్కెట్‌లో కూడ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన సత్తా నిరూపించుకున్న సంగతి తెలిసిందే. ఆమెఇపుడు తాజాగా యశోద పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతోంది.. ఇదిలా ఉంటే సమంత తాజాగా పెట్టిన పోస్ట్ షాకింగ్‌గా మారింది.. ఇందులో సమంత కొన్నాళ్లుగా కండరాలకు సంబంధించి మాయో సైటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నానని అయితే. ఇపుడే ఈ విషయాన్ని చెప్పకూడ దనుకున్నానని, కానీ దీని నుంచి తీసుకుంటున్న ట్రీట్మెంట్‌తో పూర్తిగా కోలుకోవటానికి మరి కొంత సమయం పడుతుందని వైద్యులు చెప్పారని, అందుకే ఇపుడే చెబుతున్నానని, అయితే దీని నుంచి కచ్చితంగా నేను కోలుకుంటానని డాక్టర్ చెప్పారని ఆమె పేర్కొంది. మానసికంగా అలాగే శారీరకంగా కూడ మంచి రోజులు ఉన్నాయి. చెడ్డరోజులు కూడ ఉన్నాయి.. కచ్చితంగా దీని నుంచి కూడ నేను పాస్ అవుతానని సమంత పేర్కొన్నారు.. దీంతో సామ్ నుంచి ఊహించని ఈ పోస్ట్ అభిమానుల్లో షాకింగ్‌గా మారింది.. ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

**సమంత త్వరగా కోలుకోవాలి: మెగాస్టార్ చిరంజీవి**



స్టార్ హీరోయిన్ సమంత పోస్ట్‌కు మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. 'డియర్ సామ్.. కాలానుగుణంగా మన జీవితాల్లో సవాళ్లు వస్తాయి. బహుశా మన సొంత అంతర్గత శక్తిని కనుగొనటానికి వీలు కల్పిస్తుంది.. మీరు అంతకన్నా ఎక్కువ అంతర్గత బలంతో అద్భుతమైన అమ్మాయి నేను కచ్చితంగా అనుకుంటున్నాను.. మీరు ఈ సవాలును కూడ అధిగమిస్తారు. అతి త్వరలో మీ అందరికీ ధైర్యం మరియు కొనసాగాలని కోరుకుంటున్నాను. దేవుడు నీ తోడు ఉండు గాక.. అని అన్నారు.. సామ్ త్వరగా కోలుకోవాలని మరియు తన అద్భుతమైన నటనతో మళ్లీ తమ హృదయాలను గెలుచుకోవాలని ఫ్యాన్స్ అందరూ కోరుకుంటున్నారు.. కాగా సామ్ తదుపరి చిత్రం 'యశోద' నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం విదితమే.



**ఎన్టీఆర్ ట్వీట్:** సమంత ట్వీట్‌కు టాలీవుడ్ యంగ్‌టైగర్ ఎన్టీఆర్ రీట్వీట్ చేశారు.. 'నువ్వు త్వరగా కోలుకోవాలి.. నీకు ఆ వ్యాధి నుంచి కోలుకునే శక్తిని దేవుడు అందించాలని కోరుకుంటున్నానని పోస్ట్‌చేశారు. ఎన్టీఆర్ చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# రామ్ అల్లాడి దర్శకత్వంలో 'పేజెస్'

న్యూయార్క్ ప్రాంత వాసి అయిన చిత్ర దర్శకుడు రామ్ అల్లాడి అనేక అంతర్జాతీయ పురస్కారాలను, ప్రశంసలను అందుకున్నారు. ఇపుడు మహిళలు, స్వేచ్ఛపై ఆధారపడిన పేజెస్ అనే రాజకీయ నేపథ్య చిత్రంతో వస్తున్నారు. ఈసినిమా టీజర్ ఈ మధ్యే విడుదలైంది.. ఆసక్తికరంగా ఉండటంతో పాటు అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది.. పేజెస్ చిత్రాన్ని హింద, బెంగాలీ, కన్నడ, మలయాళ, తెలుగు, తమిళ, ఆంగ్ల భాషల్లో రూపొంది స్తున్నా రు.. ఫిమేల్ ఓరియెంటెడ్ చిత్రమిది. ఇందులో కల్పనా తివారీ ప్రధాన పాత్రలో నటించారు.. దర్శకుడు రామ్



అల్లాడి మాట్లాడారు. సామాజిక స్వేచ్ఛకు, వ్యక్తిగత స్వేచ్ఛకు మధ్య ఉన్న వ్యత్యాసరం మాచిత్రంలో మరో ప్రధ్యాన అంశం అన్నారు . స్వాతంత్ర్యానంతర పరిణామాల వల్ల ప్రభావితమైన ఒక రాజకీయ కుటుంబ నేపథ్యంలో సాగే సినిమా అన్నారు. ఢిల్లీ, భారత-పాకిస్థాన్ సరిహద్దు. బంగ్లాదేశ్ లోని నవఖాలి, తెలంగాణప్రాంతాల్లో ముడిపడిన కథ ఆన్నారు. రెండ దశాబ్దాల నా ప్రవాస భారతీయ జీవితం నన్ను కథ రాయటానికి ప్రభావితం చేసిందన్నారు.. ఇది పూర్తిస్థాయి కల్పిత కథ అని, ఈచిత్రంలో కల్పనా తివారీ తోఆపటు మరో ముగ్గురు మహిళలు ప్రధానపాత్రల్లో నటించారన్నారు. హైదరాబాద్, వరంగల్, పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు, కథ,స్క్రీన్‌ప్లే, ఛాయాగ్రహణం, సంగీతం ఈసినిమాలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# 'అభిరామ్' నుంచి మెలోడీ సాంగ్



లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై యష్‌రాజ్, నాంది సినిమా ఫేమ్ నవిమి గాయక్ జంటగా రామకృష్ణార్జున్ దర్శకత్వంలో జింకా శ్రీనివాసులు నిర్మించిన చిత్రం అభిరామ్.. ఈచిత్రం నుంచి విడుదలైన సైదులో సైదులా పాట ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. ఈచిత్రంలో పాటలు టిప్స్ ద్వారా విడుదల అవుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైందీ చిత్రం.. ఈసందర్భంగా ఈచిత్రం నుంచి చాల్లే చాల్లే.. లిరికల్ సాంగ్‌ను దర్శకుడు శివ నిర్వాణ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. ఈచిత్రం నుంచి ఇలాంటి మెలోడీ సాంగ్‌ను చూడటం జరిగిందన్నారు. ఈ పాటను వింటుంటే ఇంకా వినాలనిపిస్తోందన్నారు. మీనాక్షి భుజంగ్ మ్యూజిక్ బాగుందన్నారు. విజువల్స్ కూడ ఆకట్టుకున్నాయన్నారు. హీరో, హీరోయిన్లు చాలా బాగా చేశారన్నారు. ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత జింకా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈచిత్రంలోహీరో హీరోయిన్లు పోటీపడి నటించారన్నారు. లవ్, యాక్షన్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికతో ఒక వినూత్నమైన కథాంశంతో తెరకెక్కుతోందన్నారు. త్వరలో



న్యూ ఈవెంట్ లుక్
ఫరియా అబ్దుల్లా

# 'బేడియా' నుంచి తుంకేశ్వరి.. పాట

బాలీవుడ్ యంగ్ స్టారన వరుణ్‌ధావన్,కృతిసనన్ జంటగా నటిస్తున్న సినిమా బేడియా.. ఈచిత్రాన్ని తొలి క్రియేచర్ కామెడీ మూవీగా దర్శకుడు అమర్ కౌశిక్ తెరకెక్కిస్తున్నారు. జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాడాక్ ఫిలింస్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. దినేష్ విజాన్ నిర్మాత.. హిందీతోపాటు తెలుగులో తోడేలు టైటిల్‌తో నవంబర్ 25న విడుదల చేయనున్నారు. తాజాగా బేడియా నుంచి తుంకేశ్వరి అనే పాటను విడుదల చేశారు. డాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేసిన ఈపాట ఫిల్మ్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది.. తుంకేశ్వరి పాటలో వరుణ్ కృతి డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.. ఈ పాటలో స్టార్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ చేసిన స్పెషల్ అప్పియరెన్స్ అసలైన హైలెట్‌గా నిలిచింది. సచిన్ జిగర్ స్వరపరిచారు.. ఈ పాటను తెలుగులో కార్తీక్, అనూష మణి పాడారు. వరుణ్ ధావన్ మాట్లాడుతూ, ఫ్లోర్ అదిరిపోయేలా డాన్స్ నెంబర్ అన్నారు థియేటర్‌లో



ఆడియెన్స్ ఈపాటకు స్టెప్పులేస్తారని అన్నారు. ఈపాటలో పెర్ఫార్మ్ చేయటాన్ని ఎంజాయ్ చేశానని, క్యాచీ లిరిక్స్, మంచి ట్యూన్‌తో ఈ పాట మీకు బాగా నచ్చుతుందన్నారు. కృతిసనన్ మాట్లాడుతూ, వరుణ్ దావన్ సరసన ఇలాంటి పాటలో కన్పించి చాలా రోజులవుతుందన్నారు. ఈ పాట షూటింగ్ టైమ్‌ను ఎంజాయ్ చేశామన్నారు. ఇదొక మంచి ఎక్స్‌పీరియన్స్ అని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 25న పాన్ ఇండియా స్థాయిలో హిందీ, తెలుగు , తమిళ భాషల్లో విడుదల కానుంది.. త్రీడీఫార్మాట్‌లో కూడ ఈసినిమా రిలీజ్ కానుండటం విశేషం

# వేడుకగా తిమ్మాపూర్ గ్రామం దత్తత కార్యక్రమం


సక్సెస్‌ఫుల్ నిర్మాత అభిషేక్ అగర్వాల్... మంచిహిట్ సినిమాలను అందించటమే కాకుండా సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో కూడ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా మరో అడుగు ముందుకు వేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామాన్ని ఆయన దత్తత తీసుకున్నారు.. అభిషేక్ అగర్వాల్ , ఆయన కుటుంబం చంద్ర కళ ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారు.. తన తండ్రి తేజ్ నారాయణ్ అగర్వాల్ 60వ పుట్టినరోజు,దివంగత అమ్మమ్మ చంద్రకళ 90వ జయంతి సందర్భంగా తిమ్మాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.. చంద్రకళ ఫౌండేషన్ 3వ సార్థక్ దివస్‌ను హైదరాబాద్‌లోని జెఆర్పీ కన్వెన్షన్‌లో ఘనంగా



నిర్వహించారు. అభిషేక్ అగర్వాల్, తేజ్ నారాయణ్ అగర్వాల్, అనుపమ్ ఖేర్, వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషీ, పివి సింధు, ఉత్తరప్రదేశ్ మంత్రి నందగోపాల్, కావ్యరెడ్డి, స్నేహలతా అగర్వాల్, విశాంత్ అగర్వాల్, అర్చన అగర్వాల్, సోనమ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.. తిమ్మాపూర్ విలేజ్ మైల్‌స్టోన్‌ను ఆవిష్కరించారు.. తిమ్మాపూర్ గ్రామ విద్యార్థులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనుపమ్‌ఖేర్ మాట్లాడుతూ, అభిషేక్ అగర్వాల్ కుటుంబం ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టిందనాౡఉ. అభిషేక్ అగర్వాల్ తండ్రి పుట్టినరోజున గ్రామాన్ని దత్తత తీసుకోవటం మరింత ఆనందకరమైన విషయం అన్నారు. గొప్ప పనులు చేసేవారికి అందరి ఆశీస్సులు ఉంటాయన్నారు.. అభిషేక్ అగర్వాల్ వెంట మేం ఉంటామన్నారు.. తిమ్మాపూర్ లో మళ్లీ కలుస్తాం అన్నారు. కార్యక్రమంలో పివి సింధు, పల్లవి జోషీ, వివేక్ అగ్నిహోత్రి, శ్రీమతి కావ్యరెడ్డి, యుపి మంత్రి నందగోపాల్, కాశీ సుధీర్ తదితరులు మాట్లాఆరు.

# లండన్‌లో సూపర్‌స్టార్ ఫ్యామిలీ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యామిలీ తాజాగా లండన్‌లో హాలిడే ను ఎంజాయ్ చేస్తున్నారు.. తన ప్రియమైన భార్య నమ్రత, పిల్లలతో ఆనందంగా ఉన్న సందర్భాలకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇందులో సూపర్‌స్టార్ మహేష్ బాబు చాలా అద్భుతంగా కన్పిస్తు న్నారు. నమ్రత శిరోద్కర్ తన ఇన్‌స్టా ప్రొఫైల్‌కి తన భర్త, పిల్లలు, స్నేహి తులతో కలిసి ఫోజు లిచ్చిన మరో సెల్ఫీని షేర్ చేశారామె.. క్షణాల్లో ఇవి వైరల్‌గా మారాయి.. మహేష్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. ఇదిలా ఉంటే మహేష్ బాబు తదుపరి ప్రాజెక్టు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఎస్‌ఎంబి 28లో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం తదుపరి షెడ్యూల్ నవంబర్ మొదటి వారం నుంచి ప్రారంభం కానుంది.



# మీ మనస్సులో ఉండిపోయే సినిమా

## 'అనుకోని ప్రయాణం' సక్సెస్‌మీట్‌లో రాజేంద్రప్రసాద్

'నటకిరీటి' రాజేంద్రప్రసాద్, నరసింహరాజు, ప్రధానపాత్రల్లో ఆపిల్ క్రియేషన్స్ బ్యానర్‌పై డాక్టర్ జగన్‌మోహన్ డి.వై నిర్మాతగా వెంకటేష్ పెదిరెడల్ల దర్శకత్వంలో రూపొందిన చిత్రం అనుకోని ప్రయాణం.. బెక్కం వేణుగోపాల్ సమర్పణలో అక్టోబర్ 28న థియేటర్లలో ఈచిత్రం విడుదలై హిట్ అందుకుంది.. ఈచిత్రానికి అన్నివర్గాలనుంచి అపూర్ణ ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో



యూనిట్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఒక మంచి సినిమా వస్తే తెలుగు ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో అనుకోని ప్రయాణం మరోసారి రుజువు చేసిందన్నారు. ఇంత అద్భుతమైన టాక్ రావటానికి కారణమైన ప్రేక్షకులకు హృదయపూర్వక సమస్కారాలు అని అన్నాను. ప్రతి ఒక్కరూ పాజిటివ్ రివ్యూలు ఇచ్చారన్నారు. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తుంటాయన్నారు.. ఈచిత్రం చూశాక ప్రేక్షకులు గొప్ప ఫీలింగ్‌ను ఇంటివరకూ తీసు కెళ్తున్నారన్నారు. ఈ ఫీలింగ్ పక్కవారితో పంచుకుంటే మంచి సినిమా తీయటానికి మేం పడిన తపనకు తగిన ఫలితం దక్కినట్టు అవుతుందన్నారు. శివ గుర్తుండిపోయే పాటలు చేశారన్నారు. సినిమా చూసిన ప్రేక్షకులు స్పందించిన తీరును మర్చిపోలేనన్నారు.. ఈసినిమాను మిగతా భాషల్లో కూడ డబ్‌చేసి అందిస్తామన్నారు. మీ మనస్సులో ఉండిపోయే సినిమా అన్నారు ఈసినిమాను మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో దర్శకుడు వెంకటేష్ పెదిరెడ్ల, నిర్మాత డాక్టర్ జగన్‌మోహన్ డి.వై తదితరులు మాట్లాడారు.

# గ్రాండ్‌గా 'రూమ్' ఫస్ట్‌లుక్ రిలీజ్



అశ్విన్, రమష్.కె సమర్పనలో పద్మావతి పిక్చర్స్ పతాకంపై అభిషేక్ వర్మ, మనోచిత్ర జంటగా పద్మమగన్ దర్శకత్వంలో వి.ఎస్.సుబ్బారావు నిర్మించిన చిత్రం రూమ్.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, నటుడు బెనర్జీ, నిర్మాత రామ్‌రాజ్ చేతులమీదుగా రూమ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వీరితోపాటు యూనిట్ సభుయలు పాల్గొన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ , గ్యాంగ్‌లీడర్ వంటి ఎన్నో పెద్ద సినిమాల డిస్ట్రిబ్యూషన్ చేసిన సుబ్బారావు అఖండ కూడ పెద్ద విజయం సాధిస్తుందని నమ్మి డిస్ట్రిబ్యూషన్ చేశారని, అటువంటి వ్యక్తి రూమ్ సినిమాను నిర్మిస్తున్నారన్నారు. నిర్మాత రామరాజుగారి అబ్బాయి అభిషేక్ వర్మ హీరోగా నటించాడని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈచిత్రం హిట్ అవ్వాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత సుబ్బారావు, నిర్మాత రామరాజ్, నటుడు బెనర్జీ, దర్శకుడు పద్మ మగన్, హీరోయిన్ మనోచిత్ర, హీరో అభిషేక్ వర్మ, సహనిర్మాత అశ్విన్, సంగీత దర్శకుడు వినోద్ యాజమాన్య, చీఫ్‌గెస్ట్ దర్శకుడు కన్మణి మాట్లాడారు.

# ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది

## -'లైక్, షేర్ సబ్‌స్క్రైబ్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

ప్రామిసింగ్ హీరో సంతోష్ శోభన్, దర్శకుడు మేర్లపాక గాంధీ తాజా చిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. వెంకట్ బోయనపల్లి , నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నవంబర్ 4న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు..నాచురల్‌స్టార్ నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకులు మారుతి , నందిని రెడ్డి పాల్గొన్నారు.. నాని మాట్లాడుతూ, సంతోష్ శోభన్ చాలా పరిణితితో నటించాడని



అన్నారు. అపుడే దర్శకునితో చెప్పానని సంతోష్‌లో నన్ను చూసుకున్నాన అని అన్నారు. మేమిద్దరం ఇంద్రగంటి స్కూల్ నుంచే వచ్చామన్నారు. సంతోష్ చాలా సినిమాలు చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంతో వరుసగా విజయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, గాంధీ టైమింగ్ నాకు చాలా ఇష్టం అన్నారు. సంతోష్ శోభన్ నానిని గురువులా భావించి మంచి నటుడిగా ఎదగటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో బెస్ట్ ఇచ్చిన నాని గారు ఇక్కడికి రావటం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఆయనతో మళ్లీ కలిసి పనిచేయాలన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, నానిగారు ఇచ్చిన కాంప్లిమెంట్ మర్చిపోలేనిదని అన్నారు. అందరూ ఈసినిమాను చూసి ఎంజాయ్ చేయాలన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మేర్లపాక గాంధీ, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సుదర్శన్, నందిని రెడ్డి , ప్రవీణ్ లక్కరాజు తదితరులు మాట్లాడారు.

# వేలమందికి వెలుగునిస్తోంది..



**నాన్న ఐఎఎస్ అధికారి. కూతురు అన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్! బద్ధకం.. మొద్దు' అని ఇంటా, బయటా అంటుంటే, డిస్లెక్సియాతో బాధపడుతున్న ఆ చిన్నారికి ఏం చెప్పాలో తెలిసేదికాదు. ఆ సమస్య నుంచి బయటపడి ఐరాస సాయంతో తనలాంటి కొన్ని వేలమందికి అండగా నిలుస్తోన్న 24 ఏళ్ల అక్షయ అఖిలన్ గూర్చి తెలుసుంది.**

నాన్న ఐఎఎస్ అధికారి కావడంతో చిన్నతనంలోనే దేశమంతా తిరిగా. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నాక.. చెన్నైలో స్థిరపడ్డాం. చిన్నప్పుడు చదువంటే బాగా భయపడేదాన్ని ఎంత చదివినా గుర్తుండేది కాదు. చక్కగా రాయనూలేదు. ఒత్తిడి చేస్తే చిరాకు. కోపం అన్ని పరీక్షల్లోనూ ఫెయిలే. బడిలో అమ్మానాన్నల్ని పిలిచి 'మీ అమ్మాయి కోసం మరో స్కూల్ చూసుకోండి' అనేవారు. బద్ధకస్తురాలినని ఇంట్లోనూ అనుకొనేవారు. ఎంత చెప్పినా నా సమస్యేంటో వాళ్లకి అర్థమయ్యేది కాదు. అప్పుడే 'తారే జమీన్ పర్' హిందీ సినిమా వచ్చింది. దాన్ని ఎన్నిసార్లు చూశానో నా ఇబ్బంది ఇదీ అని అమ్మానాన్నలకు ఆ సినిమా చూపించా. వాళ్లు కంగారుపడి మానసిక వైద్యుల్ని సంప్రదించారు. నాకు 'డిస్లెక్సియా' ఉందని వాళ్లు తేల్చారు. ప్రత్యేక తరగతులు కౌన్సెలింగ్ సాయంతో చదివించారు. పదోతరగతికి వచ్చేసరికి జ్ఞాపకశక్తి మెరుగయ్యింది. నాన్న అధికారులతో మాట్లాడి నాకోసం అదనపు సమయం, స్పెల్లింగ్‌ల విషయంలో వెసులుబాటు లాంటి అనుమతులు తీసుకున్నారు.

పదిలో 70శాతం, ప్లస్ 1 ప్లస్‌టూల్లోనూ 80 శాతం మార్కులు తెచ్చుకున్నా.

**ఐరాస ఆహ్వానం...** క్రమంగా చదువుపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా సైకాలజీ మీద ఇష్టం ఏర్పడింది. సైకాలజీ, మానవహక్కుల్లో నాలుగు డిగ్రీలు చేశా. ప్రస్తుతం భారత్ యూనివర్సిటీలో లా చేస్తున్నా. మానవహక్కుల్లో పిజి చేస్తున్నప్పుడు నాలాంటి వారికి ఐక్యరాజ్యసమితిలో ఇంటర్న్‌షిప్ అవకాశముందని తెలిసింది. దరఖాస్తు చేసుకుంటే చాలా వడపోతల తర్వాత మానవహక్కులు, డబ్ల్యూహెచ్‌లో విభాగాల్లో ఇంటర్న్‌షిప్‌కి అనుమతిచారు. 2019లో.. 8 నెలల జెనీవాలోనే ఉన్నా. భారత్‌లోని బాలికలు, ఆడవాళ్ల మానసిక పరిస్థితి. మానవహక్కులపై అధ్యయనం చేసి ఐరాసకు నివేదిక ఇచ్చా. మన దేశంలో మానవహక్కుల చట్టాలు బానే ఉన్నా. అమల్లోనే ఇబ్బంది ఉందని నా అధ్యయనంలో తెలిసింది. నాన్న కోరిక మేరకు సివిల్స్ రాద్దామని ఉండేది. దానికి మించిన సేవ అవసరముందని హక్కుల పోరాటాన్ని లక్ష్యంగా పెట్టుకున్నా

**సివిల్స్‌ని మించిన లక్ష్యంతో..** మహిళలు, యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన తేవాలనే లక్ష్యంతో.. 2020లో 'హైబిస్కస్ ఫౌండేషన్' పేరుతో సోషల్ మీడియా పేజీ మొదలుపెట్టా అనూహ్య స్పందన వచ్చింది. చదవలేక పోతున్నా. కౌన్సెలింగ్‌కి డబ్బుల్లేవు. నా మానసిక స్థితి సరిగా లేదు. 'గైడెన్స్ ఇచ్చేవాళ్లు కావాలి'.. ఇలా ఎంతో మంది సంప్రదించారు. ఒక్కదాన్నే మొదలుపెట్టినా, తర్వాత నాతో చేయి కలపడానికి 500 మంది వరకూ ముందు కొచ్చారు. ప్రభుత్వంతో కలిసి పనిచేసే అవకాశమూఐ వచ్చింది. వీటికి డబ్బులు కావాలి కదా.. అందుకే 'జాబ్స్ లింక్, క్రిశ్చన్‌క్లొడ్ శిక్షణ సంస్థలు స్థాపించాను. వాటిపై ఆదాయంతో ఫౌండేషన్ కోసం పెద్ద సంఖ్యలో కౌన్సెలర్లను నియమించుకోగలిగా. మానవ హక్కుల న్యాయవాదుల బృందంతో.. మహిళల మీద దాష్టీకాలపై పోరాడుతున్నాం. పాఠశాలల్లో పార్యవరణ పాఠాలు నేర్పిస్తున్నాం. ఐరాసతో కలిసి లింగసమానత్వంపైన అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. ఏడాదిన్నరలో తమిళనాడు, ఎంపి, తెలంగాణల నుంచి 40 వేల మందికి పైగా మహిళలకు ప్రయోజనం చేకూర్చగలిగామన్నది తృప్తినిచ్చే అంశం.

పరిష్కారం కోసం ఆరాటం... ఈ ఏడాది 'తమిళనాడు యూత్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ 'సమావేశం నిర్వహించాం. 300 మంది యువతి పాల్గొని పరిష్కారాల్ని సూచించారు. వాటితో ఐరాసమితికి నివేదిక అందించా. నా తపనని గుర్తించి యుకెకి చెందిన దెయిర్‌వరల్డ్ సంస్థ విద్యపై అవగాహన కల్పించేందుకు 'గ్లోబల్ యూత్ అంబాసిడర్‌గా నియమించింది. థెరపిస్టుగా విధులు నిర్వహిస్తున్నా. మానవ హక్కుల కోర్టులో కేసులూ వాదిస్తున్నా. ఆపదలో ఉన్న మహిళల కోసం ఎంత చేసినా తక్కువ. ❑

# కేదారేశ్వర వ్రతము



**కేదారము** అనగా వరిపంట పండే మాగాణమని అర్థము. కేదారేశ్వరుడు ప్రధానంగా ప్రధాన ఆహార ధాన్యమైన వరికి అధిపతి, అంటే మనకు అవసరమైన జవసత్వాల నిచ్చి, తద్వారా సంతానోత్పత్తి ఆరోగ్యకరంగా జరిగి వంశాభివృద్ధి జరిగేలా అనుగ్రహిస్తాడు. కార్తీక మాసములో చంద్రుడు కృత్తిక నక్షత్రంతో కలిసి వున్న రోజు కార్తిక పౌర్ణమి, కార్తీక మాసపు సోమవారాలలోను కేదార్వేరవ్రతం ఆచరించిన వాళ్ళకు సిరిసంపదలు, అన్న వస్త్రాలక లోటులేకుండా వుంటుందని భక్తుల నమ్మకం. ఉత్తర భారతంలో గోధుమలు ప్రధాన పంటగా వున్నప్పటికీ, కేదారేశ్వరుని పూజకు వరి కంకులను సమర్పించి అక్కడ లభించే సువాసనాభరితమైన బియ్యముతో తయారుచేసిన పొంగలిని దేవునికి నివేదిస్తారు. అంటే, శివుడు నేలలోని పోషక ధాతువుల రూపంలో పంటకు పోషణనిచ్చి మనిషికి సహకరిస్తారనే భావంతో భక్తులు అన్ని రకాల కూరగాయలతో శుచిగా వండి సమర్పించు కుంటారు. దీపావళి రోజున చాలా ప్రాంతాలలో శుచిగా పగలు ఉపవాసముండి. బియ్యము పైన శివపార్వతులను ప్రతిష్ఠించుకుని, 21 పత్రులు, పసుపుకొమ్ములు, ఎండు ఖర్జూరాలు, బియ్యముతో చేసిన ఫలహారాలతోబాటు, 21 ముడులున్న తోరణమును తయారుచేసి వ్రతమాచరించడం అనాదిగా వస్తున్న ఆచారం. వ్రతంలో 21వ సంఖ్యకు ప్రాముఖ్యత ఎందుకంటే, శివుడు పుట్టినప్పుడు ఏక వింశతి(21) దోషాలుంటాయి. కేదారుని పూజించడం వల్ల ఈ దోషాలు నశిస్తాయి. మనం సమర్పించే నైవేద్య వస్తువులలో 21 దోషాలకు ఒక్కొక్కటి చొప్పున సమర్పణ చేస్తున్నాం. ఈ వ్రతాన్ని తొలుత హిమవంతుని పుత్రికగా జన్మించిన పార్వతీమాత నియమ నిష్ఠలతో ఆచరించి ఆ పరమశివుని తనువులో సగభాగం పొందిందని పురాణాలలో చెప్పబడింది. సూర్యుడు అగ్ని స్వరూపంలో శివుని మూడోకన్నులో కాలాగ్ని రూపంలో దాగివున్నాడు. పాలు-పెరుగుతో శుక్రుని, తేనెతో గురువును, నెయ్యితో శనీశ్వరుని, కూరలతో చంద్రుని. ఫలాలతో బుధుని, బ్రాహ్మణుల ఉపదారంతో కుజుని సేవించిన ఫలం ఈ వ్రతాన్ని చేయడం వల్ల లభిస్తుంది. అనగా, కేదారేశుని పూజించడం వల్ల పరోక్షంగా మొత్తం నవగ్రహాలను పూజించిన ఫలం దక్కుతుంది. కావున, ఆ ఆదిదంపతుల వలె భార్యాభర్తలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతానవంతులై చిరకాలం వర్ధిల్లటానికి ఈ వ్రతాన్ని దంపతులుగా కూర్చుని ఆచరించటం ముఖ్యం. కాబట్టి, ఈ వ్రతమాచరించి సకల జనులకూ, కేదార్శ్వేరుని అనుగ్రహాశీర్వాదాలు ప్రాప్తించాలని కోరుకుందాం.

ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం
జగన్నాథ నాథం సదానంద భాజాం
భవద్దివ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరంశంభుమీశానమీడే
ఓం నమం శవాయ.



- దేగల అనితాసూరి

## కాజూ బర్ఫీ



**కావలసిన పదార్థాలు :** జీడిపప్పు: ఒక కప్పు, పంచదార- సగం కప్పు, నీళ్లు, అయిదు స్పూన్లు, నెయ్యి- ఒక స్పూను

**తయారు చేసే విధానం :** ముందుగా మిక్సీలో జీడిపప్పు వేసి మెత్తటి పొడిగా చేసుకోవాలి. పేస్టుగా కానీ జారుగా కానీ ఉండకుండా జాగ్రత్త పడాలి. ఓ మందపాటి కడాయిలో పంచదార, నీళ్లు వేసి వేడిచేయాలి. పంచదార కరగగానే జీడిపప్పు పొడి వేసి కలుపుతూ ఉండాలి. చిక్కబడ్డాక నెయ్యి కూడా వేసి కలపాలి. మొత్తం కలిసిపోయి దగ్గరవుతుంది. నెయ్యి పూసిన ఓ ప్లేట్‌లో మిశ్రమాన్ని వెయ్యాలి. దాని మీద ఓ బటర్ పేపర్ పెట్టి పూరీలా వత్తాలి. కాస్త చల్లారిన తరవాత చాకుతో ముక్కలుగా కోస్తే బర్ఫీ రెడీ. ❑

## ఖర్బూజ బర్ఫీ



**కావసినవి:** ఖర్బూజ గింజలు- ఒక కప్పు, పంచదార - ఒక కప్పు, నెయ్యి- పావు కప్పు, నీళ్ల- అరకప్పు

**తయారీ విధానం :** ముందుగా ఖర్బూజ గింజలను మిక్సీలో వేసి పొడి చేసి పక్కన పెట్టాలి. స్టవ్‌పై పాత్రపెట్టి అరకప్పు నీళ్లు పోసి, పంచదార వేసి చిన్నమంటపై మరిగించాలి. పంచదార పానకం చిక్క బడిన తరువాత ఖర్బూజ గింజల పొడి చల్లాలి. పొడి చల్లతున్న సమయం లో ఉండలు లేకుండా ఉండటం కోసం కలియబెడుతూ ఉండాలి. కొద్ది కొద్దిగా నెయ్యి వేయాలి. మిశ్రమం బాగా చిక్కబడిన తరువాత నెయ్యి రాసిన ప్లేట్‌లోకి మార్చుకోవాలి. తరువాత మీకు నచ్చిన ఆకారాల్లో కట్ చేయాలి. అంతే.. తియ్యని ఖర్బూజ బర్ఫీరెడీ. ❑

# కొన్నిటికి దూరంగా..




**డైట్ పేరుతో కొందరు కొన్ని ఆహార పదార్థాలనే తింటుంది. ఫలితం బాగున్నా మనసంతా నిరుత్సాహమే! కారణం తెలియడంలేదామెకు కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండటమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అవేంటో సూచిస్తున్నారిలా..**

▸ మనసు బాగ లేదనిపిస్తే ఒమేగా 3 ఫాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఆహారాన్ని ప్రయత్నించండి. అక్రూట్, బాదం, వేరుశనగ, సాల్మన్, ట్యూనా చేపలు, చియా విత్తనాలు, సోయాబీన్స్, అవిసెలు వంటివాటిని ఆహారంలో చేర్చుకోవాలి. మెదడులోని రక్తప్రసరణను ఇవి సమతుల్యం చేస్తాయి. దాంతో మానసిక ఆందోళన దూరమవుతుంది.

▸ లాక్‌డౌన్ తర్వాత మహిళలకు ఉద్యోగమేకాదు, కుటుంబపరంగానూ ఒత్తిడీ, సవాళ్లు పెరిగాయి. వీటి ప్రభావం పడేది మనసుపైనే. ఇందుకు బెర్రీస్, పెరుగు, బాదం, డార్క్ చాక్లెట్, అరటిపండ్లు, గుడ్లు తీసుకోవాలి. ఇవి సెరోటోనిన్ స్థాయులను పెంచి మానసిక స్థితిని ఉత్సాహంగా మారుస్తాయి.

▸ ఎసిడిటీ, అజీర్తి వంటివీ భావోద్వేగాలపై ప్రభావం చూపేవే. ప్రోబయాటిక్ రిచ్ ఫుడ్స్ అయిన పెరుగు, బ్రౌన్ బ్రెడ్, బఠానీ, వెల్లుల్లివంటివి వీటికి మంచి ఔషధాలు. అలాగే చక్కెర, ప్రాసెస్ట్ ఫుడ్స్‌కూ దూరంగా ఉండటంతో పాటు శరీరానికి తగినంత ఇనుము అందేలానూ చూసుకోవాలి. ఇందుకు రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, మాంసాహారం, బ్రకోలీ, పుప్పుధాన్యాలు చేర్చుకోవాలి. ❑

# పిల్లల జుట్టు నెరసిపోతుంటే..




వయసు పైబడే కొద్దీ తెల్లవెంట్రుకలు రావడం అనేది ఒకప్పటి మాట! కానీ ప్రస్తుతం మాత్రం చదువుకొనే పిల్లలకి కూడా జుట్టు నెరసిపోవడం మన చూస్తూనే ఉన్నాం. ఒకరకంగా చెప్పాలంటే.. పిల్లల్లో ఈ సమస్య ఇప్పుడు సర్వసాధారణమై పోయిదన్నా ఆశ్చర్యపోనవసరం లేదు. పోషకాహార లోపం, వాతావరణ కాలుష్యంతో.. పాటు ఇందుకు ఇంకా చాలా రకాల కారణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు. చిన్నతనంలోనే పిల్లల వయసు ఎక్కువగా కనిపించి క్రమంగా వారిలో ఆత్మన్యూనతా భావం కలిగే అవకాశమూ లేకపోలేదు. మరి ఈ సమస్య ఉంచి పిల్లల్ని బయటపడేసే మార్గమే లేదా.. అంటే? బోలెడన్ని పరిష్కార మార్గాలున్నాయి. అవేంటో తెలుసుకుందాం

**కారణమేంటి?** తెల్లజుట్టు సమస్యతో ప్రస్తుతం చాలామంది బాధపడుతూనే ఉన్నారు. ఆఖరికి చిన్న చిన్న పిల్లలు కూడా!మరి ఇందుకు ముఖ్య కారణమేంటో తెలుసా..? జుట్టు మొదళ్లలో మెలనోసైట్స్ అనే కణాలుంటాయి. ఇవి జుట్టుకు నల్లటి నిగనిగలాడే రంగును అందించడంలో తోడ్పడతాయి. అయితే రోజులు గడుస్తున్న కొద్దీ వీటి పనితీరు క్రమంగా మందగిస్తుంది. ఇదే తెల్లజుట్టు రావడానికి కారణమవుతుంది. వీటి పనితీరు, సామర్థ్యం అందిరిలో ఒకేలా ఉంచదదు. ఎవరిలోనైతే వీటి పనితీరు మందగిస్తుందో వారిలో తెల్లజుట్టు త్వరగా వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు.

**ఈ సమస్యలున్నాయేమో! ....** పిల్లల్లో జుట్టు త్వరగా తెల్లబడడానికి వారు ఎదుర్కొనే కొన్ని రకాల సమస్యలే కారణం అంటున్నారు నిపుణులు. అవేంటంటే

▸ మీ పిల్లలు చుండ్రు సమస్యతో బాధపడుతున్నారా? ఎందుకంటే చుండ్రు జుట్టును నిర్జీవం చేసి త్వరగా తెల్లబడేలా చేస్తుందని ఇటీవలే జరిపిన ఓ పరిశోధనలో వెల్లడైంది.



కాబట్టి ఒకవేళ మీ పిల్లల్లో ఈ సమస్య ఉన్నట్లయితే వెంటనే డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడి చుండ్రును వీలైనంత త్వరగా తగ్గించుకోవడం మంచిది.

▸ కొన్ని సమస్యలు వంశపారంపర్యంగా రావడం మనం గమనిస్తూనే ఉంటాం. వాటిలో జుట్టు తెల్లబడడం కూడా ఒకటి. పిల్లల తల్లిదండ్రులకో, వారి తాతముత్తాతలకో ఈ సమస్య ఉంటే వారికి కూడా చిన్నతనంలోనే వచ్చే అవకాశాలుంటాయి.

▸ విటమిన్ బి12 లోపం, అనీమియా, థైరాయిడ్, ఒత్తిడి.. వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల్లోనూ తెల్ల వెంట్రుకలు వచ్చే అవకాశం ఉంటుంది.

**సహ.సిద్ధంగానే...** పిల్లల్లో తెల్లజుట్టు నివారణకు చాలామంది తల్లులు వివిధ రకాలుగా ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో వారికి హెయిర్ డై, హెన్నా.. వంటివి పెట్టడం కూడా చేస్తుంటారు. అయితే ఇలాంటి పద్ధతులు పిల్లల జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పిల్లల్లో ఈ సమస్యను తగ్గించడానికి కొన్ని సులభమైన, సహజసిద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అవేంటో చూద్దాం రండి.

▸ బాదం నూనె, ఉసిరి నూనె.. ఈ రెండింటినీ సమపాళ్లలో తీసుకొని రాత్రి పడుకొనే ముందు పిల్లల జుట్టు మొదళ్లలో బాగా మర్దన చేయాలి. అలాగే రాత్రంతా ఉండనిచ్చి ఉదయాన్నే శుభ్రంగా తలస్నానం చేయించాలి.

▸ తెల్లజుట్టు సమస్యను తగ్గించడంలో కరివేపాకు సమర్థంగా పనిచేస్తుంది. జుట్టుకు పెట్టుకొనే నూనెలో కరివేపాకు వేసి కొద్దిసేసి బాగా మురిగించాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. ఇలా తయారైన నూనెను జుట్టుకు తరచూ పెడుతుండాలి. ఫలితంగా కొన్ని రోజులకు తెల్లజుట్టు సమస్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది.

▸ పాలమీగడ కూడా పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను తగ్గిస్తుంది. వారానికి రెండు సార్లు పిల్లల జుట్టుకు పాలమీగడతో మరద్దన చేయడం వల్ల కొన్నాళ్లకు చక్కటి ఫలితం కనిపిస్తుంది. దీనికి బదులుగా తాజా నెయ్యిని కూడా ఉపయోగించవచ్చు.

▸ ఉసిరి కాయల్ని ముక్కలుగా చేసి కొన్ని నీళ్లలో రాత్రంతా నానబెట్టిలి. ఉదయాన్నే ఆ నీటితో పిల్లల జుట్టును శుభ్రపరచాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. లేదంటే ఉసిరికాయ ముక్కల్ని మరిగించిన నూనెను రోజూ పిల్లల తలకు మర్దన చేసినా సరిపోతుంది. ▸ కలబంద గుజ్జు కూడా పిల్లల్లో తెల్లవెంట్రుకల్ని నిర్మూలించడంలో తోడ్పడుతుంది. ▸ ఐరన్, విటమిన్ బి, కాపర్, సోడియం, పోలికామ్లం.. వంటివి అధికంగా ఉండే ఆహారంతో పాటు యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయల్ని ప్లిలకు ఎక్కువగా అందించాలి. ▸ ఒక కప్పు పెరుగులో ఒక చెంచా ఈస్ట్‌ని కలిపి రోజూ పిల్లలకు అందివ్వాలి. ఇది కూడా తెల్లజుట్టును త్వరగా నివారించడంలో చక్కగా పనిచేస్తుంది.

▸ రోజూ పిల్లలతో ఒక గ్లాసు క్యారట్ రసం తాగించినట్లయితే కేవలం తెల్లజుట్టే కాదు. చుండ్రు, జుట్టు రాలే సమస్యలు కూడా క్రమంగా తగ్గిపోతాయి.

▸ అలాగే పిల్లలకు పదే పదేద తలస్నానం చేయించడం, గాఢత ఎక్కువగా ఉండే షాంపూలు వాడడం.. వంటివి ఎంత తగ్గస్తే అంత మంచిది. ❑

# చలిలోచర్మం జాగ్రత్త

వాతావరణానికి తగినట్లుగా చర్మం స్పందిస్తుంది. చలి గాలులు వీచేట ప్పుడు చర్మం కుచించుకు పోతుంది. ముఖంపై ముడతలు మొదలవుతాయి. పొడిగా, పలిగినట్లుగా మారు తుంది. ఇలా కాకుండా తాజాగా ఉండేలా ముఖాన్ని సంరక్షించు కోవాలంటే సౌందర్య నిపుణులు ఇంట్లోనే చేసుకునే కొన్ని మాయి శ్చరైజర్లను చెబుతున్నారు. త్వరితగతిన చర్మాన్ని మెరిపించే వీటిని సులువుగానూ తయారు చేసుకోవచ్చు.

▸ కోడిగుడ్డు పసుపుసొనను ఓ గిన్నెలో విడిగా తీసుకోవాలి. అందులో చెంచా నిమ్మరసం, రెండు చుక్కల అవకాడో నూనె, చిటికెడు సీసాల్ట్ వేసి మిక్సీలో మయోనైజ్‌ను తయారుచేసుకోవాలి. ▸ మాయిశ్చ రైజింగ్ గుణా పుష్కలంగా ఉండే దీన్ని రెండు చెంచాలు తీసుకుని చెంచా బేబీ ఆయిల్‌ను కలిపి ముఖానికి రాసి మర్దనా చేయాలి. 20 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకుంటే పసిపిల్లల చర్మంలా మృదువుగా మారడమే కాదు మెరుపులీనుతుంది. ▸ కోడిగుడ్డు లోని పసుపుసొనకు విటమిన్ ఇ, ఫాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, పొటాషి యం, జింక్ వంటి ఖనిజాలు ఎక్కువగా ఉండే బాదం నూనెను రెండు చెంచాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి బాగా ఆరనిచ్చి కడిగేయాలి. ఇది చర్మం ఏ వాతావరణంలోనైనా మృదువుగా ఉండేలా సంరక్షిస్తుంది. ▸ రెండు చెంచాల కలబంద గుజ్జుకు సమాన పరిమాణంలో తేనె, బాదంనూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి ఓ అరగంట ఆరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసుకుంటే చాలు. ▸ రెండు చెంచాల కొబ్బరి నూనెకు సమాన పరిమాణంలో తేనె కలిపి ముఖం, మెడకు మర్దన చేయాలి. ఓ అరగంట ఆగి నీటితో కడిగితే చాలు ముఖం తేమగా ఉంచుతుంది.

▸ అరటి పండును గుజ్జులా చేసి, రెండు చెంచాల తేనె కలిపి ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ❑

## చెలి చిట్కా



బీన్స్‌లో కొద్దిగా వెనిగర్ చేర్చితే బాగా వేగడమే కాదు రంగుమార కుండా ఉంటాయి,

# కృష్ణఫలం తింటున్నారా ..

చురుగ్గా, చలాకీగా ఉండే అమ్మాయిలు కూడా నెలసరి వచ్చిందంటే ఇబ్బంది పడిపోతారు. ఉత్సాహాన్ని ఎవరో లాగేసుకున్నట్టుగా నీరసంగా, నిస్సత్తువగా కనిపిస్తారు. కొందరైతే పీరియడ్స్ సమయానికి రాకపోవడం లేదా ముందుగానే వచ్చేయడం, విపరీతమైన కడుపునొప్పి లాంటి సమస్యలతో బాధపడుతుంటారు. ఇలా నెలసరిలో అపసవ్యతలను నివారిస్తుంది కృష్ణఫలం.

సీతాఫలం, రామాఫలం తెలుసుకానీ చాలామందికి కృష్ణఫలం గురించి తెలీదు. అరటి, జామల్లా దీనికంతగా ప్రచారం లేనప్పటికీ ఎంతో మేలు చేసే పండిది. ఊదా, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో లభించే ఈ ఫలం ప్యాషన్ ఫ్రూట్‌గా ప్రసిద్ధం, పోషక భరితం, శ్రేష్ఠం కనుక దీన్ని తినడం అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు.

▸ చలికాలంలో అడుగుపెట్టాం కదూ! పగలంతా ఎండ, రాత్రిపూట చలి, మధ్యమధ్యలో వర్షాలు.. అన్నీ కలగలసిన ఇలాంటి వాతావరణంలో శరీరం అనారోగ్యానికి గురవడం లేదా చురుకుదనం కోల్పోయి మొద్దుబారినట్లుండటం కద్దు. అలాంటి స్థితి నుంచి బయట పడేస్తుంది కృష్ణఫలం.

▸ దీంట్లో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, ఫోలిక్ యాసిడ్, పీచు, విటమిన్లు, ప్రొటీన్లు దండిగా ఉంటాయి.

▸ ఇందులోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు, రక్తనాడులకు మచిది. చర్మం ముడతలు పడదు, నిగారింపు వస్తుంది. తాపం తుగ్గతుంది. మంట, గాయాలు, అలసటల నుంచి ఉపశమనం కలుగుతుంది.




ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. ఊపిరితిత్తులు బలోపేతమౌతాయి. శ్వాస సమస్యలు తొలగుతాయి.

▸ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. నిద్రలేమిని, కొన్ని రకాల క్యాన్సర్లను నివారిస్తుంది.

▸ హృద్రోగాలను అరికడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది.

▸ ఈ పండు అన్ని చోట్లా లభించదు. రైతుబజార్ లేదా ఆర్గానిక్ మార్కెట్లలో దొరుకుతుంది. దీన్ని చెక్కు తీసి యథాతథంగా తినొచ్చు. లేదా జ్యూస్, మిల్క్‌షేక్, స్మూథీల రూపంలో తీసుకోవచ్చు. ❑

## మ్యాచ్‌లో బద్ధకిస్టుగా మారిన రోహిత్



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతోజరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్ల పేలవమైన ఫీల్డింగ్ టీమిండియా కొంపముంచింది. కెప్టెన్ రోహిత్‌శర్మ ఈమ్యాచ్‌లో మరీబద్ధకంగా కనిపించాడు. మార్క్రమ్ రనౌట్ విషయంలో రోహిత్ తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షమీవేసిన ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో ఐదో బంతిని మిల్లర్ ఆన్‌సైడ్ ఆడాడు. సింగిల్‌కు కాల్ ఇచ్చిన మిల్లర్ పరిగెత్తేలోపే బంతిని రోహిత్‌శర్మ అందుకున్నాడు. ఆ సమయంలో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న మార్క్రమ్ క్రీజుమధ్యలోనే ఉన్నాడు. ఈక్రమంలో రోహిత్‌మంచి రనౌట్‌ఛాన్స్ మిస్‌చేసాడు. ఎంతటైమ్ గ్యాప్ వచ్చినా కనీసం వేగంగాపరిగెత్తి వికెట్లను తాకించినా మార్క్రమ్ ఔట్ అయ్యేవాడు. బంగారంలాంటి రనౌట్‌ఛాన్స్ మిస్‌చేసాడు. అంతకుముందు కోహ్లీకూడా మార్క్రమ్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేసాడు. అలా రెండుసార్లు ఔటయ్యే ప్రమాదంనుంచి తప్పించుకుని మార్క్రమ్ అర్ధసెంచరీతో మెరిసాడు.

## టి20 వరల్డ్‌కప్‌లో రాహుల్ ఫ్లాప్‌షో!



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో కెఎల్‌రాహుల్ ఫ్లాప్‌షో కొనసాగుతోంది. పెర్త్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో కెఎల్‌రాహుల్‌మళ్లీ నిరాశపరిచాడు. 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. రాహుల్‌క్రీజ్‌లో ఉన్నంతసేపూ అసౌకర్యంగా ఉన్నాడు. మొదటి ఓవర్ ఒక్కపరుగు కూడా చేయకుండానే మెయిడిన్‌చేసాడు. ఆ తర్వాత సిక్స్ కొట్టాడు. కెఎల్‌రాహుల్ లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. కెఎల్‌రాహుల్ ఔట్‌పై సోషల్‌మీడియాలో ట్రోల్స్ నడుస్తున్నాయి. రాహుల్‌పాకిస్థాన్ మ్యాచ్‌లో నాలుగే పరుగులుచేయగా నెదర్లాండ్స్ మ్యాచ్‌లో కేవలం 9పరుగులేచేసాడు. దక్షిణాఫ్రికా మ్యాచ్‌లోరాహుల్ మళ్లీ 9పరుగులకే నిరాశపరిచాడు. ఈమ్యాచ్‌లో రోహిత్, రాహుల్; కోహ్లీ, హుడా, పాండ్యాలు కూడా తక్కువపరుగులకే ఔట్ అయ్యారు. వీరందరి వికెట్లను లుంగి ఎంగిడి తీయడం విశేషం.




# టీమిండియాపై సఫారీల గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో ఆదివారం పెర్త్ గ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో టీమిండియాపై చివరి ఓవర్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. వరుసగా రెండు విజయాలుసాధించి హ్యాట్రిక్ లక్ష్యంగా సాగినా మూడో మ్యాచ్‌లో భారత్ తడబడింది. దక్షిణాఫ్రికా చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ముందు బ్యాటింగ్‌చేసిన టీమిండియా తొమ్మిది వికెట్ల నష్టానికి 133 పరుగులు చేయగా స్వల్ప లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా చివరి ఓవర్‌లో ఛేదించింది. లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లోనే డీకాక్, రూసో వికెట్లను కోల్పోయిన దక్షిణాఫ్రికా, మర్క్రమ్ మిల్లర్ నాలుగో వికెట్‌కు 76 పరుగులుజోడించడంతో కోలుకుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన సఫారీఆటగాళ్లు జట్టును సెమీస్‌రేసులో నిలిపారు. రోహిత్‌శర్మ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా లుంగీ ఎంగిడి దెబ్బకు భారత్ టాప్ ఆర్డర్ విలవిల్లాడింది. ఒకే ఓవర్‌లో రోమిత్, రాహుల్‌ను ఔట్‌చేసిన ఎంగిడి తర్వాత ఓవర్‌లో విరాట్‌కోహ్లీ, హార్ధిక్ పాండ్యాలను పెవిలియన్‌కు చేర్చాడు. దీనితో భారత్ 49 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సూర్యకుమార్ యాదవ్ 40 బంతుల్లో 62 పరుగులుచేసి కొంతరాణించాడు. భారత్ 20ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 133 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడినాలుగు వికెట్లు తీయగా పార్నెల్ మూడు వికెట్లు తీసాడు. పేస్, స్వింగ్‌కు అనుకూలించే పిచ్‌పై 134 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా రెండో ఓవర్‌లోనే ఫామ్‌లో ఉన్న డీకాక్ రూసో వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ బవుమా 10పరుగులతో త్వరగానే పెవిలియన్‌చేరడంతో సఫారీజట్టు 24 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మర్క్రమ్ 52, మిల్లర్ 46 బంతుల్లో 59 నాటౌట్‌గా నిలిచారు. ఆచితూచి ఆడుతూ 100 పరుగులవరకూ వికెట్‌పడకుండా జాగ్రత్తలు వహించారు. రోహిత్‌సహా ఫీల్డర్లు రనౌట్‌చేయలేకపోవడం విరాట్‌కోహ్లీచేతిలోపడిన బంతిని వదిలేయడంతో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌కు లైఫ్ లభించింది. బ్రేక్‌తర్వాత ఇద్దరూ స్వేచ్ఛగా షాట్లు ఆడారు. దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్క్‌ను చేరుకోగానే మార్క్రమ్‌ను హార్ధిక్ పాండ్య ఔట్‌చేసాడు. సఫారీల విజయానికి 18 బంతుల్లో 25రన్స్ అవసరమైన దశలో అశ్విన్ బౌలింగ్‌ను టార్గెట్‌చేసుకుని మిల్లర్ రెండు సిక్స్‌లు బాదాడు. అదే ఓవర్‌లో స్టబ్స్ ఎల్బీగా వెనుదిరిగాడు. చివరి రెండు ఓవర్లలో దక్షిణాఫ్రికా విజయానికి 12పరుగులు అవసరం కాగా మిల్లర్ అండతో మరో రెండు బంతులు మిగిలి ఉండ గానే సఫారీజట్టు సక్సెస్‌సాధించింది.

# వెయ్యి పరుగుల విజేతగా కోహ్లీ



**పెర్త్:** టి20 ప్రపంచకప్ గ్రూప్2లోభాగంగా దక్షిణాఫ్రికాతో ఆదివారంజరిగిన మ్యాచ్‌లోభారత్‌స్టార్ బ్యాటర్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 12పరుగులకే ఔట్‌అయినా ఆతని ఖాతాలో ఈ రికార్డుచేరింది. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్‌వద్ద ఉండగా టి20 ప్రపంచకప్ టోర్నీల్లో వెయ్యిపరుగుల మార్క్‌ను చేరాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా నమోదయ్యాడు. కోహ్లీ టి20 ప్రపంచకప్‌ల్లో 22 ఇన్నింగ్స్ ఆడి 80కిపైగా సగటుతో 1001 పరుగులుచేసాడు. వీటిలో 12 అర్ధసెంచరీలున్నాయి. ఈమ్యాచ్‌లో కోహ్లీ 28 పరుగులుచేసి ఉంటే శ్రీలంక దిగ్గజం మహేళ జయవర్ధనేపేరిట ఉన్న అత్యధికపరుగులు రికార్డు దాటేసేవాడు. జయవర్ధనే టి20 ప్రపంచకప్‌ల్లో 31 మ్యాచ్‌లు ఆడి 1016 పరుగులుచేసాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న కోహ్లీ సౌతాఫ్రికా మ్యాచ్‌లోమాత్రం నిరాసపరిచాడు. తొలిమ్యాచ్‌లోపాకిస్థాన్‌పై చరిత్రాత్మక ఇన్నింగ్స్ 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచిన కోహ్లీ తర్వాత నెదర్లాండ్స్‌మ ఆ్యచ్‌లోకూడా అర్ధసెంచరీ 62 పరుగులతో రాణించాడు. అయితే సౌతాఫ్రికామ్యాచ్‌లోమాత్రం కోహ్లీతోసహా టాపార్డర్‌మొత్తం విఫలం అయింది. దీనితో టీమిండియా 49 పరుగులకే సగం వికెట్లు నష్టపోయింది.

## టి20 ప్రపంచకప్‌లో ఎట్టకేలకు పాక్‌బోణీ

### ఆరువికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌పై గెలుపు



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ఎట్టకేలకు బోణీ కొట్టింది. తొలి రెండు మ్యాచ్‌లో ఓడిన పాకిస్థాన్ నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌చేసిన డచ్‌జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 91 పరుగులుమాత్రమేచేసింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ మరో 6.1 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. బాబర్ ఆజమ్ నాలుగుపరుగులతో మరోసారి నిరాశపరచగా రిజ్వాన్ ఒక్కపరుగు తేడాతో అర్ధసెంచరీ మిస్‌చేసుకున్నాడు. హైదర్ ఆలీ స్థానంలో జట్టులోకి వచ్చిన ఫకర్‌జమాన్ 20 పరుగులుచేసాడు. అంతకుముందు టాస్ గెలిచిన నెదర్లాండ్స్ కెప్టెన్ ఎడ్వర్డ్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ పాకిస్థాన్ బౌలర్లు నెదర్లాండ్స్ బ్యాట్స్‌మెన్‌ను వణికించారు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ మైబర్గ్‌ను పేసర్ షాహీన్ ఆఫ్రిదీ పెవిలియన్‌చేర్చాడు. టి20 ప్రపంచకప్‌లో షాహీన్‌కు ఇదే తొలివికెట్. పాక్‌పేసర్ రవూఫ్ నెదర్లాండ్స్ బ్యాటర్ బాస్ డి లీడేను గాయపరిచాడు .ఇన్నింగ్స్ 5.5 ఓవర్‌లో 142 కిలోమీటర్ల వేగంతో హ్యారిస్ విసిరిన బౌన్సర్ లీడే హెల్మెట్‌కు బలంగా తాకింది చబంతి బలంగా తాకడంతో ఆతడి కుడికంటికింద చర్మం తెగిపోయి రక్తం కారింది. కన్నుకింది భాగంలో వాపువచ్చింది. వెంటనే మైదానంలోకి వచ్చిన ఫిజియో ఆతడిని తీసుకువెళ్లాడు. గాయం కారణంగా లీడే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆతడికి కుట్లువేసారు. పాక్‌బౌలర్లువరుస విరామాల్లో వికెట్లు తీయడంతో నెదర్లాండ్స్ కోలుకోలేకపోయింది. డచ్ బ్యాటర్లలో అకెర్‌మన్(27) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పాక్ బౌలర్లలో స్పిన్నర్ షాదాబ్‌ఖాన్ మూడు వికెట్లు తీయగా మహ్మద్ వసీం జూనియర్ రెండు వికెట్లు తీసాడు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 16 పరుగులకే ఓపెనర్ బాబర్ ఆజమ్ రనౌట్‌గా వెనుదిరిగాడు. ఈ టి20 ప్రపంచకప్‌లో తొలిమ్యాచ్ ఆడిన ఫకర్‌జమాన్ 20 పరుగులుచేసి ఔట్‌కాగా రిజ్వాన్49 పరుగులవద్దపెవిలియన్‌చేరాడు. విన్నింగ్‌షాట్ కొట్టబోయిన మసూద్ 12పరుగులకే గ్లోవర్‌బౌలింగ్‌లో క్యాచౌట్ అయ్యాడు.షాదాబ్‌ఖాన్ 4పరుగులు చేసి లాంఛనంగా విజయం వైపు జట్టును నడిపించాడు.

## హోరాహోరీపోరులో బంగ్లాదేశ్ విక్టరీ

### 3 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి



**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో మరో మ్యాచ్ హోరాహోరీగా సాగింది. చివరికి విజయం బంగ్లాదేశ్‌నే వరించింది. 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయి 147 పరుగులుచేసింది. దీనితో మూడు పరుగుల తేడాతో బంగ్లా విక్టరీకొట్టింది. సీన్ విలియమ్స్ 42 బంతుల్లో 64 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు లాగాడు. రైన్‌బర్ల్ 25 బంతుల్లో 27 పరుగులున్నాయి. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్‌మూడు వికెట్లతో సత్తాచాటాడు. చమొస్సాదిక్ హెస్సేన్‌రెండు, ముస్తఫిజుర్ రెహ్మాన్ రెండు వికెట్లతో సత్తాచాటారు. ఈ విజయంతో బంగ్లాదేశ్ నాలుగు పాయింట్లతోగ్రూపక్ష్ పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరింది చివరి ఓవర్‌లో బంగ్లా వికెట్ కీపర్ అత్యుత్సాహం వల్ల చివరి బంతిని నోబాల్‌గా ప్రకటించారు. అంపైర్లు ఆ తర్వాత మొస్సాదిక్ మంచి బంతితోమరోసారి ముజర్బానీని బోల్తా కొట్టించడంతో బంగ్లాకి విజయం దక్కింది. 151పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన జింబాబ్వేకు ఆదిలోనే షాకులు తగిలాయి. టస్కిన్ అహ్మద్ జింబాబ్వేను దెబ్బకొట్టాడు. ఫస్ట్ మదవరే నాలుగును పెవిలియన్ పంపించిన టస్కిన్ ఆ తర్వాత జింబాబ్వే కెపన్టెన్‌క్రెగ్ ఎర్విన్ ఎనిమిదిన ఔట్‌చేసాడు. దీనితో 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే ఆ కాసేపటికే ముస్తఫిజుర్ రెహ్మాన్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి జింబాబ్వేను మరింత కష్టాల్లోకి నెట్టివేసాడు. జట్టుస్కోరు 35 వద్ద మిల్టన్ షుంబా ఎనిమిది సికిందర్‌రజాను పెవిలియన్ బాటపట్టించాడు. కష్టాల్లో ఉన్న జింబాబ్వేను సీన్ విలియమ్స్ చక్కబరిచే యత్నంచేసాడు. వికెట్‌పడకుండా అడ్డుకున్నారు. అయితే 19 బంతుల్లో 15పరుగులుచేసిన చకబవ టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 69 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. అయితే ఆ తర్వాతరైన్ బర్ల్‌తోకలిసి విలియమ్స్ జింబాబ్వే ఇన్నింగ్స్‌ను ముందుండి నడిపించాడు. ఈ ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొట్టి స్కోరు బోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో సీన్ విలియమ్స్ అర్ధసెంచరీపూర్తిచేసాడు. 37 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ ఫైటింగ్ టోటల్‌సెట్‌చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 150 పరుగులుచేసింది. నజీముల్ హుస్సేన్ షాంటో 55 బంతుల్లో 71 పరుగులు ఏడుఫోర్లు ఒక సిక్సర్ ఆఫిఫ్ హుస్సేన్ 18 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. షకీబ్ అల్‌హసన్ 20 బంతుల్లో 23పరుగులుచేసి రాణించారు. రిచర్డ్ ఎంగర్వ, ముజర్బానీ రెండు వికెట్లతో దుమ్మురేపారు. సికిందర్‌రజా,సీన్ విలియమ్స్ చెరో వికెట్ తీసారు.

# మూన్‌లైటింగ్‌తో తప్పేముందంటున్న యువత

**ముంబై, అక్టోబరు 30:** మూన్‌లైటింగ్ వివాదం ప్రస్తుతం రోజుకో మలుపు తిరగడంతో పాటు మరిన్ని కొత్త విషయాలను వెలుగులోకి తెస్తోంది. కొందరు ఇది అనైతికం అంటుంటే, వారు తమ తల్లిదండ్రుల కింద ఉన్నప్పుడు తమ కంపెనీల్లో లేదా ఇతర కంపెనీల్లో పనిచేసేవారు. ముఖ్యంగా కిందిస్థాయిలో పని ఎలా జరుగుతుంది. అక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి. వాటిని రూట్ లెవెల్‌లో ఎలా సరిదిద్దాలి వంటి మెళకువలు నేర్చుకునే వారు. అందుకే వారు ఇప్పటికీ విజయవంతంగా ముందుకు సాగు




మరికొందరు మాత్రం దానిని తమ భవిష్యత్తుకు ఉపయోగపడేలా వాడేసుకుంటున్నారు. ఇది పెద్ద ఐటి కంపెనీల్లో అదుపులోకి వస్తున్నప్పటికీ, స్టార్టప్ కంపెనీల్లో విపరీతంగా పెరిగిపోయిందని నివేదికలు చెబుతున్నాయి. రెండో ఉద్యోగం చేయడం మోసం అంటూ చాలా కంపెనీలు మూన్‌లైటింగ్‌ను వ్యతిరేకిస్తున్నాయి. అతి కొద్ది సంఖ్యలో సంస్థలు కొన్ని కండిషన్ల మీద ఒప్పుకుంటున్నాయి. గత కాలంలోకి ఒక్కసారి తొంగి చూస్తే, పైన యువకుడు పాటించిన పద్ధతి మనకు చాలా విషయాలను గుర్తుకు తెస్తుంది. ముఖ్యంగా ప్రస్తుతం విజయవంతమైన వ్యాపారవేత్తలు అదే ఫార్ములాను పాటించారు.

తున్నారు. మూన్ లైటింగ్ అవిశ్వాసాన్ని పెంచుతుందని నిపుణులు అంటున్నారు. మన ముందుతరం వారు ఒకే చోట ఉద్యోగం చేయటాన్ని ఫాలో అయ్యేవారు. అయితే నేటి తరం ఇందుకు పూర్తి భిన్నంగా మారింది. చాలా మంది తమ కెరీర్‌లో 6 నుంచి 7 యేళ్ల కాలంలో 3-4 ఉద్యోగాలను మారుతున్నారు. మరికొందరైతే ఇంకా తక్కువ కాలానికే ఉద్యోగాలను మారుస్తున్నారు. ఎవరైనా ఉద్యోగి ప్రస్తుతం ఒకేలాంటి పనిని రెండు సంస్థలకు చేస్తే తప్పు. అయితే తనకు ఉన్న మరో స్కిల్ ద్వారా ఇతర కంపెనీకి మరో రకమైన పనినిచేయడం తప్పుకాదని చాలా మంది అంటున్నారు. అయితే రానున్న కాలంలో ఉద్యోగులు ఆదాయం కోసం ఇలా మల్టీ టాస్కింగ్ చేస్తారని, ఇది ఎంతో దూరంలో లేదని నిపుణులు అంటున్నారు. అందుకే చాలా మంది ఒకేసారి అనేక కంపెనీలకు ఫ్రీలాన్సింగ్ చేసేస్తున్నారు.

# అధిక వడ్డీనిస్తున్న పోస్టాఫీస్ స్కీమ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** చాలామంది డబ్బులు సంపాదిస్తారు. కానీ దానిని ఎలా పొదుపు చేయాలో తెలియదు. కష్టపడి సంపాదించిన డబ్బును ఆస్తులలో పెట్టుబడి పెట్టడం, తగినంత రాబడిని పొందడం చాలా విలువైంది. అయితే హామీతో కూడిన పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టడం మంచిది. అలాంటి పథకాల్లో పోస్టాఫీస్ పొదుపు పథకాలు ఉంటాయి. ప్రజలు ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఇష్టపడతారు. ఎందుకంటే ఇది సురక్షితమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. పోస్టాఫీస్ పథకాల్లో ప్రచూర్యం పొందిన పథకం నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ ఇప్పుడు ఎఫ్‌డి కంటే ఎక్కువ వడ్డీరేట్లను అందిస్తుంది. ఎన్‌ఎస్‌ఇ మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు ఉంటుంది. నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ పథకాన్ని ఏదైనా పోస్టాఫీస్ బ్రాంచ్ నుంచైనా తీసుకోవచ్చు. ఈ పథకం ప్రస్తుతం వార్షికంగా 6.8శాతం కాంపౌండింగ్ వడ్డీరేటును అందిస్తున్నారు. మీరు పాలసీ వ్యవధిని పూర్తిచేసిన తర్వాత మాత్రమే




మెచ్యూరిటీ మొత్తాన్ని పొందుతారు. ఎన్‌ఎస్‌ఇ కాలిక్యులేటర్ ప్రకారం మీరు 5 సంవత్సరాల పాటు రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టినట్లయితే, మెచ్యూరిటీ వ్యవధి తర్వాత మీకు రూ.14 లక్షలు లభిస్తాయి. మీరు రూ.5లక్షల మొత్తంలో పెట్టుబడి పెట్టినట్లయితే, అది 5 సంవత్సరాలలో రూ.6,94,746 అవుతుంది. 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా పథకంలో పెట్టుబడి పెట్టొచ్చు. పిల్లల కోసం వారి తల్లిదండ్రులు లేదా చట్టపరమైన వారసులు ఇందులో పెట్టుబడి పొట్టొచ్చు. ఈ పథకంలో కనిష్ఠంగా 1000 రూపాయలు పెట్టుబడి పెటొచ్చు. ముందుగా నిర్ణయించిన సమయ వ్యవధి కంటే ముందు మీరు డబ్బును విత్‌డ్రా చేయలేరు. కొన్ని మినహాయింపులతో ఉపసంహరించుకోవచ్చు.



# వడ్డీరేట్లను పెంచిన యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు

**ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబరు 30:** మాంద్యం భయాల కన్నా, ద్రవ్యోల్బణం కట్టడికే యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రాధాన్యత ఇచ్చింది. వడ్డీరేటును 0.75శాతం పెంచుతూ 25 మంది సభ్యుల గవర్నింగ్ కౌన్సిల్ ఇక్కడ కీలక నిర్ణయం తీసుకుంది. యూరో కరెన్సీ చరిత్రలోనే ఒకేసారి ఈ స్థాయి రేటు పెంపు ఇదే తొలిసారి. ఈ యేడాది మూడవ రేటు పెంపు నిర్ణయమిది. 19 దేశాల యూరో జోన్ ఆర్థిక వ్యవస్థపై పొంచి ఉన్న మాంద్యం ముప్పు నేపథ్యంలో సెంట్రల్‌బ్యాంకు తీసుకున్న నిర్ణయానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ద్రవ్యోల్బణం కట్టడే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీబీ ప్రెసిడెంట్ క్రిస్టినా లగార్డ్ పేర్కొన్నారు. అమెరికా సహా పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణం స్పీడ్ కట్టడికి



వడ్డీరేట్లను పెంచుతున్న విషయం విదితమే. యూరోజోన్‌లో రెండుశాతం లక్ష్యానికి మించి, ప్రస్తుతం ద్రవ్యోల్బణం 9.9శాతానికి పెరిగింది.

# ఎంఅండ్‌ఎంతో చార్జ్‌ప్లస్‌జోన్ టైఅప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఎలక్ట్రిక్ ఎస్‌యువిలను ప్రవేశపెట్టబోతున్న మహీంద్రా అండ్ మహీంద్రా తమ వాహనాలకు చార్జింగ్ నెట్‌వర్క్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల సంస్థ చార్జ్‌ప్లస్‌జోన్‌తో జట్టుకట్టింది. ఈ ఒప్పందం కింద వివిధ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్ల కోసం వేగవంతమైన డిసి చార్జర్ల ఏర్పాటు, నిర్వహణ అవకాశాలను ఇరు సంస్థలు పరిశీలించనున్నాయి. మహీంద్రా అనుబంధ సంస్థలు, గ్రూప్ సంస్థలకు చెందిన సొంత స్థలాలు, అద్దెస్థలాలు, కార్యాలయాలు, లేక ఇతరత్రా మహీంద్రా ఎంపిక చేసుకున్న స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఎంఅండ్‌ఎం యూజర్లతో పాటు ఇతరత్రా వాహనదారులు కూడా ఉపయోగించుకునేలా ఉంటాయి. ఎంఅండ్‌ఎం కొత్తగా అయిదు ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలను ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్న విషయం విదితమే. 2024-2026 మధ్య తొలి నాలుగు మార్కెట్లోకి రానున్నాయి. చార్జ్‌ప్లస్ జోన్ దేశవ్యాప్తంగా 1450 చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసింది. రోజూ సుమారు 5వేల ఈవీలకు సర్వీసులు అందిస్తోంది. ఈ-ఎస్‌యువిల కోసం దేశవ్యాప్తంగా ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తేవడంతో పాటు దేశీయంగా విద్యుత్ వాహనాల వ్యవస్థ మరింతగా వృద్ధి చెందేందుకు ఈ ఒప్పందం తోడ్పడగలదని చార్జ్‌ప్లస్‌జోన్ వ్యవస్థాపకుడు, సిఇఒ కార్తికేయ్ హరియాణి తెలిపారు.



# షేర్ వాల్యూ పెంచేందుకు ఎల్ఐసి కసరత్తు

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసి వాటాదారులకు మెరుగైన రాబడి ఇచ్చేలా పాలసీ వ్యూహాల్లో మార్పులు చేయాలని ఇటీవల ప్రభుత్వం సూచించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే ఎల్ఐసి స్టాక్ మార్కెట్లలో షేర్ విలువను పెంచేందుకు తగిన ప్రయత్నాలు మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఎల్ఐసి సంస్థ మార్కెట్లో లిస్ట్ అయినప్పటి నుంచి షేర్ విలువ 35శాతం కంటే ఎక్కువ పతనమైంది. మార్కెట్‌లో లిస్ట్ అయిన సమయంలో రూ.949 వద్ద ఉన్న షేర్ ధర ప్రస్తుతం రూ.592 వద్ద ఉంది. ఈ క్షీణతతో ఇన్వెస్టర్ల సంపదలో దాదాపు రూ.2.23 కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకంతో పాటు సంస్థ షేర్ ధరను పెంచేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పాలసీదారులకు చెందిన దాదాపు రూ.1.81 లక్షల కోట్ల ఫండ్‌ను డివిడెండ్ లేదా బోనస్ షేర్ ఇవ్వడానికి ఉద్దేశించిన నిధులు బదలీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. నాన్-పార్టిసిపేటింగ్ ఫండ్‌లోని మిగులును దీనికోసం వినియోగించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ఎల్ఐసి సంస్థ తను విక్రయించే పార్టిసిపేటింగ్, నాన్-పార్టిసిపేటింగ్ పాలసీల్లో షేర్ హోల్డర్లకు లాభాల్లో వాటా ఇస్తుంది. ఇందులో నాన్-పార్టిసిపేటింగ్ పాలసీలకు ఫిక్స్‌డ్ రిటర్న్లు ఉంటాయి. వీటి ప్రీమియంలను వసూలు చేసిన అనంతరం నాన్-పార్టిసిపేటింగ్ ఫండ్‌లో ఉంచుతారు. ఇందులో కొంత మొత్తాన్ని షేర్ హోల్డర్లకు బదలీ చేసి పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచాలని సంస్థ భావిస్తోంది. ఈ నిర్ణయం ద్వారా భవిష్యత్తులో ఎక్కువ డివిడెండ్ చెల్లింపులకు అవకాశం ఉండనుంది. కాగా దీనికి సంబంధించి ఎల్ఐసి లేద ఆర్థికమంత్రిత్వశాఖ నుంచి స్పందన ఇంకా రాలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.